

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

శుక్రవారం 15-8-2025 పేజీలు: 22

## ఉత్తరాంధ్ర

విశాఖపట్నం, శ్రీకాకుళం, విజయనగరం


## స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు

# నగరం ముస్తాబు

- స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు అంతా సిద్ధం
- పతకావిష్కరణ చేయనున్న మంత్రి అనగాని సత్యప్రసాద్
- పోలీస్ పరేడ్ మైదానంలో ఉదయం 9.00 నుంచి ప్రారంభం కానున్న వేడుకలు
- సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రతిబింబిస్తూ ఏడు శకటాలు, ఎనిమిది స్టాళ్లు
- వివిధ పథకాల కింద రూ.214.99 కోట్ల నగదు ప్రోత్సాహకాలను అందజేయనున్న మంత్రి

(మేజర్ న్యూస్, సిటీ బ్యూరో)

విశాఖలో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించేందుకు అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. శుక్రవారం పోలీస్ పరేడ్ మైదానంలో జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో నిర్వహించనున్న 79వ స్వాతంత్ర్య (తరువాయి 6వ పేజీలో)





## విశాఖ బీచ్‌లో

# విషాదం..



- విహార యాత్ర లో కన్నీటి శోకం
- సముద్ర సాన్నం చేస్తూ ఓమహిళ మృతి
- మరో యువకుడు గల్లంతు
- ఒకరిని కాపాడిన లైఫ్ గార్డ్స్
- కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన త్రి టౌన్ పోలీసులు

(మేజర్ న్యూస్, క్రైం బ్యూరో)

విశాఖ బీచ్ లో విషాదం చోటు చేసుకుంది. తెలంగాణ నుంచి విశాఖకు పెళ్లి కోసం వచ్చిన ఓ కుటుంబం బీచ్ కు విహారయాత్రకు వచ్చింది. అలలు ఉవ్వెత్తిన పడటంతో (తరువాయి 2వ పేజీలో)

# ఆగస్టు 12 బ్లాక్ డే



- అధికారులు అధికార పార్టీ పోలీసులు కుమ్మక్కు
- ఎన్నికల అర్థాన్నే మార్చేసిన చంద్రబాబు
- అభద్రతా భావంతోనే చంద్రబాబు అరాచకాలు
- విధానమండలి ప్రతిపక్ష నాయకుడు బొత్స విమర్శ

విశాఖపట్నం, ఆగస్టు 14, రీజనల్ బ్యూరో: రాష్ట్రంలో ఆగస్టు 12 బ్లాక్ డేగా పరిగణిస్తున్నామని విధాన మండలి (తరువాయి 6వ పేజీలో)

## సబ్బవరంలో మహిళ సంచలన

# హత్య!



- గర్భిణీని హత్య చేసిన దుండగులు..
- కాళ్లు ,చేతులు కట్టి గొంతు నులిమి చంపిన నిందితులు..!
- జాతీయ రహదారి సమీపంలోని పొదల్లో మృతదేహం
- ఎక్కడో హత్య చేసి ఇక్కడ ఆ మృతదేహాన్ని కాల్చివేసినట్లు అనుమానిస్తున్న పోలీసులు
- అనకాపల్లి జిల్లాలో వరుస హత్యలతో జనం బెంబేలు
- సబ్బవరం స్టేషన్ అధికారుల నిఘా అట్రా ఫ్లాప్
- జాతీయ రహదారులపై జాడలేని పెట్రోలింగ్ వాహనాలు

(మేజర్ న్యూస్, క్రైం బ్యూరో)

అనకాపల్లి జిల్లాలో హత్యల పరంపర కొనసాగుతుంది. కొత్త జిల్లాగా ఏర్పడినప్పటి నుంచి ఇక్కడ క్రైమ్ రేటు విపరీతంగా పెరిగింది. పోలీసులు ఎంత కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నప్పటికీ కూడా నేరాలు ఆగడం లేదు. నేరస్తులు వరుసు నేరాలు చేస్తూ పోలీసులకు సవాల్ విసురుతున్నారు.అనకాపల్లి జిల్లాలో ఇటీవల కాలంలో ఎక్కువగా హత్యలు జరుగుతున్నాయి. మృతుల శరీరాలను ముక్కలుగా నరకడం, లేదా వాటిని పెట్రోల్ పోసి తగలబెట్టడం చేస్తున్నారు. ఎక్కడో హత్య చేసి ఆ శవలను అనకాపల్లి జాతీయ రహదారి (తరువాయి 2వ పేజీలో)

# ఏసీబీ కి చిక్కిన అవినీతి ఖాకీ..


2వ పేజీలో

- లంచం తీసుకుంటూ రెడ్ హ్యాండ్‌గా పట్టుబడ్డ అనకాపల్లి టౌన్ ఎస్ఐ
- ఓ కేసులో ఫిర్యాదుదారుడుని బ్లాక్ మెయిల్ చేసిన ఎస్ఐ
- రూ.50 వేలు లంచం డిమాండ్
- ఏసీబీని ఆశ్రయించిన బాధితుడు

# ‘స్త్రీ శక్తి’కి రైట్ రైట్

- నేటి నుంచే మహిళలకు ఉచిత ప్రయాణం
- మద్దిలపాలెం బస్ డిపోలో లాంఛనంగా ప్రారంభం
- ఉచిత ప్రయాణానికి 579 బస్సులు కేటాయింపు

విశాఖపట్నం, ఆగస్టు 14, రీజనల్ బ్యూరో: మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని శుక్రవారం నుంచి అమలు చేయబోతోంది. విశాఖ జిల్లాలో ఈ ఉచిత బస్సు సౌకర్యానికి సంబంధించిన వివరాలను ఆర్టీసీ రీజనల్ మేనేజర్ (తరువాయి 2వ పేజీలో)



# ఏసీబీ కి చిక్కిన అవినీతి ఖాకీ..

(మేజర్ న్యూస్, అనకాపల్లి)

ఓ కేసు విషయంలో అనకాపల్లి టౌన్ ఎస్ఐ ఓ వ్యక్తిని బ్లాక్మెయిల్ చేస్తూ రూ. 50,000 రూపాయలు లంచం డిమాండ్ చేశాడు. తాను అడిగిన అమౌంట్ ఇవ్వకపోతే తప్పుడు కేసులు బనాయించి అరెస్టు చేస్తానని బెదిరించాడు. దీంతో ఆ వ్యక్తి చేసేదేమీ లేక అందుకు అంగీకరించాడు. అయితే ఈ విషయమై ముందుగా అవినీతి నిరోధక శాఖ అధికారులకు ఫిర్యాదు చేసి ఎస్సై తనను లంచం డిమాండ్ చేసిన విషయాన్ని వెల్లడించాడు.దీంతో రంగంలోకి దిగిన ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండ్ గా ఎస్ఐని పట్టుకున్నారు. ఇక పూర్తి వివరాల్లోకి వెళ్తే.. అనకాపల్లి పట్టణంలోని ప్రధాన రహదారి పక్కనే ఉన్న భవనాన్ని పశ్చిమ బెంగాల్ కు చెందిన నలుగురు వ్యక్తులకు ఆ భవన యజమాని ఎస్ఆర్కే అప్పారావు అద్దెకి ఇచ్చారు. ఆ భవనం పక్కనే బంగారు అభరణాల షోరూం ఉంది. అద్దెకు తీసుకున్న అనంతరం ఆ నలుగురు బెంగాల్ కు చెందిన వారు. పక్కనే ఉన్న నగల షోరూంలో చోరీకి యత్నించారు. సీసీ టీవీ ఫుటేజీల ద్వారా విషయం వెలుగులోకి రావడంతో వారు పరారయ్యారు. ఈ కేసుకు సంబంధించి భవన యజమాని అప్పారావు వద్ద అనకాపల్లి పట్టణ ఎస్సై ఈశ్వరరావు లంచం డిమాండ్ చేశారు. దీంతో బాధితుడు ఏసీబీ అధికారులను ఆశ్రయించారు. ఏసీబీ అధికారుల సూచన మేరకు పక్కా పథకం ప్రకారం గురువారం మధ్యాహ్నం అనకాపల్లి పట్టణంలోని రఘురాం కాలనీలో ఉంటున్న ఎస్ఐ ఇంటికి వెళ్లి రూ.50వేలు లంచం ఇస్తుండగా ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు.

### ఎస్ఐ పై కేసు నమోదు..

అనకాపల్లి పట్టణ పోలీస్ స్టేషన్లో ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న దాసరి ఈశ్వరరావు గురువారం రూ. 50వేలు లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు పట్టుపడ్డారని ఏసీబీ డీఎస్పీ నాగేశ్వరావు తెలిపారు.షాపు అద్దెకి తీసుకున్న నలుగురు బెంగాల్ యువకులు బంగారం షాపులో చోరీకి ప్రయత్నించి విఫలమయ్యారని అయితే దీనంతటికీ కారణం ఆ షాపు యజమాని అని అనుమానించి అతనిని టౌన్ ఎస్ఐ బెదిరించడం జరిగిందన్నారు.ఈ విషయం బయటపడటంతో ఆ నలుగురు బెంగాల్ యువకులు పరారయ్యారని చెప్పారు.సందర్భాన్ని టౌన్ ఎస్ఐ తనకు అనుకూలంగా మార్చుకొని బంగారు షాపులో నగల దొంగతనం చేయడం లో విఫలమైన నలుగురు యువకులు వెనుక ఆ భవన యజమాని ఉన్నట్లుగా కేసు నమోదు చేసి అరెస్టు చేస్తానని ఎస్సై బెదిరించాడని పేర్కొన్నారు. ఇక బాధితుడు ఎస్సై మాటలకు భయపడి అతను డిమాండ్ చేసిన అమౌంట్ ను ఇచ్చేందుకు సిద్ధపడ్డాడని అన్నారు. అయితే ముందుగా ఏసీబీ ని ఆశ్రయించి జరిగిన విషయం అంత వివరించడం జరిగిందన్నారు.దీంతో ఏసీబీ అధికారులు రంగంలోకి దిగారని చెప్పారు.అనకాపల్లి పట్టణంలోని రఘురాం కాలనీలో ఉంటున్న ఎస్ఐ ఇంటికి వెళ్లి బాధితుడు రూ.50వేలు లంచం ఇస్తుండగా ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారని వెల్లడించారు.ఎస్సైపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

(మొదటి పేజీ తరువాయి)

# విశాఖ బీచ్‌లో విషాదం

ఆ కుటుంబంలోని ఇద్దరు వ్యక్తులు అలల దాటికి సముద్ర లోపలికి కొట్టుకొని పోయారు.వీరిద్దరిని కాపాడి నిమిత్తం ఒరిస్సాకు చెందిన ఓ యువకుడు వెంటనే స్పందించి సముద్రంలోకి దూకాడు.విధి ఎంత విచిత్రమైనది అంటే వారిని కాపాడేందుకు ప్రయత్నించిన ఒరిస్సాకు చెందిన గోవింద్ (26) గల్లంతయ్యాడు. సమీపంలో ఉన్న లైఫ్ గార్డ్స్ కూడా స్పందించి సముద్రంలో మునిగిపోతున్న టి.వసంత అలాగే సాయి కృష్ణను తీరానికి తీసుకొచ్చారు. కానీ అప్పటికే వసంత మృతి చెందినట్లు నిర్ధారించారు.ప్రాణాపాయ స్థితిలో ఉన్న సాయి కృష్ణను మెరైన్ పోలీసులు అలాగే లైఫ్ గార్డ్స్ కేజీహెచ్ కు తరలించారు.గల్లంతైన ఒరిస్సా కు చెందిన యువకుడు గోవింద్ కోసం గజ ఈతగాళ్లు గాలిస్తున్నారు.బీచ్ వచ్చేవాళ్లు అప్రమత్తంగా ఉండాలని,దూకుడుగా వ్యవహరించవద్దని, ప్రమాదకర ప్రాంతాలలో సముద్రంలోకి దిగువద్దని మెరైన్ పోలీసులు హెచ్చరిస్తున్నారు.

# 'స్త్రీ శక్తి'కి రైట్ రైట్

బి.అప్పలనాయుడు 'సూర్య' కు తెలియజేశారు. శుక్రవారం సాయంత్రం ఐదు గంటలకు స్థానిక మద్దిలపాలెం బస్ డిపోలో ఈ పథకాన్ని 15 బస్సులతో లాంఛనంగా ప్రారంభించనున్నామని చెప్పారు. ఈ కార్యక్రమం తర్వాత అన్ని బస్సుల్లోనూ మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని కల్పించనున్నామని వివరించారు. విశాఖ జిల్లా వ్యాప్తంగా 579 బస్సులను మహిళల ఉచిత ప్రయాణం కోసం సిద్ధం చేశామని ఇందులో ఆర్డినరీ, మెట్రో, ఎక్స్ప్రెస్ సర్వీసులు ఉంటాయని రీజనల్ మేనేజర్ పేర్కొన్నారు. జిల్లా వ్యాప్తంగా 500 రూట్ల లో ఈ ఉచిత లు ప్రయాణిస్తాయని చెప్పారు. ఉదయం ఐదు గంటల నుంచి 10 గంటల వరకు బస్సులు రద్దీగా ఉంటాయని, ఉదయం 10 గంటల నుంచి నాలుగు గంటల వరకు రద్దీ తక్కువగా ఉంటుందని మహిళలు ఈ విషయాన్ని పరిగణలోకి తీసుకొని ప్రయాణించాలని ఆయన సూచించారు.

# సబ్బవరంలో మహిళ సంచనల హత్య!



(మొదటి పేజీ తరువాయి)

పక్కన పడేసి వెళ్లిపోతున్న ఘటనలు అనేకంగా చోటు చేసుకున్నాయి.వీటి పై కేసులు నమోదు చేసిన పోలీసులకు హంతకులను పట్టుకోవడం ఛాలెంజ్ గా మారింది.దీనికి తోడు పోలీసుల నిర్లక్ష్య వైఖరి కూడా కొట్టొచ్చినట్లు కనిపిస్తుంది.వీరి నిర్లక్ష్య ధోరణితో పోలీస్ స్టేషన్లో ఎక్కువగా పెండింగ్ కేసులు ఉంటున్నాయి.ఇటీవల కాలంలో అనకాపల్లి జిల్లాలో అనుమానాస్పద స్థితిలో మృతి చెందుతున్న వారి సంఖ్య ఎక్కువగా ఉంది.తాజాగా అనకాపల్లి జిల్లా సబ్బవరం మండలం బాట జంగాలపాలెం బంజరు వద్ద గుర్తుతెలియని మహిళ మృతదేహాన్ని పోలీసులు గుర్తించారు.మృతి చెందిన మహిళ గర్భవతిగా నిర్ధారించారు. ఎక్కడో హత్య చేసి ఇక్కడకు తీసుకొచ్చి శవాన్ని కాల్చి ఉంటారనిచెబుతున్న సబ్బవరం సీఐ రామచంద్ర రావు భావిస్తున్నారు.

### మహిళ అనుమానాస్పద స్థితిలో మృతి..

అనకాపల్లి..అనంద పురం జాతీయ రహదారికి 150 మీటర్ల దూరంలో,గుర్తు తెలియని మహిళ మృతదేహం కాల్చిపడేసి ఉండటం గురువారం సబ్బవరం పోలీసులు గుర్తించారు.సుమారు 25బి30 సంవత్సరాల మధ్య వయసు కలిగి,గిరిజన తెగకు చెందిన గర్భం దాల్చిన మహిళగా పోలీసులు అనుమానిస్తున్నారు. సంఘటన స్థలాన్ని అనకాపల్లి జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ తుహిన్ సిన్హా సంఘటన స్థలాన్ని పరిశీలించారు.విశాఖ నుంచి క్లూస్ టీం,డాగ్ స్క్వాడ్, ఆర్ ఎఫ్ ఎస్ ఎల్ బృందాలు సంఘటన స్థలానికి వచ్చి శాంపిల్స్ సేకరించారు. ఈ సంఘటనకు సంబంధించి సబ్బవరం పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్, రామచంద్రరావు మీడియాతో మాట్లాడుతూ, బాటజంగాలపాలెం పంచాయతీ పరిధిలోని బంజరు వద్ద విశాఖకు చెందిన,అంజి బాబు సరిగుడి తోట సమీపంలో విద్యుత్ సిబ్బంది గురువారం జంగిల్ క్లియరెన్స్ కు వెళ్ళినప్పుడు జాతీయ రహదారికి 150 మీటర్ల దూరంలో పొదల్లో మహిళ మృదేహాన్ని గుర్తించారన్నారు. విద్యుత్ సిబ్బంది వెంటనే ఈ సమాచారాన్ని బాటజంగాల పాలేం సర్పంచ్ పడాల. వెంకటరమణ కు సమాచారం ఇవ్వటంతో, ఆయన సబ్బవరం పోలీసులకు సమాచారం అందజేశారని పేర్కొన్నారు. సంఘటనా స్థలంలో లభించిన ఆధారాలను బట్టి, కాళ్లు చేతులు నవార్ పట్టీ తోకట్టి, వేరే తాడు తో గొంతు నులిమి చంపిన దాఖలాలు కనిపిస్తున్నాయన్నారు. గురువారం తెల్లవారు జామున ఇక్కడకు మృతదేహాన్ని తీసుకొచ్చి పడేసినట్లు భావిస్తున్నామని సీఐ చెప్పారు. ఈ కేసు దర్యాప్తు కోసం ప్రత్యేక పోలీసు బృందాలను నియమించామని, చుట్టుపక్కల పోలీస్ స్టేషన్లలో మహిళ మిస్సింగ్ కేసులు నమోదైన దాన్ని బట్టి హత్యకు గురైన మహిళ ఎవరు అనేది నిర్ధారించే అవకాశం ఉన్నట్లు ప్రశ్న కు జవాబు గా చెప్పారు. ఇది ఇ లా ఉండగా, పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు, జనసేన పార్టీ నేతలు, ఓ వివాహ కార్యక్రమానికి వెళుతూ, గుర్తు తెలియని మహిళ హత్య జరిగిన ప్రాంతంలో పోలీసులు ఉండటాన్ని గుర్తించి సిఐతో చర్చించారు. పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రామచంద్రరావు బంజరు లో జరిగిన గుర్తుతెలియని మహిళ హత్య గురించి వివరించారు. సంఘటన స్థలాన్ని అనకాపల్లి జిల్లా ఎడిషనల్ ఎస్పీ దేవ ప్రసాద్, పరవాడ డిఎస్పి మోహనరావు లు పరిశీలించారు. క్లూస్ టీం సీఐ విజయ సంఘటన స్థలంలో శాంపిల్స్ సేకరించారు. ఈ గుర్తు తెలియని మహిళ మృతదేహాన్ని మూడు రోజులు పాటు అనకాపల్లి ఎన్టీఆర్ వైద్యాలయంలో గుర్తించేందుకు ఉంచుతామని సిఐ రామచంద్రరావు పేర్కొన్నారు.

### సబ్బవరంలో పెరిగిన క్రైమ్ రేటు..!

సబ్బవరం పరిధిలో క్రైమ్ రేట్ పెరుగుతున్నట్లు పలువురు చెబుతున్నారు. ఇక్కడ పోలీసులు తమకు ఆదాయం వచ్చే కేసులను తప్ప వేరే కేసులు పట్ల శ్రద్ధ చూపించడం లేదని ఆరోపణలు వస్తున్నాయి. స్టేషన్కు వచ్చి ఫిర్యాదు చేసే వారి పట్ల స్టేషన్ సిబ్బంది అమర్యాదగా ప్రవర్తిస్తున్నట్లు బాధితులు చెబుతున్నారు. ఇక్కడ సిబ్బంది కూడా లంచాలకు అలవాటు పడి విధ్య నిర్వహణలో నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నారని విమర్శలు వస్తున్నాయి.ఏదైనా సంఘటన జరిగితే అప్పటికప్పుడే హడావుడి చేయడం తప్ప దానిపై ఎటువంటి ఫాలోప్ చేయడం ఉండదని, ఇలాగా పట్టించుకోకపోవడం వల్ల స్టేషన్లో చాలావరకు పెండింగ్ కేసులు ఉన్నాయని పలువురు అంటున్నారు. ఎక్కడ సీఐ స్థాయి అధికారిపై కూడా పలువురు ఆరోపణలు గుప్పిస్తున్నారు. ఉన్నతాధికారుల అండదండలతో ఇక్కడ స్టేషన్స్ సిబ్బంది మరింతగా రెచ్చిపోతూ తమ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని చెబుతున్నారు. స్టేషన్ కు వచ్చే ప్రతి కేసులో కూడా లంచం తీసుకుంటున్నారని ఆరోపణలు పెద్ద ఎత్తున వస్తున్నాయి.చిన్న కేసులు విషయంలో కూడా ఎవరిని వదలకుండా డబ్బులు వసూలు చేయడం అలవాటుగా మారింది అంటున్నారు. ఇక పెద్ద కేసులో విషయంలో అయితే అసలు ఎవరిని వదిలిపెట్టరని చెబుతున్నారు.

### వరుస హత్యలతో జనం బెంబేలు..!!

అయితే ఇదిలా ఉండగా ప్రశాంతతకు మారుపేరుగా ఉన్న అనకాపల్లి జిల్లాలో ఇటీవల కాలంలో జరుగుతున్న వరుస హత్యలు జిల్లా ప్రజల్లో భయాందోళనలు రేకెత్తిస్తున్నాయి. హత్య కేసులో నిందితులను పట్టుకోవడం పోలీసులకు సవాలుగా మారుతోంది. గతంలో ఎలమంచిలి నియోజకవర్గ పరిధిలో నాలుగు నెలల కాలంలో నాలుగు హత్యలు జరగ్గా ఇప్పటికీ మూడు కేసుల్లో నిందితులను పట్టుకోవడంలో పోలీసులు విఫలమయ్యారనే ఆరోపణలు వచ్చాయి. అయితే ఇక్కడ హత్య చేయడంతో పాటు ఆధారాలు దొరక్కుండా నిందితులు జాగ్రత్త పడడం పోలీసులకు సవాలుగా నిలుస్తోంది.గతంలో మునగపాక మండలం నాగులపల్లి గ్రామానికి చెందిన ఎల్లపు మహాలక్ష్మి నాయుడు హత్యకు గురయ్యాడు. అలాగే ఎలమంచిలి రాంబిల్లి మండలాల సరిహద్దు పరిధిలో వంతెన పక్కన గెడ్డలో హత్యకు గురైన వ్యక్తి మృతదేహాన్ని స్థానికులు గుర్తించారు. యంత్రాల సాయంతో అత్యంత పాశవికంగా కాళ్లు, చేతులు ముక్కలుగా కోసి గడ్డలో పడేసారు. ఈ కేసును ఛేదించడం పోలీసులకు సవాల్?గా మారింది ఎలమంచిలి మండలంలో మర్రిబంద సమీపంలో మహిళను హత్య చేసి తగలబెట్టిన ఉదంతంలో ఎందుకు హత్య చేశారన్నది మిస్టరీగా మారింది. అదేవిధంగా మునగపాక మండలం గణపర్తిలో మేనల్లుడిని మేనమామే దారుణంగా నరికి చంపడంతో హతుడి తల్లిదండ్రులు హతాశులయ్యారు. హత్య చేసిన నిందితుడు మృతదేహం తల, మొండెం వేరు చేశాడు. తానే హత్య చేసినట్టు మేనమామ గాలి శ్రీను పోలీసులకు లొంగిపోవడం విశేషం. పాయకరావుపేట మండలం పి ఎల్ పురంలోఎస్సీ యువకుడు పండ్లమూరి నాగేంద్రను హత్య చేసి మృతదేహాన్ని బావిలో పడేశారు. కేసులో నిందితులను తక్షణమే అరెస్టు చేయాలని దళిత సంఘం నాయకులు ఆందోళన చేపట్టిన విషయం తెలిసిందే.

### పోలీసులకు పెను సవాలు..

అనకాపల్లి జిల్లాలో వరుసగా చోటు చేసుకున్న హత్యలను ఛేదించడం పోలీసులకు పెను సవాలుగా మారింది. ఎలమంచిలి అచ్యుతాపురం మండలాల్లో హత్యలు ఎక్కువగా జరుగుతుండటం స్థానికుల్లో భయాందోళనలు వ్యక్తమవుతున్నాయి. ఇప్పటివరకు జరిగిన ఘటనలు పరిశీలిస్తే ఆర్థికపరమైన కారణాలతో పాటు, మద్యం మత్తులో చేసిన హత్యలు, వివాహేతర సంబంధాలు కారణంగా జరిగినవి ఎక్కువగా కనిపిస్తున్నాయి. పోలీసులు వీటిని ఛేదించడానికి నెలలు తరబడి శ్రమించాల్సి వస్తుంది. ఆధునిక పరిజ్ఞానం ఉపయోగించే హత్యలు చేసేవారు ఎక్కువ కావడంతో వీరిని పట్టుకోవడానికి చాలా సమయం పడుతోంది. నిత్యం వాహన రద్దీలు ఎక్కువగా ఉన్న జాతీయ రహదారి పక్కగా మృతదేహాలను తీసుకొచ్చి పడేయడం స్థానికులను భయాందోళన గురి చేస్తోంది. వరుస హత్యలపై పోలీసులు దర్యాప్తు చేస్తున్న నిందితులను పట్టుకోవడంలో విఫలమవుతుండటంతో ప్రజల నుంచి విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

# అతని సేవలు ప్రశంసనీయం... అతని మరణం విధి నిర్ణయం..

### మాజీ సర్పంచ్ సన్యాసి నాయుడు రాజకీయ ప్రస్థావనం



**తెర్లాం, ఆగస్టు 14, మేజర్ న్యూస్:** పాములవలస గ్రామ పంచాయితీ మాజీ సర్పంచ్ అమరపు సన్యాసి నాయుడు రాజకీయ ప్రస్తావన. కధనమిది.. పాములవలస గ్రామంలో 19 65 అక్టోబర్ 6న పరిశీ నాయుడు నారాయణమ్మ దంపతులకు మూడవ సంతానంగా జన్మించాడు. చిన్నతనంలో విద్య వాణిజ్య వ్యాపారవేత్త లక్షణాలతో కలిగిన సన్యాసినాయుడు 8వ తరగతి వరకు చదివి వ్యాపార రంగంలో అడుగు పెట్టాడు . తండ్రి వారసత్వాన్ని పునికి పుచ్చుకొని విద్యారంగంలో పెద్దగా రాణింపు లేకపోయినా వ్యాపార రంగంలో రాణిస్తూ అన్ని వర్గాల ప్రజలను ఆకట్టుకొని వ్యాపారవేత్తగా విరాజిల్లాడు. అయితే 19 95లో రాజకీయ రంగ ప్రవేశం చేసి అప్పటి తెర్లాం నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే వాసిరెడ్డి వరదరామారావు రాంబాబు హయాంలో రాజకీయ ప్రస్తావనం ప్రారంభించాడు. తద్వారా 19 96లో సర్పంచ్ గా విజయం సాధించి 2021 వరకు పదవి బాధ్యతలు చేపట్టి పలు సామాజిక సాంఘిక సాంఘిక సేవ కార్యక్రమాలు చేపట్టి అభివృద్ధి పథంలో ముందుకు సాగారు. కొన్ని అనివార్య కారణాల వల్ల గ్రామంలో కాంగ్రెస్ పార్టీ తో ఉంటూ తెలుగుదేశం పార్టీ మాజీ ఎమ్మెల్యే టతెంటు జయప్రకాష్ సారధ్యంలో సర్పంచ్ బాధ్యతలు చేపట్టారు. అనంతరం మరల కాంగ్రెస్ పార్టీలో చేరి మరల ఆ పార్టీని వీడి వైయస్సార్ పార్టీలోచేరి 2014 లో ఎంపీటీసీగా తన భార్య అమరపు అన్నపూర్ణమును బరిలో దింపి విజయం సాధించి కాగా%శీ% చుక్క వలస చిన్నయ్య పేట పాములవలస గ్రామ అభివృద్ధికి దోహదపడ్డారు. అప్పటి తెర్లాం నియోజకవర్గం కనుమరుగైన తర్వాత బొబ్బిలి నియోజకవర్గం ఏర్పాటు తర్వాత చురుగ్గా రాజకీయ ప్రస్థానం సాగిస్తూ ప్రస్తుత మాజీ ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన్నప్పలనాయుడు ఆధ్వర్యంలో మరల రాజకీయ పదవులు సాధించి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. తదనంతరం తన సహచరులు మాజీ సర్పంచులు అమరపు సింహాచలం వాసిరెడ్డి తిరుపతి నాయుడు ఆరినపల్లి వెంకట నాయుడు మాదాసు వెంకట్రావు తదితరుల సహాయ సహకారాలతో రాజకీయ రంగంలో రాణించి ఎన్నో సేవా కార్యక్రమాలు చేసి ప్రజల గుండెల్లో తనకంటూ ఓ గుర్తింపు తెచ్చుకొని వారి హృదయాల్లో సుస్థిర స్థానాన్ని సంపాదించుకున్నారు .ఎవరు ఏది కావాలన్నా అది ధన రూపేనా వస్తురూపమైన ఏ విధమైన సహాయం చేయడానికి తాను సిద్ధంగా ఉన్నానని నిరూపించుకొని ప్రజల మనసును దోచుకున్న ప్రజా మనిషిగా గుర్తింపు తెచ్చుకున్న నాయకుడనే చెప్పకు తప్పదు. అయితే వ్యాపార రంగంలో రాణిస్తూ ఆరోగ్యరీత్యా కొంతవరకు క్షీణించి దీర్ఘకాల అనారోగ్యంతో బాధపడుతూ అందరికీ ధైర్యం చెప్పి ప్రతి ఒక్క కంట కన్నీరు తెప్పించి పరమపదించారు. అతని మరణం విధి నిర్ణయం అయినప్పటికీ తన కుటుంబాన్ని ఏకతాటిపై నడిపించి కుమారుడు కిరణ్ కుమార్ కు వ్యాపార బాధ్యతలు అప్పగించి కుమార్తెకు ఉద్యోగరీత్యా అంగనవాడి కార్యకర్తను ఏర్పాటు చేసి మనవలో మనవరాలను చవిచూసి ఈ లోకాన్ని విడిచి పరలోక ప్రాప్తి అయిన సన్యాసినాయుడు జన్మ ధన్యమని చెప్పక తప్పదు. అతను ఏ లోకాన ఎక్కడ ఉన్న వారి కుటుంబానికి అండగా ఉంటాడని వారి అభివృద్ధికి బాటలు వేస్తాడని ఆశీస్సులు అందిస్తాడని ఆ కుటుంబం వారంతా నమ్ముతూ అతనికి ఇవే మా నివాళులు అంటూ వారి నమస్సుమాంజలు అర్పించారు.

## మృతి చెందిన కార్మిక కుటుంబానికి ఎస్ఎంఎస్ పరిశ్రమ భరోసా

### రూ.20లక్షల పరిహారంతో పాటు కుటుంబంలో ఒకరికి ఉద్యోగం

**పూసపాటిరెగ్, ఆగస్టు 14, మేజర్ న్యూస్:** మండలంలోని కండివలస ఎస్ఎంఎస్ పరిశ్రమలో విధుల నిర్వహణ సమయంలో తీవ్ర అనారోగ్యానికి గురై మృతి చెందిన పిన్నింటి శ్రీనివాసరావు కుటుంబాన్ని ఆదుకునేందుకు పరిశ్రమ యాజమాన్యం ముందుకు వచ్చింది పరిశ్రమలోనే పనిచేస్తూ మృతి చెందిన శ్రీనివాసరావు కుటుంబాన్ని ఆదుకోవాలని పరిశ్రమ గేటు వద్ద వెంపడం గ్రామస్తులతోపాటు మృతుడు కుటుంబీకులు నిరసన తెలిపారు. దీనితో వెంపడం గ్రామ పెద్దలు, పరిశ్రమ యాజమాన్యం చర్చలు జరిపి మృతుడు శ్రీనివాసరావు కుటుంబానికి లక్షల పరిహారంతో పాటు వారి కుటుంబంలో పరిశ్రమలో పనిచేసేందుకు ఉపాధి కల్పించనున్నట్లు యాజమాన్యం అంగీకరించటట్లు చర్చల్లో పేర్కొన్నారు




## స్వాతంత్ర్య సమరయోధులు స్మరించుకోవాలి




**బొబ్బిలి, ఆగస్టు 14, మేజర్ న్యూస్:** స్వాతంత్ర్య సమర యోధుల ను స్మరించుకోవాలని బొబ్బిలి ఎస్ టీ ఓ పద్మనాభం తెలిపారు. ఈ మేరకు గురువారం స్వాతంత్ర దినోత్సవంపురస్కరించుకొని గొల్లపల్లి వేణుగోపాల్ మున్సిపల్ ఉన్నత పాఠశాల లో గ్రీన్ బెల్ట్ ఆధ్వర్యంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా మన పద్మనాభం ముఖ్య అతిధి గా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు మనజిల్లా లో కూడా ఎందరో స్వాతంత్ర సమర యోధులు వున్నారని చెప్పారు. వారిని కూడా మనం ఈ సందర్భంగా గుర్తుంచుకోవలసిన అవసరం ఉందని నొక్కి వక్కానించారు. ఈ కార్యక్రమం లో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావు గ్రీన్ బెల్ట్ అధ్యక్షులు ఎస్.వి. రమణ మూర్తి గ్రీన్ బెల్ట్ సభ్యులు ఎం.వెంకటనాయుడు, ఎం. లక్ష్మణరావు, సింహాచలం తదితర పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రయివేట్, అన్ ఎయిడెడ్ పాఠశాలల్లో సీట్లభర్తీ

**చీపురుపల్లి ఆగస్టు 14 మేజర్ న్యూస్:** మండలంలోని ప్రైవేట్, అన్ ఎయిడెడ్ పాఠశాలల్లో పేదలకు నిర్బంద విద్యాచట్టం ద్వారా 25 శాతం ప్రవేశాలు కల్పించేందుకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని మండల విద్యాశాఖ అధికారి ఎం బూసి నాయుడు తెలిపారు. ప్రభుత్వ నిబంధనల మేరకు ఆర్ టి ఈ 12(1)సీ లో భాగంగా ఐదు కిలోమీటర్ల లోపు గల ప్రైవేట్, అన్ ఎయిడెడ్ పాఠశాలలో ఉచిత సీట్లు కోసం సమగ్ర శిక్షా , రాష్ట్ర పథక సంచాలకులు అదనపు నోటిఫికేషన్ ఈనెల 11న విడుదల చేసియున్నారని చెప్పారు. సదరు నోటిఫికేషన్ అనుసరించి మండలంలో ప్రవేట్, అన్ ఎయిడెడ్ పాఠశాలలో 25శాతం సీట్లు భర్తీ కోసం ఈనెల 20 లోగా ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకుంటే 25 లాటరీ ద్వారా సీట్లు భర్తీ చెయ్యడం జరుగుతుందన్నారు. ఇందుకు స్థానికత నిరూపణకు ఆధార్, రైస్ కార్డు, ఓటర్ ఐడి, నివాస ధ్రువీకరణ, ఉద్యోగి ధ్రువపత్రం తదితర వాటిని అందజేయాలనీ కోరారు.

## కూటమి మోసాలను కార్య కర్తలు కృషి చేయాలి: శంభంగి



**బొబ్బిలి, ఆగస్టు 14, మేజర్ న్యూస్:** కూటమి ప్రభుత్వం మోసాలను ప్రజలకు తెలిపేందుకు కార్య కర్తలు కృషి చేయాలని మాజీ ఎమ్మెల్యే శంభంగి వెంకట చిన అప్పల నాయుడు తెలిపారు. ఈమేరకు గురువారం కూటమి ప్రభుత్వం మేనిఫెస్టో ను గుర్తుకు తెస్తూ బాబు షూరిటీ-మోసం గ్యారంటీ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే శంభంగి పాల్గొన్నారు.రీకాలింగ్ చంద్రబాబు మేనిఫెస్టో కార్యక్రమంలో భాగంగా బొబ్బిలి పురపాలక సంఘం పరిధిలో గల 25వ వార్డు మల్లంపేటలో బొబ్బిలి మాజీ ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పలనాయుడు పట్టణ వైసీపీ నాయకులతో కలిసి చంద్రబాబు మేనిఫెస్టోను గుర్తుకు చేస్తూ ఇంటింటికి తిరుగుతూ ప్రజలకు గుర్తుకు చేస్తూ చంద్రబాబు చేసిన మోసాలను ప్రజలకు వివరించారు.ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు చోడగంజి రమేష్ నాయుడు, మాజీ మున్సిపల్ చైర్మన్ సావు వెంకట మురళీకృష్ణరావు,వార్డు ఇంచార్జ్ పోల చిన వెంకటరమణ,మాజీ బుడా చైర్మన్ ఇంటి గోపాలరావు,మాజీ రాష్ట్ర ఫైనాన్షియల్ కార్పొరేషన్ మెంబర్ తూముల భాస్కరరావు,వివిధ వార్డు ఇంచార్జ్ లు,వైసీపీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మున్సిపల్ చైర్మన్ శరత్




**బొబ్బిలి, ఆగస్టు 14, మేజర్ న్యూస్:** బొబ్బిలి పట్టణం లోని పలు అభివృద్ధి పనులకు మున్సిపల్ చైర్మన్ ఆర్ శరత్ కుమార్ గురువారం శంఖుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బొబ్బిలి నియోజకవర్గ గౌరవ శాసన సభ్యులు బేబినాయన ఆదేశాలతో పురపాలక సంఘ పరిధిలోని పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేయడం జరిగిందని తెలిపారు. ఈ మేరకు 21 వ వార్డు 3 లక్షల తో నాయుడు కాలనీ లో సి సి రోడ్డు నిర్మాణం మరియు డ్రైన్ నిర్మాణం చేయుటకు అంచనా వేయడం జరుగుతుందని చెప్పారు.అలాగే 21 వ వార్డు -%నాయుడు కాలనీ యందు 3 లక్షల రూపాయల చొప్పున సి.సి రోడ్డు నిర్మాణం అంచనా వ్యయం : 3:00 లక్షలు 3) 21 వ వార్డు- నాయుడు కాలనీ యందు 3 లక్షలతో సి సి డ్రైన్, కల్వర్ట్ నిర్మాణం చేయుటకు గాను లక్షలు తో శంఖుస్థాపన చేయుట జరిగినది.బొబ్బిలి పట్టణ అభివృద్ధికి ఈ రోజు శంఖుస్థాపన చేసిన పనులు వేగంగా పూర్తి చేయాలని సంబంధిత ఇంజనీరింగ్ అధికారులకు మరియు సంబంధిత కాంట్రాక్టర్లు వారికి సూచించారు.పాల్గొన్నవారు డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కిరణ్ కుమార్ , అసిస్టెంట్ ఇంజనీర్ శ్రీ ఎ.ఎస్. కోటేశ్వర రావు, వార్డు కౌన్సిలర్లు, వార్డు ఇన్ చార్జ్లు, టి.డి.పి నాయకులు హాజరయ్యారు.

## యాంత్రికరణ సాగు.. రైతన్నకు బాగు



**భోగాపురం, ఆగస్టు 14, మేజర్ న్యూస్:** ప్రస్తుత పరిస్థితుల్లో వ్యవసాయంలో ఆధునిక సాంకేతికత వినియోగించుకోవడం ద్వారా రైతులకు ఎంతో ఉపయోగంగా ఉంటుందని నెల్లిమర్ల నియోజకవర్గ ఎమ్మెల్యే లోకం నాగ మాధవి అభిప్రాయ వ్యక్తం చేశారు. గురువారం భోగాపురం మండల కేంద్రంలో యంత్రాల సాయంతో వరి నాట్లు వేసే యాంత్రికరణ సాగు కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ప్రభుత్వం అందిస్తున్న రాయితీలను ఉపయోగించుకుని యంత్రాల కొనుగోలుకు రైతులు ముందుకు రావాలని తప్పకుండా వారి కష్టానికి తగిన ప్రతిఫలం దక్కుతుందన్నారు. సమయం ఆదా అవడంతో పాటు, పంట దిగుబడి పెరిగే అవకాశం ఉంటుందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి కె. హైమావతి, ఏ.ఈ.ఓ వెంకటరావు జనసేన మండల పార్టీ అధ్యక్షులు వందనాల రమణ, మట్ట.అయ్యప్పరెడ్డి, బొల్లు.త్రినాథ్, పల్ల. రాంబాబు, పల్లంట్ల.జగదీష్, వరుపుల. సుధాకర్, మాతా.నవీన్, గుండపు.సూరిబాబు కర్రోతు. శ్రీను తదితర నాయకులు వ్యవసాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.



భారీ వర్షాల హెచ్చరిక నేపథ్యంలో

# అధికారులంతా అప్రమత్తంగా ఉండాలి

## జిల్లా, మండల కేంద్రాలలో టోల్ ఫ్రీ నంబర్స్‌తో కంట్రోల్ రూమ్ ఏర్పాటు

## అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్




**పార్వతీపురం, ఆగష్టు 14, మేజర్ న్యూస్ :** జిల్లాలో భారీ వర్షాలు కురుస్తాయన్న వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో అధికారులంతా అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ ఆదేశించారు. గురువారం జిల్లా, మండల స్థాయి అధికారులతో కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టరేట్ నుంచి సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని విపత్తుల నిర్వహణ సంస్థ హెచ్చరికల తరుణంలో రానున్న ఐదు రోజులు అప్రమత్తంగా ఉంటూ ముందస్తు చర్యలు చేపట్టాలని అన్నారు. జిల్లాలో ఎటువంటి సంఘటనలు జరగరాదని, ఎక్కడా ప్రాణ, ఆస్తి, పంట నష్టాలు కలగకుండా అధికారులు పటిష్టమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ ఐదు రోజులు ఎటువంటి సెలవులు మంజూరు చేయబడవని, విధులకు గైర్హాజరు అయితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రమాదాలు జరిగిన తదుపరి చర్యలు తీసుకోవడం కంటే ప్రమాదాలు జరగకుండా ముందుగా నివారణ చర్యలు చేపట్టాలన్నారు. అనుమానస్పదంగా ఉండే కొండవాలు, నదీ పరివాహక, లోతట్టు ప్రాంతాల్లోని ప్రజలను, పాడైన గృహాల్లోని వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించాలని అన్నారు. అలాగే గర్భిణీలు, వయసు మీరిన వారిని సమీప ఆసుపత్రి లేదా అంగన్వాడీ కేంద్రాల్లో ఉంచాలని అన్నారు. పునరావాస కేంద్రాల్లో ఉన్న వారికి భోజన సదుపాయాలు కల్పించాలని సూచించారు. భారీ వర్షాల సమయంలో పిడుగులు, ఉరుములు, ఈదురు గాలులు వీచే అవకాశం ఉన్నందున హోర్డింగ్స్, చెట్ల క్రింద, శిథిలావస్థలో ఉన్న గోడలు, భవనాలు దగ్గర నిలబడరాదని దండోరా, మైక్ ద్వారా ప్రచారం చేయాలని అన్నారు. ప్రచారం నిర్వహించినట్లుగా గ్రామ కార్యదర్శి విఆర్ఓ నుంచి సర్టిఫికేట్ తీసుకోవాలని అన్నారు. పిడుగులతో కూడిన వర్షాల నేపథ్యంలో రైతులు తగిన జాగ్రత్తలు తీసుకునేలా చూడాలని సూచించారు. అవసరమైతే లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించే విధంగా రెవిన్యూ సిబ్బంది ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. విద్యుత్, విపత్తుల నిర్వహణ, గ్రామీణ నీటి సరఫరా, పంచాయతీ రాజ్, వైద్య ఆరోగ్యం, ఆర్ అండ్ బి తదితర శాఖల అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తూ తక్షణ చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఎస్.ఎస్.శోభిక, సబ్ కలెక్టర్లు ఆర్.వైశాలి, స్వప్నిల్ జగన్నాథ్, డీఆర్ఓ కె.హేమలత, ఎస్డీసీ ఎస్.దిలీప్ చక్రవర్తి, డీఎఫ్ఓ పి.సింహాచలం, సీపీఓ ఎస్.ఎస్.ఆర్.కె.పట్నాయక్, జిల్లా, మండల స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## భారీ వర్షాల కారణంగా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి: మంత్రి సంధ్యారాణి



**పాచిపెంట / సాలూరు, జూలై 14, మేజర్ న్యూస్:** అరకు పార్లమెంట్ పరిధిలో గల రెండు జిల్లాలు పార్వతిపురం మన్యం జిల్లా మరియు అల్లూరు సీతారామరాజు జిల్లాలలో భారీ వర్షాల కారణంగా ప్రజలు అందరూ అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమ శాఖ, గిరిజన సంక్షేమ శాఖ మంత్రివర్యులు గుమ్మడి సంధ్యారాణి సూచించారు. గురువారం మంత్రి కార్యాలయం వద్ద విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మంత్రి గుమ్మడి సంధ్యారాణి మాట్లాడుతూ స్వాతంత్ర్యదినోత్సవ వేడుకల్లో పాల్గొనేందుకు వస్తున్న విద్యార్థులకు తగు జాగ్రత్తలు తీసుకోవాలి అని అన్నారు. రైతులు, మత్స్యకారులు అప్రమత్తంగా ఉండి తగిన జాగ్రత్తలు పాటించాలి.గిరిశిఖర ప్రాంతాల్లో కొండచరియలు విరిగిపడటం వల్ల రోడ్లపై రాకపోకలు బంద్ కావడం, విద్యుత్ స్తంభాలు పడిపోవడం వల్ల విద్యుత్ సరఫరా నిలిచిపోవడం వంటి సమస్యలు తలెత్తుతుంటాయి.. కావున అధికారులు అప్రమత్తంగా ఉండి తగిన జాగ్రత్తలు తీసుకోవాలి అని పై విషయాలన్నీ ఆయా జిల్లాల కలెక్టర్ లతో చర్చించడం జరిగింది అని తెలిపారు.

# హర్ ఘర్ తిరంగాలో భాగస్వామ్యం కావాలి

## జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ పిలుపు






**పార్వతీపురం, ఆగష్టు 14, మేజర్ న్యూస్ :** హర్ ఘర్ తిరంగాలో ప్రతీ ఒక్కరూ భాగస్వామ్యం కావాలని, ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేయాలని జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ జిల్లా ప్రజలకు పిలుపునిచ్చారు. స్థానిక ఆర్.సీ.ఎం పాఠశాల హర్ ఘర్ తిరంగా ర్యాలీ జిల్లా కలెక్టర్ అధ్వర్యంలో గురువారం ఉదయం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక శాసనసభ్యులు బోనెల విజయచంద్రతో కలిసి జిల్లా కలెక్టర్ ర్యాలీని ప్రారంభించారు. 250 మీటర్ల జాతీయ జెండాతో ఆర్.సి.ఎం పాఠశాల నుంచి బయలుదేరిన ర్యాలీ కలెక్టర్ కార్యాలయం వరకు కొనసాగగా, ఎమ్మెల్యే, కలెక్టర్ భాగస్వాములయ్యారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ మన దేశభక్తిని, స్ఫూర్తిని, సమైక్యతవాదాన్ని పిల్లల్లో పెంపొందించడానికి ఇటువంటి కార్యక్రమాలు ఎంతగానో దోహదపడతాయని అన్నారు. ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగుర వేయాలని హర్ ఘర్ తిరంగా కార్యక్రమానికి భారత ప్రధాని పిలుపునిచ్చారని, అందులో భాగంగా ప్రతి ఇంటిపై జెండా ఎగురవేసి సెల్ఫీ తీసుకొని హర్ ఘర్ తిరంగా పోర్టల్ లో అప్లోడ్ చేయాలని సూచించారు. మనందరం భరతమాత ముద్దుబిడ్డలమని, ఆ భరతమాత గర్వించేవిధంగా నడుచుకోవాలని ఆకాంక్షించారు. శాసనసభ్యులు బోనెల విజయచంద్ర మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమాల వలన మనలో దేశభక్తిని, సమైక్యతను పెంపొందిస్తుందని తెలిపారు. స్వాతంత్ర్యం కోసం ప్రాణాలర్పించిన త్యాగధనులు ఎందరో ఉన్నారని, అందులో జిల్లావాసులు ఉండటం గర్వకారణమని అన్నారు. అటువంటి మహానుబావులను స్మరించుకుంటూ, దేశం తర్వాత ఏదైనా అనే నినాదంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ ర్యాలీ కార్యక్రమంలో డ్వామా పీడీ కె.రామచంద్రరావు, ఇతర జిల్లా అధికారులు, వివిధ కళాశాలలు, పాఠశాలల అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మండల కేంద్రంలో హర్ ఘర్ తిరంగాపై ర్యాలీ




**గరుగుబిల్లి, ఆగస్టు14, మేజర్ న్యూస్:** ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పిలుపుమేరకు భారతీయ మువ్వ న్నెల జెండా గొప్పతనం అందరికీ తెలిసేలా మండల కేంద్రంలో మండల స్థాయి అధికారులు, జిల్లా పరి షత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు గురు వారం భారీ ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు మువ్వన్నెల జెండాలు పట్టుకుని మండల కేంద్రంలోని బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించడంతోపాటు మాన వహారం కార్యక్రమమును నిర్వహిం చారు.అనంతరం జరిగిన సమావే శంలో ఎంపీడీవో జి పైడితల్లి మాట్లా డుతూ జాతీయ జెండాను క్షేత్ర స్థాయిలో తీసుకు వెళ్లేందుకు స్ఫూర్తి దాయకంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.అదే విధంగా మన దేశభక్తిని,స్ఫూర్తిని, సమైక్యత వాదాన్ని పిల్లల్లో పెంపొం దించడానికి ఇటువంటి కార్యక్రమా లు ఎంతగానో దోహదపడతాయ న్నారు.మండల తహసిల్దార్ పి బాల మాట్లాడుతూ ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగురువేయాలన్నారు. హర్ ఘర్ తిరంగా కార్యక్రమానికి భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పిలుపునిచ్చారని ఇందులో భాగంగా ప్రతి ఇంటిపై జెండాను ఎగురవేసి సెల్ఫీ తీసుకొని హర్ ఘర్ తిరంగా పోర్టల్ లో అప్లోడ్ చేయాలని సూచిం చారు.ఈకార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ఎస్.ఎం.కె తిరుమలప్రసాద్, మండల ఈ వో పి ఆర్ డి ఎల్ గోపాలరావు, వెలుగు సీసీలు చందాన తిరుపతి రావు, బొంగు రామినాయుడు, దాసు, తదితరులు పాల్గొన్నారు.




## విశాఖపట్నం కెజిహెచ్‌లో ఉన్న పత్తిక ప్రణీతని పరామర్శించిన కురుపాం ఎమ్మెల్యే జగదీశ్వరి



**గుమ్మలక్ష్మీపురం, ఆగస్టు 14 (మేజర్ న్యూస్):** గుమ్మలక్ష్మీపురం మండలం, తాడికొండ గ్రామానికి చెందిన చిన్నారి పత్తిక ప్రణీత అనారోగ్యం కారణంగా విశాఖ కేజీహెచ్ లో ఉన్న విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే జగదీశ్వరి గురువారం వెళ్లి ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్నారు.అలాగే ఆసుపత్రి ఖర్చులు నిమిత్తం పాప తల్లిదండ్రులకు రూ. 10,000 ఆర్థిక సహాయం చేశారు. అనంతరం ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ ఐ.వాణితో మాట్లాడి నియోజకవర్గం నుండి వచ్చిన వారికి మెరుగైన వైద్యం అందించాలని,అత్యవసర పరిస్థితుల్లో అంబులెన్స్ అందించాలని కోరారు.

## మక్కువలో హర్ ఘర్ తిరంగా ర్యాలీ




**మక్కువ, ఆగస్టు 14,( మేజర్ న్యూస్) :** మండల కేంద్రంలో మక్కువలోని గురు వారం స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా ఎంపీపీ మర్రి పారమ్మ, జడ్పిటిసి మావుడి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు జాతీయ జెండాలను చేతపట్టుకొని ర్యాలీ చేపట్టారు. శుక్రవారం ఆగస్టు 15 స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రతి ఒక్కరూ ఘనంగా వేడుకలు జరుపుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ భరత్ కుమార్, డిప్యూటీ ఎంపీడీవో సూర్యనారాయణ, జడ్పిటిసి మావుడి శ్రీనువాసరావు, అటవీ శాఖ అధికార సిబ్బంది ,సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.



కావలెను

ప్రముఖ తెలుగు దినపత్రిక సూర్య లో రిపోర్టర్లుగా ఈ క్రింది సెంటర్‌లలో

పనిచేయుటకు కావలెను.

1. గజపతినగరం 2. రాజాం
3. భోగాపురం 4. విజయనగరం రూరల్
5. గంట్యాడ 6. సంతకవిటి

అనుభవం, ఆసక్తి గల వారు ఈ క్రింది ఫోన్ నెంబర్‌లో సంప్రదించగలరు

9110383594

### సంస్కృతి, సంప్రదాయాలకు

# జగన్ తిలోదకాలు: నాగార్జున

**చీపురుపల్లి, ఆగస్టు 14, మేజర్ న్యూస్:** మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి సంస్కృతి, సంప్రదాయాలకు తిలోదకాలు ఇచ్చారని తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు, డీసిసిబి అధ్యక్షులు కిమిడి నాగార్జున ఆరోపించారు. ఆయన నివాసంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పులివెందులలో స్వాతంత్రం వచ్చిన తర్వాత ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికలు జరిగి కూటమి ప్రభుత్వం విజయం సాధిస్తే ఓర్చుకోలేక రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని ఏక వచనంతో మాట్లాడ్డం పరిశీలిస్తే జగన్మోహన్ రెడ్డి ఇంకా సంస్కృతి, సంప్రదాయాలను నేర్చుకోవాలని నాగార్జున హితవు పలికారు. మాజీ ముఖ్యమంత్రులు రాజశేఖర్ రెడ్డి, రోశయ్య, కిరణ్ కుమార్ రెడ్డి వంటి వారి పాలనలో ఎక్కడా సంస్కృతి, సంప్రదాయాలకు తిలోదకాలు ఇవ్వలేదని గుర్తు చేశారు. రాజ్యాంగబద్ధంగా ఎన్నికలు జరుగుతున్న సమయంలో రౌడీ మూకలతో అలజడులు సృష్టించడానికి జగన్ గుండాలు ప్రయత్నిస్తే లా అండ్ ఆర్డర్ నియంత్రణలో భాగంగా పోలీసులు అడ్డు తగిలినందుకు డిఎస్పీ చూస్తాం, చూస్తాం, కానీ, కానీ అంటూ పోలీసులను రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయడం సరికాదన్నారు. మాజీ సీఎం, పార్టీ అధ్యక్షుడి స్థాయిలో ఉన్న జగన్ ప్రజల్ని కార్యకర్తలని చైతన్య పరిచి పార్టీ కార్యక్రమాలు సక్రమంగా నిర్వహించకపోవడం వలనే ప్రజలు వైసీపీ ని ఇంటికి పంపి తగిన బుద్ధి చెప్పారన్నారు. వైసీపీ అధికారంలో ఉండగా కుప్పం మున్సిపల్ ఎన్నికల్లో ఓటర్లను భయభ్రాంతులకు గురిచేస్తూ, చిరు వ్యాపారుల ఇళ్లల్లోకి వెళ్లి టీడీపీ గెలిస్తే అంతు చూస్తాం అంటూ ప్రజల్ని భయపెట్టలేదా అని ఆయన ప్రశ్నించారు. పులివెందులలో మొదటిసారి ప్రజాస్వామ్యం గెలిచిందని, రాష్ట్ర ప్రజలంతా దీన్ని గమనిస్తున్నారని, తగిన



సమయంలో ప్రజలు బుద్ధి చెప్తారని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు.
















## పీఏసీఎస్ అధ్యక్షుడుగా జాగాన




**రామభద్రపురం, ఆగస్టు 14, మేజర్ న్యూస్:** మండలంలోని ఆరికతోట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్పర్సన్గా జాగాన ప్రసాదరావు బుధవారం పదవీబాధ్యతలు స్వీకరిం చారు. అలాగే డైరెక్టర్లుగా సంగిరెడ్డి ప్రసాదరావు, మరిపి కృష్ణమూర్తిలు కూడా పదవీబాధ్యతలు చేపట్టారు. ఈ మేరకు పర్సన్ ఇన్చార్జ్ ప్రసాదరావు మాట్లాడుతూ కోపరేటివ్ బ్యాంకు అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని, రైతుల సమస్యల పరిష్కారంలో తమ బోర్డు ముందంజలో ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు నల్ల కూర్మారావు, పల్లా చంద్రరావు, నల్ల సూర్యనారాయణ, జనసేన నాయకుడు అల్లు రమేష్, బ్యాంకు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.












## హర్ ఘర్ తిరంగాలో భాగస్వామ్యం కావాలి

### జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ పిలుపు






**పార్వతీపురం, ఆగష్టు 14, మేజర్ న్యూస్ :** హర్ ఘర్ తిరంగాలో ప్రతీ ఒక్కరూ భాగస్వామ్యం కావాలని, ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేయాలని జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ జిల్లా ప్రజలకు పిలుపునిచ్చారు. స్థానిక ఆర్.సీ.ఎం పాఠశాల హర్ ఘర్ తిరంగా ర్యాలీ జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో గురువారం ఉదయం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక శాసనసభ్యులు బోనెల విజయచంద్రతో కలిసి జిల్లా కలెక్టర్ ర్యాలీని ప్రారంభించారు. 250 మీటర్ల జాతీయ జెండాతో ఆర్.సి.ఎం పాఠశాల నుంచి బయలుదేరిన ర్యాలీ కలెక్టర్ కార్యాలయం వరకు కొనసాగగా, ఎమ్మెల్యే, కలెక్టర్ భాగస్వాములయ్యారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ మన దేశభక్తిని, స్ఫూర్తిని, సమైక్యతవాదాన్ని పిల్లల్లో పెంపొందించడానికి ఇటువంటి కార్యక్రమాలు ఎంతగానో దోహదపడతాయని అన్నారు. ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగుర వేయాలని హర్ ఘర్ తిరంగా కార్యక్రమానికి భారత ప్రధాని పిలుపునిచ్చారని, అందులో భాగంగా ప్రతి ఇంటిపై జెండా ఎగురవేసి సెల్ఫీ తీసుకొని హర్ ఘర్ తిరంగా పోర్టల్ లో అప్లోడ్ చేయాలని సూచించారు. మనందరం భరతమాత ముద్దుబిడ్డలమని, ఆ భరతమాత గర్వించేవిధంగా నడుచుకోవాలని ఆకాంక్షించారు. శాసనసభ్యులు బోనెల విజయచంద్ర మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమాల వలన మనలో దేశభక్తిని, సమైక్యతను పెంపొందిస్తుందని తెలిపారు. స్వాతంత్ర్యం కోసం ప్రాణాలర్పించిన త్యాగధనులు ఎందరో ఉన్నారని, అందులో జిల్లావాసులు ఉండటం గర్వకారణమని అన్నారు. అటువంటి మహానుబావులను స్మరించుకుంటూ, దేశం తర్వాత ఏదైనా అనే నినాదంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ ర్యాలీ కార్యక్రమంలో డ్వామా పీడీ కె.రామచంద్రరావు, ఇతర జిల్లా అధికారులు, వివిధ కళాశాలలు, పాఠశాలల అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మండల కేంద్రంలో హర్ ఘర్ తిరంగాపై ర్యాలీ




**గరుగుబిల్లి, ఆగస్టు14, మేజర్ న్యూస్:** ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పిలుపుమేరకు భారతీయ మువ్వ న్నెల జెండా గొప్పతనం అందరికీ తెలిసేలా మండల కేంద్రంలో మండల స్థాయి అధికారులు, జిల్లా పరి షత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు గురు వారం భారీ ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు మువ్వన్నెల జెండాలు పట్టుకుని మండల కేంద్రంలోని బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించడంతోపాటు మాన వహారం కార్యక్రమమును నిర్వహిం చారు.అనంతరం జరిగిన సమావే శంలో ఎంపీడీవో జి పైడితల్లి మాట్లా డుతూ జాతీయ జెండాను క్షేత్ర స్థాయిలో తీసుకు వెళ్లేందుకు స్ఫూర్తి దాయకంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.అదే విధంగా మన దేశభక్తిని,స్ఫూర్తిని, సమైక్యత వాదాన్ని పిల్లల్లో పెంపొం దించడానికి ఇటువంటి కార్యక్రమా లు ఎంతగానో దోహదపడతాయ న్నారు.మండల తహసిల్దార్ పి బాల మాట్లాడుతూ ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగురువేయాలన్నారు. హర్ ఘర్ తిరంగా కార్యక్రమానికి భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పిలుపునిచ్చారని ఇందులో భాగంగా ప్రతి ఇంటిపై జెండాను ఎగురవేసి సెల్ఫీ తీసుకొని హర్ ఘర్ తిరంగా పోర్టల్ లో అప్లోడ్ చేయాలని సూచిం చారు.ఈకార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ఎన్.ఎం.కె తిరుమలప్రసాద్, మండల ఈ వో పి ఆర్ డి ఎల్ గోపాలరావు, వెలుగు సీసీలు చందాన తిరుపతి రావు, బొంగు రామినాయుడు, దాసు, తదితరులు పాల్గొన్నారు.

## రేపు పిఆర్ మినిస్ట్రీరియల్ ఉద్యోగుల జిల్లా సంఘం ఎన్నికలు

### పార్వతీపురం యూనిట్ అధ్యక్షులు ఎన్ అర్జునరావు



**గరుగుబిల్లి, అగస్టు 14, మేజర్ న్యూస్:** ఈనెల 16వ తేదీన ఆంధ్ర ప్రదేశ్ పంచాయతీరాజ్ మినిస్ట్రీరి యల్ ఉద్యోగుల జిల్లా సంఘం ఎన్ని కలు నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి నాలి అర్జున రావు తెలిపారు.ఈమేరకు గురు వారం స్థానిక విలేకరులతో మాట్లా డారు.విజయనగరంలోని జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో ఉదయం 10:30 గంటలకు జరిగే ఎన్నికలకు పరిశీలకులుగా విశాఖ పట్టణం పంచాయతీరాజ్ మినిస్ట్రిరి యల్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్య క్షులు ఎస్ సత్తిబాబు మరియు తూర్పుగోదావరి జిల్లా ఏ పి ఎన్ జి వో జాయింట్ సెక్రటరీ ఎన్ ఎం కె జి ప్రసాద్ వ్యవహరిస్తారని అర్జునరావు పేర్కొన్నారు.అదే విధంగా ఎన్నికల అధికారిగా జిల్లా ఏ పి ఎన్ జి ఓ జిల్లా అధ్యక్షులు టి శ్రీధర్ బాబు ఎన్నికల అధికారిగా వ్యవహరించ డం జరుగుతుందన్నారు.పంచాయి తీరాజ్ మినిస్టర్ ఉద్యోగుల జిల్లా సంఘం ఎన్నికలు అనంతరం జిల్లా సర్వసభ్య సమావేశం నిర్వహించడం జరుగుతుందని వెల్లడించారు.ఉమ్మ డి విజయనగరం జిల్లా పరిధిలోని అన్ని తాలూకా యూనిట్ సభ్యులు అందరూ విధిగా పాల్గొని విజయ వంతం చేయాలని జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి అర్జునరావు కోరారు.

## ఎగిటివలసలో ఉపాధి హామీ పథకం గ్రామసభ




**సీతానగరం, ఆగస్టు 14, మేజర్ న్యూస్:** మండలంలో ఎగిటివలస గ్రామపంచాయతీలో ఉపాధి హామీ పథకం గ్రామసభ మరియు ర్యాలీని గురువారం నిర్వహించారు .ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ కురిటి రాధాకృష్ణ మాట్లాడుతూ. ఈ పథకాన్ని అందరూ ఉపయోగించు కొని జీవనోపాధిని మెరుగు పరుచు కావాలని తెలిపారు చేసే పనులు గ్రామానికి చాలా ఉపయోగ కరంగ ఉన్నాయని తెలిపారు. ఎస్ఆర్పి దాసు మాట్లాడుతూ ఇన్ఫర్మేషన్ ఎడ్యుకేషన్ మరియు కమ్యూనికేషన్ (ఐఇసి) టీం ద్వారా గ్రామంలో ఉండే ఉపాధి శ్రామికులకు ఉపాధి హామీ పథకంలోని హక్కులు, సౌకర్యాలు, రాజీలేని అంశాలు పై పూర్తి అవగాహన కల్పించారు వేతన రేటు (307 రూ.) ఉపాధిలో కల్పిస్తున్న 94 రకాల పనుల గురించి వివరించారు పథకంలోని పనులను చాటి చెప్పేందుకు గ్రామమంతా ర్యాలీ నిర్వహించారు గ్రామంలో ఇప్పటివరకు చేసిన పనులు ఇంకా భవిష్యత్ లో చేయవలసిన పనులు వివరాలను గ్రామ పటం వేసి పి ఆర్ ఏ మ్యాప్ ద్వారా ప్రజలకు వివరాలు వెల్లడించారు అనంతరము గ్రామ సభ పెట్టి గ్రామసభలో ప్రజలతో ప్రత్యక్ష సంబాషణ జరిపి సందేహాలను నివృత్తి చేశారు ఈ కార్యక్రమం లో టి డి పి నాయకులు రాంబాబు ,చిన్నారావు పంచాయతీ కార్యదర్శి క్రాంతి , సోషల్ ఆడిట్ సిబ్బంది శ్రీను, సురేష్, రమేశ్ పాల్గొన్నారు

## వినాయకచవితికి కొత్తగవిడి వీధిలో ముహూర్తపురాట



**చీపురుపల్లి అగస్టు 14 మేజర్ న్యూస్ :** వినాయకచవితి పండుగ సందర్భంగా శ్రీ సిద్ధి వినాయక కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించే వినాయక నవరాత్రులకు గురువారం కొత్తగవిడి వీధిలో ముహూర్తపురాట వేశారు. కార్యక్రమంలో శ్రీ కనకమహాలక్ష్మి అలయ కమిటీ చైర్మన్ గవిడి నాగరాజు, శనపతి శంకర్, శ్రీను, కనకరాజు, రాకేష్, వెంకటేష్, శిడగం రామచందరరావు, చిలుకూరి శేఖర్, సుబ్రమణ్యం, గవిడి సాయి, సాయి సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

### భారీ వర్షాలు దృశ్య ప్రజలు

## అప్రమత్తంగా ఉండాలి



- లోతట్టు ప్రాంతాల్లో ప్రమాద హెచ్చరిక సూచికలు
- కవిరిపల్లి గోముఖీ, దుగ్గేరు ఆదారిగెడ్డల వద్ద రెవిన్యూ సిబ్బంది గస్తీ
- కొత్తవలస దాం పై రాకపోకలు నిరోధించేందుకు ట్రెంచ్ కటింగ్
- భారీ వర్షాల హెచ్చరికపై ప్రమాద నివారణకు గ్రామాల్లో దండోరా
- మక్కువ మండల తహశీల్దార్ కె భరత్ కుమార్

**మక్కువ , ఆగష్టు 14,(మేజర్ న్యూస్):** రానున్న ఐదు రోజులు భారీ వర్షాలు కురిసే అవకాశాలున్నందున మండలంలో లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పార్వతీపురం మంజం జిల్లా మక్కువ మండల తహశీల్దార్ కె భరత్ కుమార్ సూచించారు. గురువారం నాడు తమ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. భారీ వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నందున జిల్లా కలెక్టర్ వారి ప్రత్యేక ఆదేశాల మేరకు మండలంలో లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేస్తున్నట్లు తెలిపారు. ఈ మేరకు రెవిన్యూ సిబ్బందికి ప్రత్యేక సూచనలు చేయనునట్టు వివరించారు. భారీ వర్షాల వల్ల మండలంలో ఎక్కడ ఆస్తి నష్టం , ప్రాణ నష్టం జరగకుండా ముందస్తు చర్యలు చేపడుతున్నట్టు వివరించారు. ఇందులో భాగంగా ప్రజలను అప్రమత్తం చేసేందుకు గ్రామాల్లో దండోరా వేయిస్తున్నట్టు తెలిపారు. భారీ వర్షాల దృశ్య సంబంధిత విఆర్వోలతోపాటు వీఆర్ఏ లను ఆయా గ్రామాల్లో ప్రజలను అప్రమత్తం చేయాలంటూ ఆదేశాలు జారీ చేసున్నట్లు వివరించారు. వాతావరణ హెచ్చరిక నేపథ్యంలో రెవెన్యూ సిబ్బంది విధిగా విధులకు హాజరు కావాలని ఆదేశించడం జరిగిందని ఆయన తెలిపారు. భారీ వర్షాలు కురిసే హెచ్చరిక నేపథ్యంలో మండలంలో కవిరిపల్లి కాజ్ వే వద్ద గోముఖీ నదీ ఉధృతంగా ప్రవహించే అవకాశం ఉన్నందున ముందస్తు ప్రమాద నివారణ చర్యలో భాగంగా భారీగా వరద నీరు వచ్చే సమయంలో రాకపోకలు నిరోధించే చర్యలు చేపట్టున్నట్టు తెలిపారు. ఇందులో భాగంగా ప్రజలను అప్రమత్తం చేసేందుకు రెవెన్యూ సిబ్బందిని అక్కడ ఉంచడం జరుగుతుందని ఆయన తెలిపారు. అలాగే భారీ వర్షాల కారణంగా కొండవాగులు ఉధృతంగా ప్రవహించే అవకాశం ఉన్నందున , దుగ్గేరు వద్ద గల ఆడారుగెడ్డ ప్రవాహ అంచనాలు వేసి గిరిజన ప్రజల రాకపోకలను నిలుపుదల చేసేందుకు చర్యలు చేపడుతున్నట్టు తెలిపారు. అలాగే పార్వతీపురం - మక్కువ మండలాలకు రాకపోకలు సాధించే కొత్తవలస ఆనకట్టపై రాకపోకలు నిరోధించేందుకు ట్రెంజ్ కటింగ్ చేపట్టడం జరుగుతుందని తెలిపారు. భారీ వర్షాలు కురిసే సమయంలో పిడుగులు, ఉరుములు, ఈదురు గాలులు వీచే అవకాశం ఉన్నందున హోర్డింగ్స్, చెట్ల క్రింద, శిథిలావస్థలో ఉన్న గోడలు, ఇండ్లలో నివాసం ఉండరాదని గ్రామాల్లో దండోరా ద్వారా రెవెన్యూ శాఖ హెచ్చరికరికలు జారీ చేయడం జరుగుతుందన్నారు. భారీ వర్షాల కారణంగా పిడుగులు పడే అవకాశం ఉన్నందున పొలం పనులకు వెళ్లే రైతులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండల కేంద్రంలో 24 గంటలు అందుబాటులో ఉండడం జరుగుతుందని మక్కువ మండల తహశీల్దార్ కె భరత్ కుమార్ తెలిపారు.

## అందుబాటులోకి రానున్న
# మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్

### జిల్లా ప్రాంతీయ ఆసుపత్రిని ఆకస్మికంగా పరిశీలించిన ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర





**పార్వతీపురం, ఆగస్టు 14, మేజర్ న్యూస్ :** పార్వతీపురం మన్యం జిల్లా కేంద్రంలో అన్ని వసతులు, పూర్తిస్థాయి సౌకర్యాలు, ఆధునికరణమైన మిషనరీతో కూడిన మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ రోగులకు అందుబాటులోకి రానుందని, ఆ దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర అన్నారు. గురువారం పార్వతీపురం మన్యం జిల్లా ప్రాంతీయ హాస్పిటల్ ను ఎమ్మెల్యే విజయచంద్ర ఆకస్మికంగా పరిశీలించారు. ముందుగా ఆసుపత్రిలోని అన్ని విభాగాలను పరిశీలించారు. రోగులకు అందుతున్న వైద్యసేవలపై రోగుల బంధువులను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. రోగులను లిఫ్ట్ పై సక్రమంగా తీసుకెళ్లడం లేదని, మెట్ల పైనుంచి నడిచి వెళ్లాల్సి వస్తుందని కొంతమంది చెప్పడంతో ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. లిఫ్ట్ సక్రమంగా పనిచేయకపోవడంతో ఆస్పత్రి ఎలక్ట్రీషన్ ను పిలిపించి ఆయనను ప్రశ్నించారు. ఎమ్మెల్యే అడిగిన ప్రశ్నకు సమాధానం సక్రంగా చెప్పకపోవడంతో ఆయనపై ఎమ్మెల్యే మండిపడ్డారు. ఈ ఆసుపత్రిని నేను నాలుగైదు సార్లు పరిశీలించానని, రోగులను లిఫ్ట్ లో ఎక్కించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, లిఫ్ట్ రిపేర్ జరిగితే బాగు చేయాల్సిన బాధ్యత ఎలక్ట్రీషన్ కు ఉందని, ఇంత నిర్లక్ష్యం వహించడం ఎంతవరకు సమంజసమని, ఇది సరైన పద్ధతి కాదని హెచ్చరించారు. రోగుల పట్ల నిర్లక్ష్య వహించిన ఈ ఎలక్ట్రీషన్ ను వెంటనే తొలగించాలని సంబంధిత అధికారులను సూచించారు. రోగులపట్ల వైద్యులు గాని, వైద్య సిబ్బంది గాని, మరే ఇతర సిబ్బంది గానీ నిర్లక్ష్యం ఇస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ పార్వతీపురం మన్యం జిల్లాకు, నియోజవర్గానికి ముఖ్యంగా రెండు ప్రధాన అవసరాలు ఉన్నాయని, ఒకటి విద్య, రెండు వైద్యం, ఈ రెండింటి పైన కూటమి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహిస్తుందన్నారు. పార్వతిపురం ప్రాంతీయ ఆసుపత్రిలో ప్రాథమిక చికిత్స నుండి సర్జరీ వరకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని, దీనికి సంబంధించి ఇప్పటికే వైద్యుల పనితీరు, సిబ్బంది పనితీరుపై ప్రత్యేకమైన పరిశీలన జరుగుతుందన్నారు. ఇందులో భాగంగానే ఈరోజు ఈ ఆసుపత్రి పరిశీలన చేయడం జరిగిందన్నారు. రోగులపట్ల వైద్యులు గాని, వైద్య సిబ్బంది గాని ఎటువంటి నిర్లక్ష్యం వహించిన శాఖా పరమైన చర్యలు తప్పని హెచ్చరించారు. ఎలాంటి ఎమర్జెన్సీ రోగులను కూడా పార్వతీపురం నుంచి విజయనగరం, విశాఖపట్నం ఆసుపత్రులకు రిఫరల్ చేయకుండా అన్ని రకాల వైద్య సదుపాయాలు, చికిత్సలు చేయడం కోసమే ఈ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ నిర్మాణం జరుగుతుందన్నారు. నూతన భవనం అన్ని ఆధునీకరణ వసతులతో నిర్మించడం జరుగుతుందని, పాత భవనం చిన్న చిన్న వైద్య సదుపాయాల కోసం వాడటం జరుగుతుందని అన్నారు. త్వరలోనే మల్టీస్పెషల్టి హాస్పిటల్ అందుబాటులోకి రానునదన్నారు. ఎమ్మెల్యేతో పాటు మన్యం జిల్లా ప్రాంతీయ ఆసుపత్రి వైద్య అధికారులు, సిబ్బంది, టిడిపి నాయకులు ఉన్నారు.

## తుఫాన్‌కు అప్రమత్తమైన విద్యుత్ శాఖ అధికారులు



**గరుగుబిల్లి, ఆగస్టు 14, మేజర్ న్యూస్:** బంగాళాఖాతంలో ఏర్పడిన తుఫాన్ కారణంగా భారీ వర్షాలుతో కురుస్తున్న నేపథ్యంలో విద్యుత్ శాఖ అధికారులు అప్రమత్తమయ్యారు. ఈ మేరకు ఏ గ్రామంలోనైనా విద్యుత్ స్తంభాలు విరిగిన వైర్లు తగిన తక్షణమే సంబంధిత విద్యుత్ శాఖ అధికారులకు సమాచారం అందించాలని మండల విద్యుత్ శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ బడే శ్రీనువాసనాయుడు తెలిపారు. తుపాన్ కారణంగా మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో పరిశీలించిన అనంతరం మండల కేంద్రంలోని విద్యుత్ శాఖ కార్యాలయంలో బుధవారం స్థానిక విలేకరులతో మాట్లాడారు.తుఫాన్ కారణంగా గాలులు వీచే అవకాశం ఉన్నందున ఏగ్రామంలోనైనా విద్యు త్ స్తంభాలు, విరిగిన, వైర్లుతెగిన, తక్షణమే సమాచారం అందించడంతో పాటు అప్రమత్తంగా ఉండాలని ఇప్పటికే గ్రామస్థాయి విద్యుత్ శాఖ అధికారులకు తెలియ జేశామన్నా రు.తుఫాన్ కారణంగా విద్యుత్ సరఫరాకు అంతరాయం లేకుండా అవసరమైన చర్యలు చేపడుతున్నా మన్నారు. విద్యుత్తు స్తంభాలను సిద్ధంగా ఉంచామన్నారు. ఏగ్రామం లోనైనా విద్యుత్ వైర్లు తెగితే తక్షణమే సమాచారం అందించాలని ఏ ఈ శ్రీనువాసనాయుడు కోరారు.

## బాధ్యతగా విధులు నిర్వహించాలి : డీఎస్పీ రాఘవులు



**చీపురుపల్లి ఆగస్టు 14 మేజర్ న్యూస్:** పోలీస్ కానిస్టేబుల్ గా ఉద్యోగాలు సాధించిన ప్రతి ఒక్కరూ వారి వృత్తిలో బాధ్యతగా విధులు నిర్వహించి ఉన్న ఊరికి పని చేసే ప్రాంతానికి మంచి పేరు తీసుకురావాలని చీపురుపల్లి డిఎస్పీ ఎస్ రాఘవులు అకాంక్షించారు. స్థానిక జివిఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో కోచ్ హేమంత్, నవీన్ ల సారాధ్యంలో శిక్షణను తీసుకొని కొత్తగా పోలీసు ఉద్యోగాలు సాధించిన అభ్యర్థులను డిఎస్పి ఈ సందర్భంగా అభినందించి మాట్లాడారు. నేవీ ఉద్యోగిగా విధులు నిర్వహిస్తూ సెలవుల సమయంలో ఈ ప్రాంతంలో యువతకు శిక్షణ ఇస్తూ పోలీస్, ఆర్మీ, నేవీ ఉద్యోగాల కొరకు సాధన చేయించడం హేమంత్ వంటి వ్యక్తులు పలువురికి ఆదర్శంగా నిలిచారన్నారు. సాధించిన పోలీసు ఉద్యోగాలతోనే కాకుండా ఉన్నత శిఖరాలను అధిరోహించుటకు ప్రతి ఒక్కరూ ప్రయత్నం చేయాలన్నారు. ఉద్యోగాలు వచ్చినప్పటికీ ఏ స్థాయి నుండి వచ్చామన్నది గుర్తుపెట్టుకోవాలన్నారు. ఉద్యోగాలు రానివారు నిరాసకు గురికాకుండా ప్రయత్నాన్ని కొనసాగిస్తే వారి కష్టం తప్పకుండా ఫలితం వస్తుందన్నారు. పోలీస్ వ్యవస్థ పై ప్రజలకున్న నమ్మకాన్ని మరింత పెంచాలని ఆయన సూచించారు. మాజీ ఎమ్మెల్యే గద్దె బాబురావు మాట్లాడుతూ తమ కళాశాలలో చదువుకునే ప్రతి ఒక్కరికి ఎటువంటి సహకారం కావాలన్నా అందుబాటులో ఉంటానని, ఇప్పటికే శిక్షణ తీసుకుంటున్న యువతీ యువకులకు తన వంతుగా సహాయ సహకారాలు అందించానన్నారు. ఉద్యోగాలు పొందిన ప్రతి ఒక్కరూ ఊరికి మంచి పేరు తీసుకురావాలని కోరారు. అదే విధంగా కళాశాలలో విలువైన వస్తువులు చోరీలకు గురవుతున్న నేపథ్యంలో పోలీస్ అధికారులు కళాశాల ప్రాంగణానికి రాత్రి గస్తీ తిరిగే వాహనాలను తీసుకురావాలని ఈ సందర్భంగా పోలీసులను కోరారు. అభ్యర్థులకు శిక్షణ ఇచ్చిన హేమంత్, నవీన్ లు మాట్లాడుతూ తమ వంతు సహకారంగా ఉచితంగా నిర్వహిస్తున్న శిక్షణ తరగతులను యువత సద్వినియోగం చేసుకుంటూ ఇప్పటివరకు సుమారు 180 మంది ఉద్యోగాలు ఈ ప్రాంతం నుండి సాధించడం విశేషమన్నారు. ఈ కార్యక్రమంలో చీపురుపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ జి శంకర్రావు, ఎస్సై ఎల్ దామోదర్ రావు, జనసేన నియోజకవర్గ ఇన్చార్జ్ విసనగిరి శ్రీనివాసరావు, నాయకులు కోట్ల కృష్ణ, కళాశాల ప్రిన్సిపల్ డి సూర్యప్రభ, ఏఎస్ఐ కామేశ్వరరావు పాల్గొన్నారు. ఉద్యోగాలు సాధించిన అభ్యర్థులకు పురస్కారాలను అందజేసి సన్మానించారు.

## రైతులకు సకాలంలో ఎరువులు విత్తనాలు అందిస్తాం: మజ్జారావు



**పాచిపెంట, జూలై 14, మేజర్ న్యూస్ :** ప్రభుత్వం నుండి పంపిణీ చేస్తున్న ఎరువులు విత్తనాలను రైతులకు సకాలంలో అందిస్తామని కేసలి ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం అధ్యక్షులు మాదిరెడ్డి మజ్జా రావు తెలిపారు. మండల కేంద్రంలో గురువారం కేసలి పిఎసిఎస్ కార్యాలయం వద్ద నూతనంగా ఎన్నిక కాబడిన వ్యవసాయ ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం చైర్మన్ గా మాదిరెడ్డిమజ్జా రావు, మెంబర్లు గా పంటల తిరుపతి, మరడపోలి నాయుడు లు పదవి ప్రమాణ స్వీకారం చేశారు. ఈ పదవి ప్రమాణ స్వీకారం మహోత్సవ కార్యక్రమాన్ని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గూడెపు యుగంధర్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా కేసలి పిఎసిఎస్ చైర్మన్ మాదిరెడ్డి మజ్జా రావు మాట్లాడుతూ అన్నదాతలకు ఎటువంటి సమస్యలు వచ్చిన అందుబాటులో ఉంటూ రైతుల ఆర్థిక అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తానని తెలిపారు. అలాగే కేసలి ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం పరిధిలో ఉన్నటువంటి గ్రామాల రైతులకు ఎరువులు విత్తనాలు విషయంలో ఎటువంటి ఇబ్బందులు ఉన్న నా దృష్టికి తీసుకు వస్తే వెంటనే ప్రభుత్వానికి నివేదిక పంపించి రైతులకు ప్రభుత్వ పరంగా మంజూరైనటువంటి ఎరువులు విత్తనాలను సకాలంలో అందించే విధంగా చర్యలు తీసుకోబడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల ప్రధాన కార్యదర్శి మతల బలరాం, ఉపాధ్యక్షులు కొత్తల పోరి నాయుడు, ఏఎంసి డైరెక్టర్ పూసర్ల నరసింహారావు, చల్ల కనకారావు, కొరిపల్లి సురేష్, మోసూరు పిఎసిఎస్ చైర్మన్ సింహాచలం, ఎంపీటీసీ పల్లేడ ఉమామహేశ్వరరావు, పెద్ద గెడ్డ సాగు నీటి సంఘం చైర్మన్ గంట్రోతూ గంగరాజు మరియు నాయుకులు, రైతులు పాల్గొన్నారు.

## రైతులను ఆదుకున్నది కూటమి ప్రభుత్వమే: కళా



**చీపురుపల్లి ఆగస్టు 14 మేజర్ న్యూస్:** రైతులను ఆదుకుని అండగా నిలిచింది కూటమి ప్రభుత్వమేనని శాసన సభ్యులు కిమిడి కళా వెంకటరావు అన్నారు. ఃఅన్నదాత సుఖీభవ' విజయోత్సవ ట్రాక్టర్ ర్యాలీ ఎమ్మెల్యే కిమిడి కళా వెంకటరావు ఆధ్వర్యంలో గురువారం పట్టణంలో నిర్వహించారు. అన్నదాత సుఖీభవ పథకం క్రింద రైతులకు అందిన సాయంతో రైతులు తమ అభిమానం చాటారు. అనంతరం చిత్ర పటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా కళా వెంకటరావు మాట్లాడుతూ చీపురుపల్లి నియోజకవర్గంలో 37,792 మంది రైతులకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మొత్తం రూ. 24.32 కోట్లు ఆర్థిక సాయం అందించారని తెలిపారు. ఇది ఒక చరిత్ర అని కొనియాడారు. స్థానిక అగ్నిమాపక శాఖ కార్యాలయం నుంచి బయలు దేరి చీపురుపల్లి పట్టణ ప్రధాన రహదారుల్లో ట్రాక్టర్ ర్యాలీ సాగింది. ఈ కార్యక్రమంలో విజయనగరం పార్లమెంట్ సభ్యులు కలిశెట్టి అప్పలనాయుడు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కిమిడి మల్లిక్ నాయుడుతో పాటు నాలుగు మండలాల ఎన్డీయే కూటమి నాయకులు వి శ్రీనివాసరావు, కె త్రిమూర్తులరాజు, రౌతు కాము నాయుడు, గవిడి నాగరాజు, రామచంద్రుడు, బలరాం, సారేపాక సురేష్, సన్యాసినాయుడు, మహంతి రమణమూర్తి, అప్పలనాయుడు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

# శంబర పణుకు వీధి రోడ్డు నిధులు రద్దు పై ధ్వజం..





- తీర్మానాలు ఇచ్చిన పనులకే టికానా లేదా.?
- శంబర పణుకు వీధి రోడ్డు పనులు ఎందుకు రద్దు చేశారు.?
- పి ఆర్ , జె ఈ రంజిత్ ను నిలదీసిన జడ్పిటిసి మావుడి శ్రీనువాసరావు
- తల్లికి వందనం కార్యక్రమానికి ప్రజా ప్రతినిధులు పిలిచి అవమానిస్తారా.?
- కొంతమంది ఉపాధ్యాయులు సమయపాలన పాటించకపోవడంపై ఎంఈఓ ని నిలదీత.!
- కోల్డ్ స్టోరేజ్ నిర్మాణం పెరుతో చెల్లించిన రెండు లక్షల అడ్వాన్స్ సంగతేమిటి.?
- వెలుగు ఏపీఎం ను ప్రశ్నించిన , కాశీపట్నం ఎంపీటీసీ కోట జయమ్మ
- అధికారుల తీరుపై మక్కువ మండల సర్వసభ్య సమావేశంలో సభ్యుల ధ్వజం.!

**మక్కువ , ఆగస్టు 14,(మేజర్ న్యూస్) :** గతంలో జరిగిన సర్వసభ్య సమావేశాల కంటే , గురువారము నాడు జరిగిన సర్వసభ్య సమావేశం కాస్త భిన్నంగా జరిగింది. తీర్మానాలు ఇవ్వకుండా అభివృద్ధి పనులకు అడ్డుపడుతున్నారని ఆరోపణలు చేస్తున్నారు. తీరా తీర్మానాలు ఇచ్చిన తర్వాత పనులు చేయకుండా ఎందుకు రద్దు చేస్తున్నారని.? మక్కువ మండల జడ్పిటిసి మావుడి శ్రీనువాసరావు మండల పిఆర్ జేఈ రంజిత్ పై ధ్వజమెత్తారు. గురువారం నాడు మండల పరిషత్ అధ్యక్షురాలు మర్రి పారమ్మ అధ్యక్షతన , మండల డిప్యూటీ అభివృద్ధి అధికారి ఎన్ సూర్యనారాయణ ఆధ్వర్యంలో మక్కువ మండల ప సర్వసభ్య సమావేశం జరిగింది. ఉత్తరాంధ్రలోనే ఎంతో ప్రతిష్టాత్మకంగా జరుగుతున్న శ్రీ పోలమాంబ అమ్మవారి జాతరను దృష్టిలో ఉంచుకొని శంబర గ్రామంలో జరుగుతున్న రోడ్డు పనులకు పంచాయతీ తీర్మానాలు ఇస్తే.. మంజూరైన రోడ్డు పనులు జరపకుండా ఎందుకు రద్దు చేశారని సర్వసభ్య సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన జడ్పిటిసి మావుడి శ్రీనువాసరావు, మండల పంచాయతీ రాజ్ శాఖ జూనియర్ ఇంజనీర్ రంజిత్ ను నిలదీశారు. పనులు జరపకపోవడంతోనే మంజూరైన నిధులు రద్దు కావడం జరిగింది. దీనికి ఎవరు సమాధానం చెప్తారని జడ్పిటిసి మావుడి శ్రీనువాసరావు తో పాటు శంబర ఎంపీటీసీ సభ్యులు తీళ్ల పోలినాయుడు పిఆర్ , జేఈ పై ధ్వజమెత్తారు. తీర్మాణాలు ఇచ్చిన పనులు ఎందుకు ప్రారంభించలేదని వారి సందర్భంగా జేఈని నిలదీశారు. సభ్యులు నిలదీస్తున్న పిఆర్ జెఈ రంజిత్ మాత్రం నవ్వుతూనే సమాధానం చెప్పడం విశేషం.! ప్రారంభించని పనులను కలెక్టర్ రద్దు చేశారని జెఈ తెలిపారు. పనులు చేసేందుకు శంకుస్థాపన కూడా చేశారు.? మరి పనులు ఎందుకు ప్రారంభించలేదని జడ్పిటిసి తో పాటు శంబర ఎంపీటీసీ నిలదీశారు. గ్రామ అభివృద్ధికి తమ పంచాయితీ తీర్మానం ఇచ్చినప్పటికీ , అధికారులు తీరివల్ల మంజూరైన నిధులు రద్దు కావడంపై పిఆర్ జేఈ ని సభ్యులు నిలదీశారు. తల్లికి వందనం కార్యక్రమం మక్కువ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్నట్టు తమకు సమాచారం ఇచ్చారు. తీరా అక్కడికి వస్తే.! కార్యక్రమాన్ని జూనియర్ కళాశాలకు మార్చారు. ఇది ప్రజా ప్రతినిధులను అవమానించినట్టు కాదా.? అని జెడ్పిటిసి సభ్యులు మావుడి శ్రీనువాసరావు మండల విద్యాశాఖ అధికారి ఎం శ్యాంసుందర్ ను నిలదీశారు. విద్యార్థులను వారి తల్లిదండ్రులను మండుటెండలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుండి జూనియర్ కళాశాలకు తరలించడంపై ఎంఈఓ ను నిలదీశారు. ప్రజా ప్రతినిధులను కార్యక్రమాలకు పిలచి అవమానించడం తగదని ఎంఈఓ పై ధ్వజమెత్తారు. ఇందుకు ఎంఈఓ శ్యాంసుందర్రావు మాట్లాడుతూ.. డీఈవో సూచనలు మేరకే అప్పటికప్పుడు కార్యక్రమాన్ని మార్చడం జరిగిందని తెలిపారు. ఇటువంటి తప్పిదం ఇకముందు జరగకుండా చూసుకుంటామని తెలిపారు. కొంతమంది ఉపాధ్యాయులు సమయానికి పాఠశాలకి వెళ్లకుండా తమ ఇష్టం వచ్చిన రీతిలో పాఠశాలకు వెళ్లడం , రావడం చేస్తున్నారు. పాఠశాల పని సమయంలో రోడ్లపై వాహనాలతో తిరుగుతున్నారు. పాఠశాల సమయం ముగియకముందే పాఠశాల నుండి ఇండ్లకు రావడం జరుగుతుందని జడ్పిటిసి సభ్యులు ఎంఈఓ శ్యాంసుందర్ ను ప్రశ్నించారు.? అటువంటి ఉపాధ్యాయులపై చర్యలు తీసుకోవాలని ఎంఈఓ కి సూచించారు. సమయపాలన పాటించడం ఉపాధ్యాయులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని సమావేశంలో ఎంఈఓ శ్యామ్ సుందర్ రావు తెలిపారు. కాశీపట్నం గ్రామంలో మినీ కూరగాయల నిల్వ కోసం కోల్డ్ స్టోరేజ్ నిర్మాణ నిమిత్తం రెండు లక్షల రూపాయలు అడ్వాన్సా చెల్లించారు. ఇంతవరకు ఏ నిర్మాణము జరగలేదని కాశీపట్నం ఎంపీటీసీ కోట జయమ్మ వెలుగు ఏపిఎం , జయ కుమార్ ను ప్రశ్నించారు.? దానికి సంబంధించిన సమాచారం ప్రస్తుతం తన వద్ద ఇక్కడ లేదని ఏపీఎం సమావేశంలో తెలిపారు. తదుపరి మక్కువ విలేకరులు అధికారుల గ్రూపులో సదరు రెండు లక్షల రూపాయలు అడ్వాన్స్ సంబంధించిన సమాచారాన్ని పెట్టడం జరిగింది. సదరు నిధులు గుత్తేదారు ఖాతాలో ఉన్నాయన్నది సమాచారం సార్వంశంగా తెలుస్తుంది. తోటవలస ఎస్ ఎస్ -1 ట్రాన్స్ఫార్మర్ను రోడ్డు సమీపంలోకి మార్చాలని శంబర ఎంపీటీసీ తీళ్ల పోలి నాయుడు ,తోటవలస సర్పంచ్ బెల్లాన కృష్ణమూర్తి విద్యుత్ శాఖ అధికారులను కోరారు. ఈ ట్రాన్స్ఫార్మర్ ఎప్పుడో పూర్వం ఏర్పాటు చేయడం వల్ల రైతులు ట్రాన్స్ఫార్మర్ వద్దకు వెళ్లే ఎందుకు ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. పరిశీలించి చర్యలు చేపడతామని విద్యుత్ శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ తెలిపారు. ఈ సర్వసభ్య సమావేశంలో అన్ని శాఖల అధికారులు తమ శాఖల ద్వారా చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను సభలో సభ్యులకు వెల్లడించారు. ఈ సమావేశానికి డిప్యూటీ ఎంపీడీవో ఎన్ సూర్యనారాయణ, తహసిల్దార్ కె భరత్ కుమార్లతో అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు. ఆర్టీసీ అధికారులు సమావేశానికి హాజరు కావడం పై సభ్యులు ధ్వజమెత్తారు.

## నేడు రామభద్రపురం నుంచి పెద్దగెడ్డ నుంచి సాగునీటి విడుదల

### పెద్దగెడ్డ డీఈ శ్రీనివాసరావు

**రామభద్రపురం, ఆగస్టు 14, మేజర్ న్యూస్:** పెద్దగెడ్డ ద్వారా రామభద్రపురం మండలానికి శుక్రవారం కాలువ ద్వారా సాగునీరు విడుదల చేస్తున్నామని పెద్దగెడ్డ డీఈ శ్రీనివాసరావు తెలి పారు. గురువారం ఆయన విలేఖర్లతో మాట్లాడుతూ గత కొన్ని రోజులుగా కాలువలో పూడికతీత పనులు ముమ్మరంగా చేపట్టామని తెలిపారు. ఈ ఏడాది ఖరీఫ్ సీజన్లో రైతులకు ఇబ్బంది లేకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. అలాగే కాలువకు లీకేజీలు లేకుండా టైలెండ్ వరకు నీరు విడుదల చేస్తామని అన్నారు. దీనివలన రామభద్రపురం మం డలంలో జన్నివలస, కొట్టక్కి, తారాపురం, రామభద్రపురం గ్రామాలకు సాగునీరు అందుతుందని తెలిపారు.

## పుస్తెలతాడును తెంపుకెళ్ళిన దుండగులు

**భోగాపురం, ఆగస్టు 14, మేజర్ న్యూస్:** అప్పుడే బస్సు దిగి నడుచుకొని వెళ్తున్న మహిళపై ఓ దుండగుడు మెడలో ఉన్న పుస్తెలతాడును తీసుకెళ్లిన ఘటన చోటుచేసుకుంది. భోగాపురం మండలం ఏ రావివలస కూడలిలో జరిగిన ఈ సంఘటన ఒక్కసారిగా ఉలిక్కిపాటు కు గురిచేసింది. పోలీసులు తెలిపిన సమాచారం మేరకు విశాఖపట్నం శివాజీపాలెంకు చెందిన బూర ఆదిలక్ష్మి రామదాసు పేట వెళ్లేందుకు రావివలస కూడలి లో బస్సు దిగి నడుచుకుంటూ వెళ్తుంది. ఎదురుగా ఓ వాహనంపై వచ్చిన గుర్తుతెలియని వ్యక్తి తన మెడలో ఉన్న రెండున్నర తులాల తాడు ఉదుటన తెంచుకెళ్లిపోయాడు. ఒంటరిగా ఉన్న మహిళ కావడంతో ఏమి చేయలేక లబోదిబోమంటూ ఇంటికెళ్లిపోయింది. జరిగిన సంఘటనపై బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై పాపారావు తెలిపారు.

## పులివెందుల,ఒంటిమిట్ట ఎన్నికలు వైకాపాకు చెంప పెట్టు

### మండల టిడిపి కన్వీనర్ అక్కేన మధు



**గరుగుబిల్లి ,ఆగస్టు 14 ,మేజర్ న్యూస్:** పులివెందుల, ఒంటిమిట్ట, జిల్లా ప్రాదేశిక సభ్యుల స్థానాలకు సంబంధించి జరిగిన ఉప ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ గెలుపు వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీకి చెంప పెట్టు అని రాష్ట్ర కొప్పుల వెలమ సంక్షేమం మరియు అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ అక్కేన మధుసూదనరావు అన్నారు.మండల పరిధిలోని ఖడ్గ వలస జంక్షన్ లో గురువారం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మరియు సంతోషపురం గ్రామపంచాయతీ సర్పంచ్ అంబటి తవిటినాయుడు (రాంబాబు)తో కలిసి స్థానిక విలేకరులతో మాట్లా డారు.పులివెందుల మరియు ఒంటిమిట్టలో జరిగిన జడ్పిటిసి ఎన్నికల ఫలితాలు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులకు చెంప పెట్టు అని పేర్కొన్నారు.కుప్పంలో అప్పట్లో తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు గెలుపు ను ఆపలేకపోయారు అయితే తెలుగుదేశం పార్టీ పులివెందుల, ఒంటిమిట్ట, జడ్పిటిసి స్థానాలను గెలిచి తెలుగుదేశం పార్టీ అంటే ఏమిటో వై యస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులకి చూపించారని గుర్తు చేశారు. ఏది ఏమైనా వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇక భూస్థాపితం అవ్వ డం ఖాయమని, మళ్లీ మేము అధి కారంలోకి వచ్చి అది చేస్తాం ఇది చేస్తామని కొంతమంది వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అధికారు లను బెదిరిస్తున్నారన్నారు.అయితే రాష్ట్రంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మళ్ళీ అధికారంలోకి వస్తాదనేది భ్రమ అని ఇకనైనా ప్రజలకు మంచి చేసి, ప్రజా ఆమోదాన్ని పొందాలని ఈసందర్భంగా వైకాపా నాయకులకు మధుసూదనరావు, అంబటి రాంబా బులు హితవు పలికారు.ఈసమా వేశంలో కురుపాం వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ అంబటి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## అదనపు విధులతో కార్యదర్శులపై కుంపటి

### తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేసిన కార్యదర్శులు



**భోగాపురం, ఆగస్టు 14, మేజర్ న్యూస్:** పంచాయతీ కార్యదర్శుల పై అదనపు విధులు బనాయించి తీవ్ర ఒత్తిడికి గురి చేయడంపై కార్యదర్శులు అంతా తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ సమస్యపై భోగాపురం మండల తాసిల్దార్ రవణమ్మను కలిసి కార్యదర్శులు అంతా ఆమె ముందు సమస్యలను విన్నవించుకొని వినతి పత్రం అందజేశారు. ఐవిఆర్ఎస్ ద్వారా ఉదయం 6 గంటలకే హాజరు వేసుకొని, స్వమిత్ర సర్వే, కౌశలం, పీ-ఫోర్ సర్వే, ఈకేవైసీ అప్డేట్ చేయడం తమ పనిలో భాగమైందన్నారు. ఇవే కాకుండా మనమిత్ర, సాసా, ఇంటింటి జియో టాకింగ్, పిల్లలకు ఆధార్ నమోదు చేయడంతో పాటు యధావిధిగా పంచాయతీ కార్యదర్శి చేపట్టడం ఎంతో కీలకమన్నారు. ఇన్ని బాధ్యతలు ఒకరిపై మోపడంపై ఉద్యోగులు తీవ్ర ఒత్తిడికి గురై కొన్ని సందర్భాల్లో అనారోగ్యం పాలైన పరిస్థితులు ఉన్నాయన్న సందర్భాలను తెలియజేశారు. తక్షణమే వీటిపై ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని తాసిల్దార్ ను కోరారు. అచ్యుతరావు, మదీనా, పుష్పలత తదితర మండల కార్యదర్శులు పాల్గొన్నారు.

## పట్టణంలో హర్ ఘర్ తిరంగా ర్యాలీ



**చీపురుపల్లి ఆగస్టు 14 మేజర్ న్యూస్:** కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిన హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా గురువారం పట్టణంలోని పలు కళాశాలల విద్యార్థినీ విద్యార్థులతో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. జాతీయ జెండా ప్రాముఖ్యతను తెలియజేస్తూ భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యదర్శి రెడ్డి పావని, జిల్లా ప్రధాన కార్యదర్శి పతివాడ రాజేశ్వర అధ్వర్యంలో ర్యాలీని ప్రారంభించారు. భారతీయ జనతా పార్టీ చీపురుపల్లి నియోజకవర్గ కో కన్వీనర్ మన్నెపురి శ్రీనివాసరావు సారధ్యంలో పట్టణంలోని గాంధీ బొమ్మ సెంటర్ నుండి మూడు రోడ్ల కూడలి మీదుగా ఆంజనేయపురం వరకు ర్యాలీ నిర్వహించారు. ప్రధానంగా కులం, మతం, ప్రాంతం వంటి భేదాలు లేకుండా అందరూ భారతీయులమనే భావనను చాటిచెప్పాలని ప్రధాన సంకల్పంతో ర్యాలీ నిర్వహిస్తూ నినాదాలు చేశారు. భారీ త్రివర్ణ పతాకాన్ని ర్యాలీలో ప్రదర్శిస్తూ భారత్ మాతాకు జై అంటూ దేశభక్తిని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో చీపురుపల్లి డిఎస్పీ ఎస్ రాఘవులు, సీఐ జి శంకర్రావు, ఎస్ ఐ ఎల్ దామోదర్ రావు, జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ విసనగిరి శ్రీనివాసరావు, బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యులు త్రినాద్ రాంజీ, నాయకులు గేదెల భుజంగం విజయనగరం సోషల్ మీడియా కన్వీనర్ రామారావు, జనసేన పార్టీ నాయకులు నాయుడు, యడ్ల రమణ, చిరంజీవి, చందక బాలకృష్ణ, రామునాయుడు, గౌరీనాయుడు, చింతాడ రాజేష్, తుమ్మగంటి వంశీ భారీ సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

## చెత్త సంపద కేంద్రాన్ని పరిశీలించిన డీడీవో కిరణ్ కుమార్



**బొబ్బిలి, ఆగష్టు 14, మేజర్ న్యూస్:** బొబ్బిలి మండలం కలవరాయి గ్రా మంలో చెత్త నుండి సం పద కేంద్రాన్ని డిడిఓ కిరణ్ కుమార్, ఎంపిడిఓ పి. రవికుమార్ గురువారం ప రిశీలించారు. ఈ సం దర్భంగా ఆయన మాట్లా డుతూ చెత్త సేకరణ వేరు చేయు పద్ధతి వర్మీ కంపోస్టు చేయు విధానం అన్ని విషయాలు కూలంకషంగా తెలుపుతూ మరియు తగు సూచనలు కూడా జారీ తెలిపారు. అనంతరం మండలంలోని జగన్నాధపురం గ్రామంలో వాటర్ ట్యాంక్ తనిఖీ డిడిఓ కిరణ్ కుమార్, ఎంపిడిఓ రవికుమార్ పరిశీలించారు. వాటర్ ట్యాంక్ పరిశీలించి మూతలు సక్రమంగా పెట్టాలని మరియు ఏ విధమైన చిన్న చిన్న జంతువులు గాని పక్షులు గాని ట్యాంకులో ప్రవేశించకుండా చుట్టూ జాలి కూడా పెట్టవలెనని ట్యాంక్ క్లీనింగ్ ప్రతి 15 రోజులకు ఒకసారి మరియు ప్రతిరోజు క్లోరినేషన్ నిర్ణయించిన మోతాదులో చేయమని సూచనలు జారీ చేసి ఉన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్ పాల్గొన్నారు.

## పాల్తేరు పీఏసీఎస్ అధ్యక్షుడిగా బొంతు త్రినాథ్ నాయుడు

### అంకితభావం, నిస్వార్థ సేవతో ప్రజలకు అండగా నిలుస్తా



**బాడంగి, ఆగస్టు 14, (మేజర్ న్యూస్):** పాల్తేరు పీఏసీఎస్ అధ్యక్షులు గా మాజీ ఎంపీపీ టిడిపి సీనియర్ నాయకులు బొంతు త్రినాథ్ నాయుడు ను టిడిపి అధిష్టానం ఎంపిక చేసింది అదేవిధంగా సభ్యులుగా రేజేరు గ్రామానికి చెందిన చింతల విద్యాలత, వాడాడ కు చెందిన ఆర్మీ పల్లి శారదలను ఎంపిక చేశారు ఈ సందర్భంగా గురువారం బొంతు త్రినాథ్ సూర్య ప్రతినిధి తో మాట్లాడుతూ గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు, బొబ్బిలి నియోజకవర్గ గౌరవ నేత శ్రీ ఆర్.వి.వి.ఎస్.కే. రంగారావు (బేబీ నాయన), అలాగే మా ప్రియతమ నాయకులు గౌరవ బొబ్బిలి అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ (బుడా) చైర్మన్, మాజీ శాసనసభ్యులు శ్రీ తెంటు లక్ష్మ నాయుడు గారికి తనకు పదవి కట్టబెట్టినందుకు బొంతు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్యే మరియుబుడా ఛైర్మన్, సహాయ సహకారాలతో అధ్యక్షులు గా కోపరేటివ్ బ్యాంకు అభివృద్ధికి కృషి చేస్తానని రైతులు, ప్రజల అభ్యున్నతే లక్ష్యంగా, అంకితభావం %-% నిస్వార్థ సేవా తపనతో, పార్టీలకతీతంగా కృషి చేస్తానని బొంతు త్రినాథ్ నాయుడు స్పష్టం చేశారు

## పశు వైద్యాధికారులకు సన్మానం చేసిన ఉప ఖజానాధికారి



**బొబ్బిలి, ఆగష్టు 14: మేజర్ న్యూస్:** శ్రీ కృష్ణాష్టమి సందర్భంగా పశు వైద్యాధికారులకు ఉప ఖజానా అధికారి పీ.వీ పద్మనాభం ఆధ్వర్యంలో గురువారం ఘన సన్మానం చేశారు. గోవులకు, నోరులేని మూగజీవాలకు నిత్యం వైద్య సేవలు చేస్తూ, మారుమూల పల్లెటూర్లకు వెళ్లి సేవలు అందిస్తున్నటువంటి పశుసంవర్ధక శాఖ సిబ్బందిని ఈ సందర్భంగా అభినందించారు. గోసంపదను, ప్రకృతి వ్యవసాయాన్ని కాపాడుకుంటే భవిష్యత్తులో అందరికీ ఆరోగ్యం, ఆహారం లభ్యమవుతుందని ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అప్పలనాయుడు, డాక్టర్ విష్ణు, డాక్టర్ సురేష్, డాక్టర్ అనితను సత్కరించారు. క్లిష్ట పరిస్థితులలో, దుర్గంధ భరితమైనటువంటి వాతావరణంలో నోరులేని మూగజీవాలకు వైద్యం చేయడం అభినందనీయమని కొనియాడారు. చిత్తశుద్ధితో విధినిర్వహణ చేస్తున్న వైద్యులను ప్రశంసించారు.

## సెంచూరియన్ ఛాన్సలర్ కు 'లైఫ్ టైమ్ అచీవ్‌మెంట్ అవార్డు'



**నెల్లిమర్ల, ఆగస్టు 14, మేజర్ న్యూస్:** సెంచూరియన్ విశ్వవిద్యాలయం ఛాన్సలర్ ప్రొఫెసర్ జీఎస్ఎన్ రాజుకు ఇండియన్ సొసైటీ ఫర్ టెక్నికల్ ఎడ్యుకేషన్(ఐఎస్ టిఇ) 'లైఫ్ టైమ్ అచీవ్‌మెంట్ ఫర్ బెస్ట్ ఇంజనీరింగ్ ఎడ్యుకేటర్ అవార్డును బహూకరించింది. గురువారం సాయంత్రం మదనపల్లెలోని మదనపల్లి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ సంస్థలో జరిగిన ఓ కార్యక్రమంలో (ఐఎస్ టిఇ) అధ్యక్షుడు డాక్టర్ దేశాయ్, అనంతపురం జెఎన్టియు వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ సుదర్శన్ చేతుల మీదుగా అవార్డు, ప్రశంసాపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ జీఎస్ఎన్ రాజు ఇంజనీరింగ్ విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులు ఎప్పటికప్పుడు కొత్త టెక్నాలజీపై పరిజ్ఞానం పెంచుకోవాలన్నారు. విద్యార్థులు మూడో సంవత్సరం నుంచే ఉన్నత విద్య, ఉద్యోగం అనే రెండు ఆప్షన్లతో ముందుకెళ్లాలన్నారు. అలాగే నిరంతర విద్య, సమయపాలన వంటి లక్షణాలు ఉండాలన్నారు. పరిపాలనా విభాగంలో ఉన్నవారు కోపం, ఆవేశంలో ఎలాంటి నిర్ణయాలను తీసుకోరాదని సూచించారు.

## క్వాలిటీ ద్రవ జీవామృతంతో అధిక పంట దిగుబడి



**బాడంగి, ఆగష్టు 14, మేజర్ న్యూస్:** మండలంలోని కోడూరు, బాడంగి గ్రామాలలోని రైతులు కునుకు రామకృష్ణ, కొల్లి గోపాలు, టి. ధనలక్ష్మి పొలాల్లో దొండపాదులు, కూరగాయలు, వరి పంటలకు 100 లీటర్ల క్వాలిటీ ద్రవ జీవామృతాన్ని కవర్లో పెట్టి గురువారం ప్రకృతి వ్యవసాయ సిబ్బంది ఎల్ టు వై. సత్యానారాయణ తయారు చేసి రైతులకు అవగాహన కల్పించారు అనంతరం ఈ ద్రావణాన్ని పిచికారి చేసి పంటలకు అందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ౹ "ద్రవ జీవామృతం వినియోగం వల్ల నేల ఆరోగ్యం మెరుగుపడి, పంటల్లో వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుంది. ఈ పద్ధతిని అనుసరించడం ద్వారా అధిక దిగుబడిని సాధించవచ్చు" అని సూచించారు. ఈ కార్యక్రమంలో కోడూరు, బాడంగి గ్రామాల రైతులు ఐసీఆర్పీలు ఎం. సుభద్ర, టి. రామలక్ష్మి, ట్రైనీ ఐసీఆర్పీ టి. ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### వైద్యాధికారి డాక్టర్ అపర్ణ



**రామభద్రపురం, ఆగష్టు 14, మేజర్ న్యూస్:** ప్రస్తుతం సీజనలో గ్రామపంచాయతీలో వ్యాధులు ప్రభు లే అవకాశం ఉన్నంద వల్ల సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ప్రాథమిక వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అపర్ణ అన్నారు గురువారం విలేకరితో మాట్లాడుతూ వర్షాలు పడుతుండడంతో సీజనల్ వ్యాధులు ప్రభు లేఅవకాశం ఉన్నందువల్ల వేడి నీటిని త్రాగడం భోజనం చేసే ముందు కాళ్ళు చేతులు శు భ్రం చేసుకుని వేడి ఆహారం తీసుకోవగ్రామపంచాయతీలో పారిశుధ్యం నిర్వహించాలని త్రాగునీటి బోర్లు వద్ద శుభ్రంగా ఉంచాలని ఆశ వర్కర్లకు ఏఎన్ఎం సూచనలు చేశారు ప్రభుత్వ ఆసుపత్రులు 24 గంటలు పని చేస్తుందని సిబ్బంది అందుబాటులో ఉంటారని ప్రజలు ఆసుపత్రి యొక్క సేవలు వినియోగించుకోవాలని సూచించారు.

## కొయ్యానవారి వివాహ ఆహ్వానంకి సిరమ్మ



**విజయనగరం టౌన్ ఆగస్టు 14 మేజర్ న్యూస్:** గురువారం, రాజాం మండలంలోని బొద్దాం గ్రామంలో రాజా వీధికి చెందిన కొయ్యాన తవిటి నాయుడు, సరోజినీల ఆహ్వానం మేరకు వారి ఏకైక కుమారుడు వి శ్రీనివాసరావు వివాహ కార్యక్రమానికి ఉమ్మడి విజయనగరం జిల్లా పరిషత్ చైర్ పర్సన్, వై.యస్.ఆర్.సి.పి.జిల్లా అధ్యక్షులు మరియు భీమిలి నియోజకవర్గం సమన్వయకర్త మజ్జి శ్రీనివాస రావు (చిన్న శ్రీను) కుమార్తె చిన్న శ్రీను సోల్జర్స్ అధ్యక్షురాలు సిరమ్మ పాల్గొని వధూవరులకు నూతన వస్త్రాలను బహుకరించి వారికి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే భోగాపురం మండలంలోని గుడివాడ గ్రామానికి చెందిన (లేట్) గోక నాగరాజు ,వెంకట లక్ష్మిల ఆహ్వానం మేరకు వారి కుమార్తె అంజలి ని, విజయనగరం వి.టి.అగ్రహారం నకు చెందిన గుర్రపు సూరప్పన్న, ఇంద్రల ప్రథమ కుమారుడు గుర్రపు రవి కి జరుగు వివాహ నిశ్చితార్థం కార్యక్రమం లో కూడా పాల్గొని కాబోయే నూతన వధూవరులకు వస్త్రాలను బహూ కరించి వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం లో చిన్న శ్రీను సోల్జర్స్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## పట్టణంలో హర్ ఘర్ తిరంగా ర్యాలీ



**చీపురుపల్లి ఆగస్టు 14 మేజర్ న్యూస్:** కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిన హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా గురువారం పట్టణంలోని పలు కళాశాలల విద్యార్థినీ విద్యార్థులతో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. జాతీయ జెండా ప్రాముఖ్యతను తెలియజేస్తూ భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యదర్శి రెడ్డి పావని, జిల్లా ప్రధాన కార్యదర్శి పతివాడ రాజేశ్వర అధ్వర్యంలో ర్యాలీని ప్రారంభించారు. భారతీయ జనతా పార్టీ చీపురుపల్లి నియోజకవర్గ కో కన్వీనర్ మన్నెపురి శ్రీనివాసరావు సారధ్యంలో పట్టణంలోని గాంధీ బొమ్మ సెంటర్ నుండి మూడు రోడ్ల కూడలి మీదుగా ఆంజనేయపురం వరకు ర్యాలీ నిర్వహించారు. ప్రధానంగా కులం, మతం, ప్రాంతం వంటి భేదాలు లేకుండా అందరూ భారతీయులమనే భావనను చాటిచెప్పాలని ప్రధాన సంకల్పంతో ర్యాలీ నిర్వహిస్తూ నినాదాలు చేశారు. భారీ త్రివర్ణ పతాకాన్ని ర్యాలీలో ప్రదర్శిస్తూ భారత్ మాతాకు జై అంటూ దేశభక్తిని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో చీపురుపల్లి డిఎస్పీ ఎస్ రాఘవులు, సీఐ జి శంకర్రావు, ఎస్ ఐ ఎల్ దామోదర్ రావు, జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ విసనగిరి శ్రీనివాసరావు, బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యులు త్రినాద్ రాంజీ, నాయకులు గేదెల భుజంగం విజయనగరం సోషల్ మీడియా కన్వీనర్ రామారావు, జనసేన పార్టీ నాయకులు నాయుడు, యడ్ల రమణ, చిరంజీవి, చందక బాలకృష్ణ, రామునాయుడు, గౌరీనాయుడు, చింతాడ రాజేష్, తుమ్మగంటి వంశీ భారీ సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

## చెత్త సంపద కేంద్రాన్ని పరిశీలించిన డీడీవో కిరణ్ కుమార్



**బొబ్బిలి, ఆగస్టు 14, మేజర్ న్యూస్:** బొబ్బిలి మండలం కలవరాయి గ్రా మంలో చెత్త నుండి సం పద కేంద్రాన్ని డిడిఓ కిరణ్ కుమార్, ఎంపిడిఓ పి. రవికుమార్ గురువారం ప రిశీలించారు. ఈ సం దర్భంగా ఆయన మాట్లా డుతూ చెత్త సేకరణ వేరు చేయు పద్ధతి వర్మీ కంపోస్టు చేయు విధానం అన్ని విషయాలు కూలంకషంగా తెలుపుతూ మరియు తగు సూచనలు కూడా జారీ తెలిపారు. అనంతరం మండలంలోని జగన్నాథపురం గ్రామంలో వాటర్ ట్యాంక్ తనిఖీ డిడిఓ కిరణ్ కుమార్, ఎంపిడిఓ రవికుమార్ పరిశీలించారు. వాటర్ ట్యాంక్ పరిశీలించి మూతలు సక్రమంగా పెట్టాలని మరియు ఏ విధమైన చిన్న చిన్న జంతువులు గాని పక్షులు గాని ట్యాంకులో ప్రవేశించకుండా చుట్టూ జాలి కూడా పెట్టవలెనని ట్యాంక్ క్లీనింగ్ ప్రతి 15 రోజులకు ఒకసారి మరియు ప్రతిరోజు క్లోరినేషన్ నిర్ణయించిన మోతాదులో చేయమని సూచనలు జారీ చేసి ఉన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్ పాల్గొన్నారు.

## పాల్తేరు పీఏసీఎస్ అధ్యక్షుడిగా బొంతు త్రినాథ్ నాయుడు

### అంకితభావం, నిస్వార్థ సేవతో ప్రజలకు అండగా నిలుస్తా



**బాడంగి, ఆగస్టు 14, (మేజర్ న్యూస్):** పాల్తేరు పీఏసీఎస్ అధ్యక్షులు గా మాజీ ఎంపీపీ టిడిపి సీనియర్ నాయకులు బొంతు త్రినాథ్ నాయుడు ను టిడిపి అధిష్టానం ఎంపిక చేసింది అదేవిధంగా సభ్యులుగా రేజేరు గ్రామానికి చెందిన చింతల విద్యాలత, వాడాడ కు చెందిన ఆర్మీ పల్లి శారదలను ఎంపిక చేశారు ఈ సందర్భంగా గురువారం బొంతు త్రినాథ్ సూర్య ప్రతినిధి తో మాట్లాడుతూ గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు, బొబ్బిలి నియోజకవర్గ గౌరవ నేత శ్రీ ఆర్.వి.వి.ఎస్.కే. రంగారావు (బేబీ నాయన), అలాగే మా ప్రియతమ నాయకులు గౌరవ బొబ్బిలి అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ (బుడా) చైర్మన్, మాజీ శాసనసభ్యులు శ్రీ తెంటు లక్ష్మ నాయుడు గారికి తనకు పదవి కట్టబెట్టినందుకు బొంతు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్యే మరియుబుడా ఛైర్మన్, సహాయ సహకారాలతో అధ్యక్షులు గా కోపరేటివ్ బ్యాంకు అభివృద్ధికి కృషి చేస్తానని రైతులు, ప్రజల అభ్యున్నతే లక్ష్యంగా, అంకితభావం %-% నిస్వార్థ సేవా తపనతో, పార్టీలకతీతంగా కృషి చేస్తానని బొంతు త్రినాథ్ నాయుడు స్పష్టం చేశారు

## పశు వైద్యాధికారులకు సన్మానం చేసిన ఉప ఖజానాధికారి



**బొబ్బిలి, ఆగస్టు 14: మేజర్ న్యూస్:** శ్రీ కృష్ణాష్టమి సందర్భంగా పశు వైద్యాధికారులకు ఉప ఖజానా అధికారి పీ.వీ పద్మనాభం ఆధ్వర్యంలో గురువారం ఘన సన్మానం చేశారు. గోవులకు, నోరులేని మూగజీవాలకు నిత్యం వైద్య సేవలు చేస్తూ, మారుమూల పల్లెటూర్లకు వెళ్లి సేవలు అందిస్తున్నటువంటి పశుసంవర్ధక శాఖ సిబ్బందిని ఈ సందర్భంగా అభినందించారు. గోసంపదను, ప్రకృతి వ్యవసాయాన్ని కాపాడుకుంటే భవిష్యత్తులో అందరికీ ఆరోగ్యం, ఆహారం లభ్యమవుతుందని ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అప్పలనాయుడు, డాక్టర్ విష్ణు, డాక్టర్ సురేష్, డాక్టర్ అనితను సత్కరించారు. క్లిష్ట పరిస్థితులలో, దుర్గంధ భరితమైనటువంటి వాతావరణంలో నోరులేని మూగజీవాలకు వైద్యం చేయడం అభినందనీయమని కొనియాడారు. చిత్తశుద్ధితో విధినిర్వహణ చేస్తున్న వైద్యులను ప్రశంసించారు.

## సెంచూరియన్ ఛాన్సలర్ కు 'లైఫ్ టైమ్ అచీవ్‌మెంట్ అవార్డు'



**నెల్లిమర్ల, ఆగస్టు 14, మేజర్ న్యూస్:** సెంచూరియన్ విశ్వవిద్యాలయం ఛాన్సలర్ ప్రొఫెసర్ జిఎస్ఎన్ రాజుకు ఇండియన్ సొసైటీ ఫర్ టెక్నికల్ ఎడ్యుకేషన్(ఐఎస్ టిఇ) 'లైఫ్ టైమ్ అచీవ్‌మెంట్ ఫర్ బెస్ట్ ఇంజనీరింగ్ ఎడ్యుకేటర్ అవార్డును బహూకరించింది. గురువారం సాయంత్రం మదనపల్లెలోని మదనపల్లి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ సంస్థలో జరిగిన ఓ కార్యక్రమంలో (ఐఎస్ టిఇ) అధ్యక్షుడు డాక్టర్ దేశాయ్, అనంతపురం జెఎన్టియు వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ సుదర్శన్ చేతుల మీదుగా అవార్డు, ప్రశంసాపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ జిఎస్ఎన్ రాజు ఇంజనీరింగ్ విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులు ఎప్పటికపుడు కొత్త టెక్నాలజీపై పరిజ్ఞానం పెంచుకోవాలన్నారు. విద్యార్థులు మూడో సంవత్సరం నుంచే ఉన్నత విద్య, ఉద్యోగం అనే రెండు ఆప్షన్లతో ముందుకెళ్లాలన్నారు. అలాగే నిరంతర విద్య, సమయపాలన వంటి లక్షణాలు ఉండాలన్నారు. పరిపాలనా విభాగంలో ఉన్నవారు కోపం, ఆవేశంలో ఎలాంటి నిర్ణయాలను తీసుకోరాదని సూచించారు.

## క్వాలిటీ ద్రవ జీవామృతంతో అధిక పంట దిగుబడి



**బాడంగి, ఆగస్టు 14, మేజర్ న్యూస్:** మండలంలోని కోదూరు, బాడంగి గ్రామాలలోని రైతులు కునుకు రామకృష్ణ, కొల్లి గోపాలు, టీ. ధనలక్ష్మి పొలాల్లో దొండపాదులు, కూరగాయలు, వరి పంటలకు 100 లీటర్ల క్వాలిటీ ద్రవ జీవామృతాన్ని కవర్లో పెట్టి గురువారం ప్రకృతి వ్యవసాయ సిబ్బంది ఎల్ టు వై. సత్యానారాయణ తయారు చేసి రైతులకు అవగాహన కల్పించారు అనంతరం ఈ ద్రావణాన్ని పిచికారి చేసి పంటలకు అందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ౨ "ద్రవ జీవామృతం వినియోగం వల్ల నేల ఆరోగ్యం మెరుగుపడి, పంటల్లో వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుంది. ఈ పద్ధతిని అనుసరించడం ద్వారా అధిక దిగుబడిని సాధించవచ్చు" అని సూచించారు. ఈ కార్యక్రమంలో కోడూరు, బాడంగి గ్రామాల రైతులు ఐసీఆర్పీలు ఎం. సుభద్ర, టి. రామలక్ష్మి, ట్రైనీ ఐసీఆర్పీ టి. ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### వైద్యాధికారి డాక్టర్ అపర్ణ



**రామభద్రపురం, ఆగస్టు 14, మేజర్ న్యూస్:** ప్రస్తుతం సీజనలో గ్రామపంచాయతీలో వ్యాధులు ప్రభు లే అవకాశం ఉన్నంద వల్ల సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ప్రాథమిక వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అపర్ణ అన్నారు గురువారం విలేకరితో మాట్లాడుతూ వర్షాలు పడుతుండడంతో సీజనల్ వ్యాధులు ప్రభు లేఅవకాశం ఉన్నందువల్ల వేడి నీటిని త్రాగడం భోజనం చేసే ముందు కాళ్లు చేతులు శు భ్రం చేసుకుని వేడి ఆహారం తీసుకోవగ్రామపంచాయతీలో పారిశుధ్యం నిర్వహించాలని త్రాగునీటి బోర్లు వద్ద శుభ్రంగా ఉంచాలని ఆశ వర్కర్లకు ఏఎన్ఎం సూచనలు చేశారు ప్రభుత్వ ఆసుపత్రులు 24 గంటలు పని చేస్తుందని సిబ్బంది అందుబాటులో ఉంటారని ప్రజలు ఆసుపత్రి యొక్క సేవలు వినియోగించుకోవాలని సూచించారు.

## కొయ్యానవారి వివాహ ఆహ్వానంకి సిరమ్మ



**విజయనగరం టౌన్ ఆగస్టు 14 మేజర్ న్యూస్:** గురువారం, రాజాం మండలంలోని బొద్దాం గ్రామంలో రాజా వీధికి చెందిన కొయ్యాన తవిటి నాయుడు, సరోజినీల ఆహ్వానం మేరకు వారి ఏకైక కుమారుడు వి శ్రీనివాసరావు వివాహ కార్యక్రమానికి ఉమ్మడి విజయనగరం జిల్లా పరిషత్ చైర్ పర్సన్, వై.యస్.ఆర్.సి.పి.జిల్లా అధ్యక్షులు మరియు భీమిలి నియోజకవర్గం సమన్వయకర్త మజ్జి శ్రీనివాస రావు (చిన్న శ్రీను) కుమార్తె చిన్న శ్రీను సోల్జర్స్ అధ్యక్షురాలు సిరమ్మ పాల్గొని వధూవరులకు నూతన వస్త్రాలను బహుకరించి వారికి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే భోగాపురం మండలంలోని గుడివాడ గ్రామానికి చెందిన (లేట్) గోక నాగరాజు ,వెంకట లక్ష్మిల ఆహ్వానం మేరకు వారి కుమార్తె అంజలి ని, విజయనగరం వి.టి.అగ్రహారం నకు చెందిన గుర్రపు సూరప్పన్న, ఇంద్రల ప్రథమ కుమారుడు గుర్రపు రవి కి జరుగు వివాహ నిశ్చితార్థం కార్యక్రమం లో కూడా పాల్గొని కాబోయే నూతన వధూవరులకు వస్త్రాలను బహూ కరించి వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం లో చిన్న శ్రీను సోల్జర్స్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

యంత్రాలతో చంపావతి నది ప్రాణం తీస్తున్న

# ఇసుక తవ్వకాలు

గ్రామస్తుల ఫిర్యాదుతో తవ్వకాల స్థలానికి చేరిన వీఆర్వో

లియంత్రాలు పట్టుబడిన వీఆర్వో విడిచిపెట్టడంపై పలు ఆరోపణలు

పోలీసులు తవ్వకాల ప్రదేశానికి వెళ్లినప్పటికీ కనుమరుగైన యంత్రాలు






**పూసపాటిరేగ, ఆగస్టు 14, మేజర్ న్యూస్:** ఇటీవల కురుస్తున్న భారీ వర్షాలకు చంపావతి నది జల ప్రవాహంతో పరవాళ్ళు తొక్కుతుండగా, మరోవైపు ఇసుక బకాసురులు మాత్రం నదీ పరివాహక ప్రాంత అంచులను కూడా తవ్వేస్తూ ఇసుకను తోడేస్తుండడంతో చంపావతి నది పరివాహక ప్రాంతానికి గర్భ శోకం తప్పడం లేదు. పూసపాటిరేగ మండలంలోని కొప్పెర్ల ఆనుకొని చంపావతి నది పరివాహక ప్రాంతం విస్తరించి ఉంది. గతంలో వర్షాలు లేకపోవడంతో నీరులేని నదీ పరివాహక ప్రాంతంలో ఇసుక అక్రమ తవ్వకాలు యదేచ్ఛగా జరిగేవి. పరిసర ప్రాంతాలు చెందిన పలువురు ఇసుక బకాసురులు ఇసక తరలించేందుకు నదీ పరివాహక ప్రాంతంలో జెసిబి లతో పాటు ట్రాక్టర్ల ద్వారా ఇసుక తవ్వకాల నిర్వహించి విశాఖపట్నం పరిసర ప్రాంతాలకు వేల రూపాయల్లో అమ్మకాలను నిర్వహిస్తూ లక్షలాది రూపాయలను ఆర్జిస్తూ వస్తున్నారు. తాజాగా భారీగా వర్షాలు కురవడంతో చంపావతి నది పరివాహక ప్రాంతం జల ప్రవాహంతో ప్రవహిస్తుండడంతో ఇసుకనే వ్యాపారంగా చేసుకొని భార్య యంత్రాలతో జల ప్రవాహం పక్కనున్న భూములను కూడా విడిచిపెట్టడం లేదు. దీనితో ఆ ప్రదేశాల్లో తవ్వేయడం వల్ల సమీపంలో ఉన్న భూముల్లోకి నది పరివాహక ప్రాంత నీరు సాగు భూముల్లోకి వస్తుందేమోనని రైతులు వాపోతున్నారు. నదీ పరివాహక ప్రాంతం నుంచి ఇసుక తప్పకాలను చేపట్టేందుకు ప్రత్యేకించి మట్టి రోడ్లను వేసి మరి యంత్రాలతో ఇసుక తవ్వకాలను చేపడుతున్న అధికారి యంత్రాంగం చూసి చూడనట్లు వ్యవహరిస్తుందన్న ఆరోపణలు పలు అనుమానాలకు తావిస్తోంది. తాజాగా జెసిబి తో పాటు ట్రాక్టర్ల ద్వారా ఇసుకతాబ్యాలను చేపడుతుండగా గ్రామస్తులు వీఆర్వో కు ఫిర్యాదు చేశారు. దీనితో వీఆర్వో లీలా సుజాత తవ్వకాలు చేపట్టిన ప్రదేశానికి వెళ్లినప్పటికీ యంత్రాలను విడిచి పెట్టడంపై పలు అనుమానాలకు తావిస్తోంది. పోలీసులు కూడా ఫిర్యాదులు అందడంతో పోలీసులు తవ్వకాలు చేపట్టే ప్రదేశానికి వెళ్లినప్పటికీ తవ్వకాలు చేపట్టే యంత్రాలు లేకపోవడంతో తవ్వకాలు చేపట్టే ప్రదేశాన్ని పరిశీలించి అక్కడ నుంచి విని తిరగాల్సి వచ్చింది. వచ్చిన వాహన యంత్రాలను రెవిన్యూ అధికారి సిబ్బంది అప్పగించి ఉంటే తాము స్వాధీనం చేసుకొని ఉండేవారమని పోలీసులు చెబుతున్నారు. అయితే తవ్వకాలు చేపట్టిన వాహన యంత్రాలు మాత్రం జాతీయ రహదారి పక్కన ఉన్న ఓ పెట్రోల్ బంక్ వద్ద ప్రత్యక్షమవడం గమనార్హం. ఈ విషయమై తాసిల్దార్ ఎండి రమణను మేజర్ న్యూ సూపర్ ప్రతినిధి వివరణ కోరగా ఇసుక అక్రమ తవ్వకాలపై తన దృష్టికి రాలేదని, యంత్రాలతో తవ్వకాలు నిర్వహించినట్లు తన దృష్టికి వస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తాసిల్దార్ రమణ తెలిపారు.

# ఒక్క డయేరియా కేసు నమోదు కాకూడదు






జిల్లా ఇంచార్జ్ మంత్రి వంగలపూడి అనిత

తోటపల్లి ప్రాజెక్ట్ పై నివేదిక సమర్పించాలి: మంత్రి కొండపల్లి శ్రీనివాస్

**విజయనగరం, ఆగష్టు 14, మేజర్ న్యూస్:** ఈ ఏడాది జిల్లాలో ఒక్క డయేరియా కేసు కూడా నమోదు కాకుండా చూడాలని జిల్లా ఇంచార్జ్ మంత్రి వంగలపూడి అనిత జిల్లా యంత్రాంగాన్ని ఆదేశించారు. గ్రామల వారీగా మెడికల్ క్యాంపు లను నిర్వహించాలని, పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి పెట్టాలని మంత్రి తెలిపారు. జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్ స్పందిస్తూ వైద్య శాఖ, గ్రామీణ నీటి సరఫరా , పంచాయతి శాఖల ద్వారా పారిశుధ్యం పై ఎప్పటికప్పుడు స్పెషల్ డ్రైవ్ చేస్తున్నామని, అలాగే పైప్ లైన్ల ను ఎప్పటికప్పుడు తనిఖీలు చేయించి , డ్రైనేజి వద్ద నున్న వాటిని తొలగించి రక్షిత నీటి సరఫరా చేయడం జరుగుతోందని, ఈ చర్యలతో గత ఏడాది కంటే ఈ ఏడాది డయేరియా , డెంగు , మలేరియా కేసు లు తగ్గాయని వివరించారు. నెల్లిమర్ల ఎం.ఎల్.ఏ నాగ మాధవి స్పందించి సానిటేషన్ గతం కంటే మెరుగు పడిందని , గ్రామాల్లో సిబ్బంది తిరుగుతున్నారని తెలిపారు. కలెక్టరేట్ సమావేశ మందిరం లో ఇంచార్జ్ మంత్రి వంగలపూడి అనిత ఆధ్వర్యం లో జిల్లా సమీక్షా సమావేశం గురువారం జరిగింది. ఈ సమావేశం లో పలు శాఖల పై సమీక్ష నిర్వహించారు. ముందుగా తోటపల్లి ప్రాజెక్ట్ పై సమీక్ష లో భాగంగా %-%జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాస రావు మాట్లాడుతూ తోటపల్లి నీటిని ఆలస్యంగా విడుదల చేసినందున చివరి భూములకు సకాలం లో నీరందలేదని , ఎందుకు ఆలస్యం చేసారని ప్రశ్నించారు. రాజాం మండలం రైతులకు నీరందడానికి ఇంకా 15 రోజులు పడుతుందని , గతంలో ఇటువంటి పరిస్థితి లేదని ఆయన ప్రశ్నించారు. ఇంచార్జ్ మంత్రి అనిత స్పందిస్తూ మూడు జిల్లాలకు సంబంధించిన విషయం కావునా కలెక్టర్లతో, ప్రజా ప్రతినిధులతో , నీటి సంఘాల ప్రతినిధులతో మాట్లాడుకొని విడుదల చేయవలసినదని, నీటి విడుదలకు ముందే పక్కా ప్రణాళిక వేసుకోవాలని సూచించారు. ఎం.ఎస్.ఎం.ఈ శాఖా మంత్రి కొండపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ తోటపల్లి ద్వారా 1,30,000 ఎకరాలకు నీరందించే లక్ష్యం తో ఉన్నామని, లిఫ్ట్ ద్వారా ఎంత నీరు వెళుతోంది , మిగిలిన కుడి, ఎడమ కాల్వల ద్వారా ఎంత నీరు వెళుతోంది, పూడికల పరిస్థితి , ఎంత డబ్బు అవసరం అవుతుందనే వివరాలతో పూర్తి నివేదిక ఇవ్వాలని తెలిపారు. రెవిన్యూ, ఇరిగేషన్ జాయింట్ సర్వే చేసి రిపోర్ట్ ఇవ్వాలన్నారు. జిల్లా కలెక్టర్ స్పందిస్తూ మన్యం కలెక్టర్ తో చర్చించి , వివరంగా నివేదికను ఇవ్వడం జరుగుతుందని, అనంతరం అందరి ప్రజా ప్రతినిధులతో ఒక సమావేశం ఏర్పాటు చేస్తామని తెలిపారు. వ్యవసాయ శాఖ సమీక్ష లో భాగంగా ప్రస్తుతం ఎరువుల కొరత పెద్దగా లేదని, 5 వేల మెట్రిక్ టన్నుల ఎరువులు ఇంకనూ అవసరం ఉందని, అయితే 10 వేల మెట్రిక్ టన్నులు కావాలని లేఖ రాయడం జరిగిందని, త్వరలో జిల్లాకు వస్తుందని కలెక్టర్ తెలిపారు. ఈ లోగా ఎక్కువగా స్టాక్ ఉన్న చోట నుండి అవసరం ఉన్న చోటుకు సర్దుబాటు చేస్తున్నామని , నానో యూరియా వినియోగం పై రైతులకు అవగాహన కలిగిస్తున్నామని తెలిపారు. అలాగే డి.ఏ.పి కూడా 20 వేల మెట్రిక్ టన్నులు జిల్లాకు వచ్చిందని, మరో 1500 మెట్రిక్ టన్నుల కోసం లేఖ రాశామని తెలిపారు. సెర్ప్ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ చెరకు రైతుల్లో నమ్మకాన్ని పెంచి విస్తీర్ణాన్నిపెంచడానికి చర్యలు తీసుకోవాలన్నారు. ఐ.సి.డి.ఎస్ సమీక్ష లో భాగంగా ఇంచార్జ్ మంత్రి మాట్లాడుతూ బాల్య వివాహాల పై, మహిళల రక్షణ , పోక్సో చట్టం, శక్తి యాప్ , బాడ్ , గుడ్ టచ్ , తదితర అంశాల పై మహిళలకు, బాలలకు అవగాహన కలిగించాలన్నారు. పోలీస్ శాఖ , విద్యా శాఖ వారితో కలిసి సమావేశాలు ఏర్పాటు చేసి అవగాహనా కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించాలని మంత్రి సూచించారు. బాలికల వసతి గృహాల వద్ద సి సి కెమెరాల ను ఏర్పాటు చేయాలనీ, పాఠశాలల్లో ఈగల్ టోల్ ఫ్రీ నెంబర్ 1972 ను డిస్ప్లే చేయాలనీ తెలిపారు. విద్యా శాఖ సమీక్ష లో మాట్లాడుతూ చిన్న చిన్న మరమ్మత్తులు ఉన్న పాఠశాలలను గుర్తించి జాబితా ను ఇవ్వాలని మంత్రి అనిత తెలిపారు. జిల్లా కలెక్టర్ స్పందిస్తూ మండల ప్రత్యేకాధికారులను వసతి గృహాల తనిఖీలకు పంపించి సందర్శింఛి నివేదికనివ్వాలని అదేసిస్తానని తెలిపారు. అబ్కారి శాఖ సమీక్ష లో భాగంగా ఏ.పి.బెవేరేజేస్ నుండి దుకాణాలకు మద్యం సరఫరా చేసే రవాణా చార్జీలను గత రెండేళ్లుగా పెండింగ్ ఉన్నాయని ఫిర్యాదు అందిందని, దీని పై విచారణ జరిపి పూర్తి స్థాయి నివేదికనివ్వాలని మంత్రి అనిత ఆదేశించారు. జిల్లా ఎస్.పి వకుల్ జిందాల్ మాట్లాడుతూ జిల్లాలో శాంతి భద్రతల గురించి, గంజాయి కేసు లు, నేర సంబంధమైన కేసు లు, అవగాహనా కార్యక్రమాలు శక్తి యాప్ , పోక్సో చట్టం , ప్రమాదాల నియంత్రణ తదితర అంశాల పై పోలీస్ శాఖ చేపడుతున్న చర్యలను వివరించారు. రాష్ట్ర వ్యాప్తంగా మహిళలకు ఉచితంగా ప్రయాణించడానికి స్త్రీ శక్తి బస్సులను స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రారంభించడం జరుగుతోందని మంత్రి అనిత తెలిపారు. ముఖ్యమంత్రి విజయవాడ నుండి ఈ బస్సు లను ప్రారంభిస్తారని, తదుపరి జిల్లాలో అన్ని నియోజకవర్గాల్లో బస్సు లను ప్రారంభించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో ఇప్పటికే 5 రకాల 150 బస్సు లను 137 సర్వీస్ ల కోసం సిద్ధం చేయడం జరిగిందని తెలిపారు. బస్సు ల్లో సి సి కెమెరాలను ఏర్పాటు చేయాలనీ ఆర్.టి.సి అధికారులకు మంత్రి తెలిపారు. గంట్యాడ, రాజాం డ్వాక్రా సంఘాల వారికీ రాష్ట్ర స్థాయి లో అవార్డు రావడం పట్ల మంత్రి అభినందించారు. అలాగే వంగర కే.జి.బి.వి కి ఉత్తమ అవార్డు రావడం పట్ల కూడా అభినందించారు. అంతర్జాతీయ స్థాయి లో వెయిట్ లిఫ్టింగ్ లో రెండు బంగారు పతకాలను సాధించిన రెడ్డి భవానీ ని అభినందిస్తూ కొండకరకాం లో 97.2 చ.గజాల ఇళ్ళ స్థలం పట్టా ను వారి తల్లి గారికి మంత్రి అనిత అందజేసారు. ఈ సమావేశం లో పార్లమెంట్ సభ్యులు కలిశెట్టి అప్పల నాయుడు, ఎం.ఎల్.సి లు డా.సురేష్ బాబు, ఇందుకూరి రఘు రాజు, గాదె శ్రీనివాసులు నాయుడు, నెల్లిమర్ల శాసన సభ్యురాలు లోకం నాగ మాధవి, కాపు కార్పొరేషన్ ఛైర్పర్సన్ పి.యశస్వి , డి.ఆర్.ఓ శ్రీనివాస మూర్తి, సి.పి.ఓ బాలాజీ, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## నానో యూరియా వాడకంతోనే అధిక దిగుబడులు

**రామభద్రపురం, ఆగస్టు 14 ( మేజర్ న్యూస్):** ఈ ఖరీఫ్ సీజన్లో రైతులు నానో యూరియా ఎక్కువగా వాడకం వలన అధిక దిగుబడులు సాధించవచ్చునని మండల వ్యవసాయాధికారి అమరా శివ తెలిపారు. మండల పరిధిలోని ఆరికతోటలో పొలంబడి కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పురుగు మందుల వాడకం తగ్గిం చాలని, మిత్ర పురుగులను సంరక్షించాలని సూచించారు. వరినాట్లు వేసే సమయంలో నారు చివర్లు తుంచడం వల్ల కాండం తొలిచే పురుగులు నివారించవచ్చునని తెలిపారు. ఈ కార్య క్రమంలో ఏఈవో వెంకటరమణ, వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.



## అనకాపల్లి జిల్లాలో
# నేడు 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

### - జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్




అనకాపల్లి ప్రతినిధి, ఆగష్టు 14, మేజర్ న్యూస్: జిల్లాలో 79 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు 15వ తేది శుక్రవారం ఉదయం 9 గంటలకు ఎన్.టి.ఆర్. స్టేడియం, అనకాపల్లి నందు నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్ తెలిపారు. రాష్ట్ర హెూం వ్యవహారాలు మరియు విపత్తుల నిర్వహణ శాఖామాత్యులు వంగలపూడి అనిత జాతీయ పతాక ఆవిష్కరణ చేసి గౌరవ వందనం స్వీకరిస్తారని తెలిపారు. ముఖ్యఅతిధి పరేడ్ సమీక్ష, ముఖ్యవ్యక్తుల పరిచయ కార్యక్రమం, స్వాతంత్ర్యదినోత్సవ ప్రసంగం, సాంస్కృతిక కార్యక్రమాలు, సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలపై ప్రభుత్వ శాఖల శకటాల ప్రదర్శన, ప్రతిభా పురస్కారాల ప్రధానం కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఘనంగా నిర్వహిస్తున్న స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలు కార్యక్రమంలో ప్రజలు పాల్గొనాలని జిల్లా కలెక్టరు కోరారు.

## ఘనంగా దుర్గాదేవి అమ్మవారి విగ్రహ ప్రతిష్ట



రావికమతం, ఆగస్టు 14, మేజర్‌న్యూస్: మండలం దొండపూడి గ్రామంలో నూతనంగా నిర్మించిన దుర్గాదేవి ఆలయంలో అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠ గురువారం శాస్త్రోక్తంగా పూర్తి చేశారు. దాతలు సహకారంతో గ్రామంలో నిర్మించిన ఆలయంలో ప్రతిష్ఠించిన అమ్మవారిని చోడవరం ఎమ్మెల్యే కె ఎస్ ఎన్ రాజు, హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ బత్తుల తాతయ్య బాబు, ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవి రావు మాజీమంత్రి గుడివాడ గురునాథరావు, మాజీ ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ, ఎంపీపీ పైలరాజు తదితరులు దర్శించుకున్నారు . ఈ వేడుక కనులారా చూసేందుకు తరలివచ్చిన వేలాది మంది భక్తులకు ఉత్సవ కమిటీ భారీ స్థాయిలో అన్న ప్రసాదాలు పంపిణీ చేశారు.

## హైస్కూల్ నైట్ వాచ్మెన్ వేతన బకాయిలకు ఎమ్మెల్సీకి వినతి



రావికమతం, ఆగస్టు 14, మేజర్‌న్యూస్: హైస్కూల్లో పనిచేస్తున్న నైట్ వాచ్మెన్ లకు గడచిన ఆరు నెలలుగా వేతనాలు ఇవ్వలేదని ఎమ్మెల్సీ వెపాడ చిరంజీవి రావు దృష్టికి ఈ సంఘ జిల్లా అధ్యక్షుడు బొర్రా చంటిబాబు తీసుకెళ్లారు. ఎమ్మెల్సీ స్వగ్రామం దొండపూడిలో నిర్వహిస్తున్న దుర్గ దేవి నూతన ఆలయ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొనేందుకు ఆయన గురువారం ఇక్కడికి వచ్చారు. ఈ సందర్భంగా చంటిబాబు ఆధ్వర్యంలో వాచ్మెన్ లు ఎమ్మెల్సీ ని కలిశారు. గడచిన ఆరు నెలలుగా వేతనం లేక అర్థ ఆకలితో అలమటిస్తున్నామని చిరంజీవి రావుకు వివరించారు . దీనికి స్పందించిన ఆయన సర్వ శిక్ష స్టేట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ తో ఫోన్లో మాట్లాడి నైట్ వాచ్మెన్ ల వేతనాలు తక్షణం విడుదల చేయాలని కోరారు. తమ సమస్య పట్ల సానుకూలంగా స్పందించి రాష్ట్ర అధికారులతో మాట్లాడిన చిరంజీవి రావుకు నైట్ వాచ్మాన్ లు తెలిపారు.

## వర్క్ షాప్‌లో పాల్గొన్న గాడు వెంకటప్పడు



భీమిలి, ఆగష్టు 14, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గ్రామీణాభివృద్ధి మరియు పంచాయతీరాజ్ శిక్షణ సంస్థ వారి ఆధ్వర్యంలో విశాఖపట్నం జిల్లా పరిషత్ సమావేశ మీటింగ్ హాల్ లో నిర్వహించిన పంచాయతీ పురోగతి సూచిక వెర్షన్1.0 నుండి వెర్షన్ 2.0 కు పరివర్తన వ్యాప్తి పై ఒక రోజు వర్క్ షాప్ కార్యక్రమంలో పాల్గొన్న విశాఖపట్నం జిల్లా పరిషత్ చైర్ పర్సన్ జల్లిపల్లి శుభద్ర సిఈవో పి రమణమూర్తి మరియు విశాఖపట్నం జిల్లా పశుగణాభివృద్ధి సంఘం చైర్మన్ మరియు భీమిలి జడ్పిటిసి గాడు వెంకటప్పడు జిల్లా పంచాయతీ విస్తరణ అధికారి (డిపివో) ఎం శ్రీనివాసరావు పాల్గొని ప్రసగించారు ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారులు వివిధ మండలాల ఎంపీడీవోలు తదితరులు పాల్గొన్నారు.

## త్రాగునీరు విడుదల చేసే సిబ్బంది వేతనాలు ఆపండి
### ఎండిఓ సీతారామస్వామి



రావికమతం, ఆగస్టు 14, మేజర్‌న్యూస్: మండల మేజర్ పంచాయతీ కొత్తకోటలో త్రాగునీటి సరఫరా పై ఫిర్యాదులు అందిన యెడల నీరు విడుదల చేసే సిబ్బందికి వేతనాలు ఇవ్వద్దని ఎండిఓ ఎన్ సీతారామస్వామి ఆదేశించారు. గురువారం ఆయన కొత్తకోటలో నిర్వహిస్తున్న పారిశుధ్య పనులు పరివేక్షించారు. ఈ సందర్భంగా ఎస్సీ కాలనీకి త్రాగునీరును రోజు విడిచి రోజు సరఫరా చేస్తున్నారని పలువురు ఎండిఓ కు ఫిర్యాదు చేశారు . దీనికి స్పందించిన ఆయన త్రాగునీరు గ్రామంలో అన్ని ప్రాంతాలకు ప్రతిరోజు విడుదల చేయాలని, క్లోరినేషన్ కూడా చేయాలని తెలిపారు, రక్షిత మంచినీటి ట్యాంక్ 15 రోజులకు ఒకసారి శుభ్రం చేయాలని సూచించారు. త్రాగునీరు విడుదలకు పంచాయతీ నుంచి జీతం తీసుకున్న సిబ్బంది ఈ పనుల్లో ఏ ఒకటి చేయకపోయినా వారి జీతం నిలుపు చేయాలని ఈవో జ్యోతిస్వరెడ్డికి ఆదేశాలు జారీ చేశారు చేసేరు.

## రెండవ రోజు కొత్తకోటలో పర్యటించిన స్వచ్ఛభారత్ ప్రతినిధి



రావికమతం, అగస్టు 14, మేజర్ న్యూస్: స్వచ్ఛభారత్ ప్రతినిధి కె. రవివర్మ గురువారం మేజర్ పంచాయతీ కొత్తకోటలో పర్యటించారు. స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ్ -25 సర్వేలో భాగంగా ఆయన గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, అంగన్వాడి కేంద్రాలలో పారిశుధ్య నిర్వహణ, పరిశుభ్రత, మరుగుదొడ్ల వినియోగం పై ఆరా తీశారు, ఇంటింటికి వెళ్లి త్రాగునీటి సరఫరా, క్లోరినేషన్ చేసిన నీరు సరఫరా చేస్తున్నారా, పారిశుధ్య సిబ్బంది ప్రతిరోజు చెత్తను తరలిస్తున్నారా, మురుగు కాలవలు పూడిక తీస్తున్నారా వీధి దీపాలు వెలుగుతున్నాయా తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. చెత్త నుంచి సంపద తయారీ కేంద్రం పనితీరు తనిఖీ చేశారు. ఈ సర్వేలో సేకరించిన విషయాలను కేంద్ర ప్రభుత్వానికి నివేదిక ద్వారా పంపుతామని విలేఖ రులకు తెలిపారు . ఈ కార్యక్రమంలో ఎండిఓ ఎస్. సీతారామస్వామి సర్పంచ్ కోన లోవరాజు, ఉపసర్పంచ్ పందల దేవా ఈవో జ్యోతిశ్వర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## దేవరాపల్లిలో 100 మీటర్ల జాతీయ పతాకంతో భారీ ర్యాలీ




దేవరాపల్లి, ఆగస్టు 14, మేజర్‌న్యూస్: 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పరిష్కరించుకొని దేశవ్యాప్తంగా చేపడుతున్న "హర్ ఘర్ తిరంగా యాత్ర" లో భాగంగా దేవరాపల్లిలోని తెనుగుపూడి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బాలుర గురుకుల పాఠశాల విద్యార్థులు 100 మీటర్ల జాతీయ పతాకాన్ని ఎగురవేస్తూ భారీ ర్యాలీ నిర్వహించారు. ప్రిన్సిపాల్ ఎస్. విక్టర్ పాల్ గురువారం పాఠశాల ఆవరణలో జెండా ఊపి భారీ హర్ ఘర్ తిరంగా యాత్రను ప్రారంభించారు. 100 మీటర్ల జాతీయ జెండాతో గ్రామ పురవీధుల్లో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ విక్టర్ పాల్ మాట్లాడుతూ విద్యార్థులందరూ ఏకతాటిపై నడిచిన ఈ ర్యాలీ, దేశభక్తి జ్వాలను రగిలించిందన్నారు. మన జాతీయత, భిన్నత్వంలో ఏకత్వం, స్నేహబంధం, అలాగే ఎందరో త్యాగధనుల త్యాగస్ఫూర్తికి ప్రతీకగా నిలిచిన ఈ యాత్ర స్థానికంగా విశేష స్పందన లభించింది. పలువురు ప్రజలు జాతీయ పతాకానికి వందనం చేస్తూ, ఈ చారిత్రాత్మక క్షణాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో పిడి బి. ఉమామహేశ్వరరావు, పిఈటి జి.తరుణేశ్వరరావు, ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## కైట్స్‌లో ముందస్తు కృష్ణాష్టమి వేడుకలు



అచ్యుతాపురం, ఆగస్టు 14, మేజర్‌న్యూస్: మండలంలో కైట్స్ పాఠశాలలో ముందస్తుగా శ్రీ కృష్ణజన్మాష్టమి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు శ్రీకృష్ణుడు, గోపికల వేషధారణలతో కృష్ణాష్టమి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు చిన్ని కృష్ణుడి, గోపికల వేషాదారణలో పలువురుని ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ రెడ్డి గణేష్,చిరంజీవి ఉపాధ్యాయుల, విద్యార్థులు పాల్గొన్నారు.

# నల్లి రాజు హత్య కేసులో వీడిన మిస్టరీ

- అక్రమ సంబంధమే హత్యకు కారణం
- రహస్య ప్రియుడుతో కలిసి భర్తను చంపిన భార్య
- హత్యకు సహకరించిన మరొక వ్యక్తి
- ముగ్గురు నిందితులను అరెస్టు చేసిన పాతపట్నం పోలీసులు
- కేసును చాకచక్యంగా చేధించి, నిందితులను అరెస్టు చేసిన సీఐ,ఎస్సై,సిబ్బందిని జిల్లా ఎస్పీ కె.వి.మహేశ్వర రెడ్డి అభినందించారు
- కేసు వివరాలను వెల్లడించిన టెక్కలి సబ్ డివిజన్ డిఎస్పి డి.లక్ష్మణరావు



**పాతపట్నం, ఆగస్టు 14, మేజర్ న్యూస్:** పాతపట్నంలో సంచలనం సృష్టించిన నల్లి రాజు అనుమానాస్పద మృతి కేసును పోలీసులు చేదించారు. పాతపట్నం మొండిగళ్ళ వీధికి చెందిన నల్లి రాజును అతని భార్య నల్లి మౌనిక,ఆమె ప్రియుడు గుండు ఉదయ్, ఉదయ్ బావమరిది మల్లికార్జును లు కలిసి పథకం ప్రకారం హత్య చేసినట్టు టెక్కలి డిఎస్పి లక్ష్మణరావు గురువారం మీడియాకు వెల్లడించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం నల్లి రాజు మౌనికలకు వివాహం జరిగి 8 ఏళ్లు అవుతోంది.వీరికి ఇద్దరు మగ పిల్లలు ఉన్నారు. పాతపట్నంలోని మాదిగ వీధికి చెందిన గుండు ఉదయ్ కుమార్ తో మౌనికకు అక్రమ సంబంధం ఏర్పడిందని, ఈ సంబంధమే హత్యకు దారి తీసిందని,డిఎస్పి లక్ష్మణరావు వివరించారు.భార్యా అక్రమ సంబంధం విషయం రాజుకు తెలిసి వారిద్దరి మధ్య కొంతకాలంగా గొడవలు జరుగుతున్నాయని,అందువల్ల రాజుని చంపేసి అడ్డు తొలగించుకోవాలని, ఉదయ్ భార్యకు విడాకులు ఇవ్వాలని నిర్ణయించుకుని హతుడు రాజు భార్య మౌనిక అను ప్రియుడు గుండు ఉదయ్ హత్యకు పథకం పన్నారని వెల్లడించారు. ఇందుకోసం ఉదయ్ అతనికి వరుసకు బావమరిది అయిన అదే వీధికి చెందిన మల్లికార్జునరావు సహాయం తీసుకున్నాడని తెలిపారు. ఉదయ్ మౌనికల పథకంలో భాగంగా నిందితుడు ఉదయ్ కొత్త ఫోన్ నెంబర్తో గత రెండు నెలల కాలంగా రాజుతో ఓ అమ్మాయి చేసినట్లు వాట్సప్ లో చాటింగ్ చేశాడని,ఈ చాటింగ్ లో భాగంగా ఏకాంతంగా కలుద్దాం రమ్మని పిలిచినా రాజు వెళ్లలేదని తెలిసిందన్నారు.అలా పని అవ్వకపోయేసరికి మౌనిక ఉదయ్ లు కలిసి రాజును ఇంటిలోనే హతమార్చడానికి రంగం సిద్ధం చేసుకున్నారని వివరించారు.అందులో భాగంగా హతుడు రాజు భార్య మౌనిక నిద్ర మాత్రలు ఇచ్చి రాజు గాఢ నిద్రలోకి వెళ్ళాక అతనిని ఊపిరాడకుండా చేసి చంపాలని నిర్ణయించుకుని మొదటిరోజు నాలుగు నిద్ర మాత్రలను గుండ చేసి అన్నంలో కలిపి పెట్టగా రాజు మత్తులోకి జారుకోవడాన్ని మౌనిక గమనించిందని,వరుసగా రెండో రోజు కూడా(అంటే హత్య జరిగిన రోజు 6/8/2025)న రాత్రి మౌనిక మరో ఆరు నిద్ర మాత్రలను గుండ చేసి రాజుకు అన్నంలో కలిపి పెట్టగా రాజు తీవ్రమైన మత్తులోకి జారుకోగానే మౌనిక తన ప్రియుడు ఉదయ్ ను ఫోన్ చేసి రమ్మని పిలిచిందని డీఎస్పీ లక్ష్మణరావు తెలిపారు.ఆరోజు రాత్రి 11:30 గంటల సమయంలో ఉదయ్,మల్లికార్జునలు ఇద్దరు కలిసి మొండిగళ్ళ వీధిలో వీధిలైట్లు ఆపేసి మౌనిక ఇంట్లోకి ప్రవేశించారని వెల్లడించారు. తరువాత మౌనిక,మల్లికార్జునలు రాజు కాళ్ళు,చేతులను బలంగా పట్టుకుని ఉండగా ఉదయ్ రాజు చాతిపై కూర్చుని అతని ముఖంపై తలగడ పెట్టి రాజును ఊపిరాడకుండా చేసి చంపినట్లు తమ దర్యాప్తులో తెలిసిందన్నారు.ఆ తర్వాత ఉదయ్ రాజు తాగి పడిపోయినట్లు చేయడం కోసం రాజు బండిని ఒక మద్యం బాటిల్ ని మృతుడు రాజు యొక్క చెప్పులను తీసుకెళ్లి ఎస్పీ వీధి దిగువన పెట్టి వచ్చేసినట్లు తమ దర్యాప్తులో వెల్లడైందన్నారు.

## మృతుడి కుటుంబానికి ప్రెస్ క్లబ్ ఆర్థిక సహాయం



**టెక్కలి, ఆగస్టు 14, మేజర్న్యూస్:** మండలంలోని నీలాపురం గ్రామంలో నివాసముంటున్న జర్నలిస్ట్ ఉదయ్ కుమార్ అన్నయ్య శంకర్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన విషయం తెలుసుకొని ఏపీయూడబ్ల్యూజే ప్రెస్ క్లబ్ అధ్యక్షులు బెండి నర్సింగరావు ఆధ్వర్యంలో గురువారం ఆ కుటుంబానికి 8000 రూపాయలు ఆర్థిక సహాయాన్ని సభ్యులతో కలిసి అందజేశారు. ముందుగా ఆయన కుటుంబానికి ప్రగడ సానుభూతి తెలుపుతూ ఓదార్చి ధైర్యాన్ని కల్పించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు గుంట చంద్రశేఖర రావు, ట్రెజరర్ కె.రమేష్,జర్జాన రాంజీ, ఆర్.రఘురాం, సంజయ్, రామారావు, పి. తేజేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## అన్నదాత సుఖీభవ గ్రీవెన్స్ చివరి తేదీ ఆగస్టు 20...



**నరసన్నపేట, ఆగస్టు 14 , మేజర్న్యూస్:** మండలంలోని రైతుల నుండి అన్నదాత సుఖీభవ గ్రీవెన్స్ ల స్వీకరణ చివర తేది ఆగస్టు 20, 2025 ఉన్నందున, రైతులు ఎవరైనా అన్నదాత సుఖీభవ పిర్యాదులను 20 వ తేది లోగా గ్రామ వ్యవసాయ సహాయకుల వద్దకు వెళ్లి పిర్యాదులు తెలియపరచవలసినదిగా నరసన్నపేట మండల వ్యవసాయ అధికారి సూర్య కుమారి తెలియజేశారు. రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆమె విజ్ఞప్తి చేశారు..

## భీముని బీచ్‌లో వినూత్నంగా 'హర్ ఘర్ తిరంగా' ర్యాలీ



**భీమిలీ, ఆగస్టు 14, మేజర్న్యూస్:** 79 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా గురువారం భీముని ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు వినూత్నంగా హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. భీమిలీ బీచ్ తీరం ఒడ్డున విద్యార్థులతో భారతదేశం నమూనా చిత్రపటం ఆకృతిలో మానవహారం లో వేశారు. బీచ్ నుంచి గంటస్తంభం వరకు విద్యార్థులు ర్యాలీ చేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రధానాచార్యులు డా. పి.సురేఖ మాట్లాడుతూ.. ప్రతీ పౌరుడు దేశభక్తితో జీవిస్తూ సమాజ వికాసానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్మికులకు ఆప్ కాస్ రద్దు చేసి పర్మినెంట్ చేయాలి

### 12వ పిఆర్ సీ ప్రకారం వేతనాలు చెల్లించాలి



**పలాస, ఆగస్టు 14, మేజర్న్యూస్:** పలాస కాశీబుగ్గ మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులకు ఆప్ కాస్ రద్దు చేసి పర్మినెంట్ చేయాలని,12 వ పిఆర్ సీ ప్రకారం వేతనాలు చెల్లించాలని మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి యన్ బలరాం,సీఐటీయూ జిల్లా కార్యదర్శి యన్ గణపతి డిమాండ్ చేశారు.గురువారం స్థానిక హై స్కూల్ గ్రౌండ్ లోని మంకినమ్మ అమ్మవారి ఆలయం ఆవరణలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ పట్టణ మహాసభ సి హెచ్ మురగన్ అధ్యక్షతన జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత సమ్మె కాలంలో ప్రభుత్వం ఇచ్చిన ఒప్పందాలు అమలు చేయాలని కోరారు.వర్క్ కాంటాక్ట్ విధానం తెచ్చి కార్మికుల పొట్ట కొట్టాలని చూస్తే సహించేదిలేదని అన్నారు.గతంలో టి డి పి ప్రభుత్వం 279 జి ఓ తెచ్చి వర్క్ కాంట్రాక్టు విధానం అవలంబిస్తే పోరాటం ద్వారా వెనక్కి నెట్టామని,మరల అదే విధానం తెస్తే ప్రతిఘటన తప్పదని హెచ్చరించారు.సుప్రీం కోర్ట్ తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని కోరారు.సీఐటీయూ నాయకత్వంలో ఈ సమస్యలు పరిష్కారానికి ఐక్యంగా పోరాటలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.అనంతరం నూతన కమిటీ ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.గౌరవ అధ్యక్షులుగా సీఐటీయూ నాయకులు యన్ గణపతి,అధ్యక్షులుగా సి హెచ్ మురగన్, కార్యదర్శిగా యస్ శంకర్,కోశాధికారిగా యం రవి తో పాటు కె బాలకృష్ణ,యన్ ఢిల్లీ, అమర్ నాయక్,ప్రకాష్ ముఖి,యన్ రమేష్, జీవనబెహరా,యస్ ఈశ్వరి,యన్ త్రివేణి, యం.పుణ్యావతి లను కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో కె వెంకట్, భాస్కర్, తిరుపతి,ఈశ్వర్ రావు,గులాబీ, నాని,తదితరులు తో పాటు మున్సిపల్ కార్మికులు పాల్గొన్నారు.

## పెదపాడు, ఖాజీపాలెంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం



అచ్యుతాపురం, ఆగస్టు 14, మేజర్‌న్యూస్: వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చడమే లక్ష్యంగా ప్రభుత్వం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహిస్తుందని వ్యవసాయ శాఖ అధికారి శంకర గోవింద్ అన్నారు. పెదపాడు, ఖాజీపాలెంలో బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో అయన మాట్లాడుతూ వరుస క్రమంలో వరినాట్లు వేస్తే చీడపీడల నివారణతో పాటు అధిక దిగుబడి సాదించవచ్చన్నారు. రైతులకు పలు సూచనలిచ్చారు. వరి నాట్లు కాలిబాటల ద్వారా తూర్పు, పడమరల దిశగా నాటాలన్నారు. దీని వల్ల చీడపీడలు తాకిడి తక్కువగా ఉండటంతో పాటు ఎరువులు, పిచికారీకి అనుకూలంగా ఉంటుందన్నారు. సూర్యరశ్మి ఎక్కువగా తగిలి దుబ్బు బాగా చేస్తుంద న్నారు. వరిదుబ్బులు చివర్లు తుంచి నాటాలని సూచించారు. ఈ కార్య క్రమంలో సిబ్బంది కేబీ సూర్యనారాయణ, పీలా కోదండ సన్యాసినాయుడు, బాబూరావు, బద్ది తాతలు, సన్యాసి నాయుడు, అప్పికొండ మాణిక్యం, పీలా భీష్మ,కోటేశ్వరరావు పాల్గొన్నారు.

## తెనుగుపూడిలో స్వచ్ఛ సర్వేక్షణ



దేవరాపల్లి, ఆగస్టు 14, మేజర్‌న్యూస్: మండలంలోని తెనుగుపూడి గ్రామ పంచాయతీలో స్వచ్ఛ సర్వేక్షణ గ్రామీణ కార్యక్రమం విస్తృత పర్యవేక్షణలో చేపట్టారు. ప్రభుత్వ పాఠశాల రికార్డులు, టాయిలెట్ సౌకర్యాలు, అంగన్వాడి సెంటర్ టాయిలెట్స్‌ను పరిశీలించారు. గ్రామ ప్రజలందరూ వ్యక్తిగత మరుగుదొడ్లను వినియోగిస్తున్నారా, డ్రైనేజీ వ్యవస్థను క్రమం తప్పకుండా శుభ్రం చేస్తున్నారా, వీధుల పరిశుభ్రతను కొనసాగిస్తున్నారా అనేదానిపై ఆరాతీశారు. తడి, పొడి చెత్తను వేరు చేసి సంపద కేంద్రానికి తరలించడం, అక్కడ వర్మి కంపోస్ట్ తయారీ పరిస్థితుల్ని పరిశీలించారు. జల జీవన్ మిషన్ కింద ప్రతి ఇంటికి తాగునీటి పైపులైన్లు కల్పించారా, అంటువ్యాధుల నివారణకు తగు చర్యలు తీసుకుంటున్నారా, ఆరోగ్య సిబ్బంది అందుబాటులో ఉన్నారా అనే అంశాలపై కూడా సమీక్ష సాగింది. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో కిరణ్ వరప్రసాద్, పంచాయతీ కార్యదర్శి కామరాజు, స్వచ్ఛ భారత్ మండల కోఆర్డినేటర్ విపివి త్రినాథ్, ఎంఆర్పీడి పైడిరాజు, సచివాలయ సిబ్బంది, వెలుగు వివో ఉప్పు రమణ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయిలో స్వర్ణ పతకం సాధించిన చైతన్య




దేవరాపల్లి, ఆగస్టు 14 మేజర్‌న్యూస్: మండలంలోని వేచలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని బి.చైతన్య రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో స్వర్ణ పతకం సాధించింది. చీరాలలో జరిగిన 36వ రాష్ట్రస్థాయి జూనియర్ అథ్లెటిక్స్ పోటీల్లో చైతన్య చక్కని ప్రతిభ కనబరిచి, లాంగ్ జంప్, షాట్ పుట్, అథ్లెటిక్స్ విభాగాల్లో ప్రథమ స్థానంలో నిలిచి బంగారు పతకాలను కైవసం చేసుకుంది. ఈ విద్యార్థినికి శిక్షణ ఇచ్చిన పాఠశాల ఉపాధ్యాయులను, గ్రామస్తులు అభినందించారు.

## పిఏసిఎస్ ఛైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన దేవవరపు రాజబాబు



పాయకరావుపేట, ఆగస్టు 14, మేజర్‌న్యూస్: పాయకరావుపేట ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం( పిఏసిఎస్) చైర్మన్ గా ప్రముఖ వ్యాపారవేత్త,సీనియర్ టిడిపి నాయకుడు దేవవరపు రాజబాబు బాధ్యతలు స్వీకరించారు.అలాగే డైరెక్టర్లు గా కట్టా నూకరత్నం,కూలి నానాజీ బాధ్యతలు స్వీకరించారు.బాధ్యతలు స్వీకరించిన వారిని శాలువాలు,పూల దండలతో నాయకులు ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో టిడిపి నియోజకవర్గ కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్,జిల్లా గ్రంధాలయ సంస్థ మాజీ చైర్మన్ తోట నగేష్,టిడిపి మండల అధ్యక్షుడు చించలపు పద్దు,పట్టణ అధ్యక్షులు యాళ్ళ వరహాల బాబు,తుని నియోజకవర్గ ఎన్నికల పరిశీలకులు పెదిరెడ్డి చిట్టిబాబు,మజ్జురి నారాయణరావు,పెదిరెడ్డి శ్రీను,శ్రీ రాంపురం పిఏసిఎస్ చైర్మన్ చిక్కాల శ్రీను,బొంది కాశీ విశ్వనాథ్,దేవవరపు వెంకటరమణ,దేవవరపు రఘు,జూరెడ్డి ప్రసాద్,కట్టా శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## 50 శాతం రాయితీపై పశు దాణా పంపిణీ



దేవరాపల్లి, ఆగస్టు 14, మేజర్ న్యూస్: ప్రభుత్వం 50 శాతం రాయితీపై పశు దాణా అందజేయడం జరుగుతుందని దీనిని రైతులు సద్వినియోగం చేసుకోవాలని దేవరాపల్లి, ఎం. అలమండ, మామిడిపల్లి పశు వైద్యాధికారులు జి. గాయత్రీ దేవి, ప్రియాంక, కే హెచ్ పి మంజషారాణి అన్నారు. మండలం కేంద్రమైన దేవరాపల్లి, కొత్తపెంట, పెదనందిపల్లి, తారువ, వేచలం, కాశీపురం గ్రామాల్లో రాయితీపై పశు దాణా ను రైతులకు అందజేశారు. దేవరాపల్లి లో స్థానిక సర్పంచ్ సబ్బవరపు పెంటమ్మ చేతుల మీదుగా ఈ పశుదాణా ను రైతులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వైద్యాధికారులు మాట్లాడుతూ మండలం మొత్తంగా 50 కేజీలు బస్తా చొప్పున 134 బస్తాలు రైతులకు అందజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పశు వైద్య సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## అన్నదాత సుఖీభవ కార్యక్రమంలో రైతులు ట్రాక్టర్లతో ర్యాలీ



అచ్చుతాపురం, ఆగస్టు 14, మేజర్‌న్యూస్: అనకాపల్లి జిల్లా ..ఎలమంచిలి నియోజకవర్గంలో ంఎలమంచిలి..అన్నదాత సుఖీభవ కార్యక్రమంలో భాగంగా ట్రాక్టర్లతో ర్యాలీ నిర్వహించిన కూటమి నాయకులు. ర్యాలీలో పాల్గొన్న ..ఎలమంచిలి ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ ఏపీ రహదారుల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ ప్రగడ నాగేశ్వరరావు . మాజీ ఎమ్మెల్సీ పప్పుల చలపతిరావు..ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్కి ధన్యవాదాలు తెలుపుతూ ఆయన మాట్లాడుతూ రైతు సంబరాల్లో భాగంగా ఎలమంచిలి రూరల్ బ్రిడ్జి దగ్గర నుంచి ఎలమంచిలి టౌన్ జంక్షన్ నుంచి వరకూ నాలుగు మండలాలకు చెందిన రైతన్నలు నిర్వహించిన భారీ ట్రాక్టర్ ర్యాలీలో పెద్ద ఎత్తున పాల్గొని.ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ స్వయంగా ట్రాక్టర్ నడుపుతూ పాల్గొని వారిని ఉత్సాహపరిచారు. ఈ సందర్భంగా రైతుకు అండగా కూటమి ప్రభుత్వం ఉంటుందనే భరోసా ఇచ్చారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ యోజన కింద రూ.20 వేల పెట్టుబడి సాయం ప్రకటించడంతో రైతులు స్వచ్ఛందంగా పెద్ద ఎత్తున ర్యాలీకి తరలి రావడం ఆనందంగా ఉందన్నారు.. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు.వీర మహిళలు తదిరులు పాల్గొన్నారు..

## వంటగదిలో చిన్నితో ఉరి వేసుకొని వివాహిత మృతి



అచ్చుతాపురం, ఆగస్టు 14, మేజర్‌న్యూస్: బుధవారం రాత్రి 8:30 గంటల సమయంలో అచ్యుతాపురం లో గల ఎస్ టి బి ఎల్ లో నివాసముంటున్నటువంటి కొండల గాయత్రి భర్త శంకర్రావు వైస్ 21 సంవత్సరాలు కులం నాగవంశం నివాస స్థలం వీరఘట్టం మండలం మన్యం జిల్లా ఈమె భర్త ఎంఎస్ఎమ్ఈలో అకౌంటెంట్ గా పనిచేస్తున్నారు . వీళ్ళిద్దరికీ 2024 మార్చి నెలలో వివాహం జరిగింది నిన్న అనగా 13 8 2025 ఉదయం 9:30 గంటలకి మృతురాలు భర్త ఎంఎస్ఎమ్ఈలో డ్యూటీ నిమిత్తం వెళ్లారు తిరిగి వచ్చేసరికి చున్నీతో వంటగదిలో మృతురాలు ఉరివేసుకొని చనిపోయి ఉండటం గమనించారు వెంటనే సమాచారం పోలీసులకు అందగా దర్యాప్తు చేసి ఉన్నాము. వ్యక్తిగత కారణాల వలన ఆమె ఉరివేసుకుని చనిపోయిందని తెలియజేశారు కేసు దర్యాప్తు చేసి పూర్తి వివరాలు తెలుసుకుంటామని సర్కిల్ ఇన్స్పెక్టర్ నమ్మి గణేష్ ఓ ప్రకటన ద్వారా తెలిపారు.

## బైక్ పై వెళ్తున్న వ్యక్తి పై భారీ వృక్షం పడి వ్యక్తి మృతి





పాయకరావుపేట, ఆగస్టు 14, మేజర్‌న్యూస్: మండలంలోని రామభద్రపురం గ్రామ సమీపంలో బైక్ పై వెళ్తున్న వ్యక్తి పై భారీ వృక్షం పడి వ్యక్తి మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది.పోలీసులు అందించిన వివరాలు ప్రకారం మృతుడు తోట శ్రీనివాసరావు(33) తండ్రి పేరు మూలయ్య ఈస్ట్ గోదావరి డిస్ట్రిక్ట్, కడియం మండలం దూళ్లపేట గ్రామానికి చెందిన వ్యక్తిగా గుర్తించారు.మృతుడు డెక్కన్ కంపెనీలో పని చేస్తున్నాడు.ఉదయం బైక్ పై కంపెనీకి వెళ్తుండగా మార్గ మధ్యలో రామభద్రపురం వద్ద భారీ గన్నేరు వృక్షం శ్రీనివాసరావు వెళు న్న బైక్ పై పడింది.దీంతో శ్రీనివాసరావు అక్కడికక్కడే మృతి చెందాడు.బైక్ పై వెనకాల కూర్చున్న మరో ఉద్యోగి తృటిలో ప్రాణాపాయం నుంచి తప్పించుకున్నాడు.గత నాలుగు రోజులుగా విస్తరంగా వర్షాలు కురవడం వల్ల నేల తడిబారి భారీ వృక్షం పడిపోయింది.ప్రయాణికుల రాకపోకలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా హుటాహుటిన పడిపోయిన భారీ వృక్షాన్ని రోడ్డుకి అడ్డంగా తొలగించి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# వైకాపా ప్రభుత్వంలో విత్ హెూల్డ్ చేసిన గుత్తేదారులకు బిల్లులు చెల్లింపు

## పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష



**పలాస, ఆగష్టు 14, మేజర్‌న్యూస్:** గత వైఎస్సార్ సిపి ప్రభుత్వంలో విత్ హెూల్డ్ లో పెట్టిన గుత్తేదారులు కు కూటమి ప్రభుత్వం చొరవతో బిల్లులు చెల్లించి వారి ఎన్నో ఏళ్ల కల నెరవేర్చిందని పలాస ఎమ్మెల్యే గౌత శిరీష అన్నారు.పలాస లో గల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శుక్రవారం పంచాయతీరాజ్, ఉపాధి హామీ, హౌసింగ్ అధికారులు, గుత్తేదారులు, లబ్ధిదారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. 2018-19 సంవత్సరంలో ఉపాధి హామీ నిధులతో రోడ్లు, మినీ గోకులాలూ, హౌసింగ్, రోడ్లు పక్కన మొక్కలు నాటిన వాళ్ళకి వైకాపా ప్రభుత్వం 21 శాతం డబ్బులను విత్ హెూల్డ్ చేసిందనీ అన్నారు. అందులో రోడ్లు వేసిన 62 మందికి సుమారు 29 లక్షలు, మినీ గోకులాల కు సంబంధించి 52 మంది లబ్ధిదారులకు మూడు లక్షలు, హౌసింగ్ కు సంబంధించి 294 మంది లబ్ధిదారులకు సుమారు ఆరున్నర లక్షలు వైకాపా ప్రభుత్వం విత్ హెూల్డ్ లో పెట్టిందని అన్నారు.కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఆ లబ్ధిదారులు అందరికీ ఇప్పుడు బిల్లులు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు.మరో పది నుంచి పదిహేను రోజుల్లో వాళ్ళ బ్యాంకు ఖాతాల్లో డబ్బులు జమ కానున్నాయని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో గుత్తేదారులు పనులు చేపట్టిన బిల్లులు మంజూరు చేయకపోవడం వల్ల ఎంతోమంది గుత్తేదారులు ఆత్మహత్య చేసుకోవడం, అప్పులు పాలు కావడం వంటి సంఘటనలు మనం చూడడం జరిగిందన్నారు.కూటమి ప్రభుత్వ హయాంలో పనులు చేసిన గుత్తేదారులకు సకాలంలో బిల్లులు చెల్లించే విధంగా చర్యలు చేపడుతున్నామన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గౌతు శిరీష కు లబ్ధిదారులు,గుత్తేదారులు కృతజ్ఞతలు తెలిపారు.

## రవీంద్రభారతిలో ఘనంగా జన్మాష్టమి వేడుకలు...



**నరసన్నపేట, ఆగస్టు 14, మేజర్‌న్యూస్:** నరసన్నపేట పెద్దపేట వీధిలో గల రవీంద్ర భారతి పాఠశాలలో గురువారం శ్రీ కృష్ణాష్టమి వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు వివిధ రకాల వేషధారణలో ఆకట్టుకున్నారు. కృష్ణుడు, గోపికలు అలంకరణతో చూపరులకు ఆనందాన్ని పంచిపెట్టారు. పాఠశాల ఆవరణలో విద్యార్థులతో ఉట్టి కొట్టించారు. సాంప్రదాయబద్ధమైన వేషధారణలతో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. పాఠశాల ప్రిన్సిపల్ ధర్మాన వాసుదేవరావు శ్రీ కృష్ణాష్టమి ప్రాముఖ్యతను, శ్రీకృష్ణ అవతార విశేషాలను విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు. పిల్లలు వివిధ రకాల సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు.

## విద్యార్థులకు టై, ఐడి కార్డ్స్ వితరణ



**నరసన్నపేట, ఆగస్టు 14, మేజర్‌న్యూస్:** నరసన్నపేట మండలంలోని మండల పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాల రావుల వలస పాఠశాల విద్యార్థులు ఒకటి నుండి 8వ తరగతి వరకు విద్యార్థులు సుమారు 60 మందికి గ్రామ నివాసి గ్రామీణ వైద్యులు శిమ్మ భీమారావు స్వామి టైలు ఐడెంటిటీ కార్డులు అందించారు. పంచాయతీలోని రావుల వలస గుండివిల్లి పేట రెండు పాఠశాలలకు సుమారు 100 మంది వరకు విలువైన సామగ్రిని దాతృత్వంతో అందించారు పాఠశాల విద్యార్థుల విద్యకు ప్రైవేటు పాఠశాలలతో దీటుగా తయారవ్వాలని ఉచితంగా అందించడం జరిగింది. ఆయన సహకారానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు బమ్మిడి శ్రీరామమూర్తి ఉపాధ్యాయులు ఎం లక్ష్మీనారాయణ, టీ పద్మజ, కె. పావని, ఎం రాంబాబు, గుండువిల్లి పేట ఉపాధ్యాయులు పి. కృష్ణారావు, చింతు వాసు ధన్యవాదాలు తెలియజేశారు మాతృభూమికి సేవ చేయడం విద్యార్థులకు సహకారం అందించడం ఆశించదగ్గ పరిణామం అని రావులవలస పాఠశాల స్కూల్ కమిటీ చైర్మన్ శిమ్మ చంద్రభూషన్ ,గ్రామ సర్పంచ్ పల్లి శాంతి ,పల్లి శంకర్ నాయుడు అభినందనలు తెలియజేశారు

## ఐతమ్‌లో చేతి కళా ప్రదర్శనలు

**టెక్కలి, ఆగష్టు 14, మేజర్‌న్యూస్:** మండలంలోని ఆదిత్య ఇంజనీరింగ్



కళాశాలలో 79వ స్వాతంత్ర దినోత్సవం వేడుక సందర్భంగా శాక్ ఇన్చార్జ్ కె. సురేష్, వి గోపాల్ కృష్ణ ఆధ్వర్యంలో విద్యార్థులు తమ చేతి కళా ప్రదర్శనలు నిర్వహించారు. ఈ ప్రదర్శనలో చేతితో వేసిన బొమ్మలు, రంగులుదిద్దడం, చేతితో తయారు చేసిన అల్లిక బహుమానాలు, గోడ పత్రికలు వంటి వస్తువులు పెట్టారు. ఈ ప్రదర్శనలను డైరెక్టర్ ప్రొఫెసర్ వివి నాగేశ్వరరావు, సందర్శించి విద్యార్థులతో మాట్లాడుతూ ఇలాంటి కళలు ద్వారా విద్యార్థులలో మరింత నైపుణ్యత పెంచుకోవచ్చునని అన్నారు. ఈ సందర్శనలో ఆయనతో పాటు ప్రిన్సిపల్ డాక్టర్ ఎఎస్ శ్రీనివాసరావు, డాక్టర్ డి యుగంధర్,డీన్ స్టూడెంట్స్ ఎఫైర్స్ డాక్టర్ డి శాంతికుమార్, సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధితో భరోసా..



**నరసన్నపేట, ఆగస్టు 14, మేజర్‌న్యూస్:** పోలాకి మండలం కత్రివానిపేట క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి సారవకోట మండలం,అలుదు గ్రామానికి చెందిన లక్కోజు రామారావు కు అందజేశారు. అనారోగ్యానికి వైద్య ఖర్చులు నిమిత్తము 41,136/- (నలభై ఒక వెయ్యి నూట ముప్పై ఆరు రూపాయలు)ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరు అయ్యింది. చెక్కును అందజేసిన ఎమ్మెల్యే గురువారం అందించారు. బాధితులకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా భరోసా లభిస్తుందని ఎమ్మెల్యే అన్నారు.

## గుండెపోటుతో రైతు దుర్మరణం



**రణస్థలం, లావేరు, ఆగస్టు 14, మేజర్‌న్యూస్:** లావేరుకు చెందిన ఎచ్చెర్ల గొల్ల (50) వరి చేనుకు నీరు కడుతూ ఉండగా గుండె పోటు వచ్చి నీటి బాటలో పడిపోయి దుర్మరణం పాలయ్యాడు. లావేరుకు చెందిన ఈ రైతు ఖాళీ సమయంలో రణస్థలం హైవే పక్కన బస్ స్టాప్ దగ్గర చెప్పులు కుట్టుకుంటూ ఉండేవాడు. గురువారం లావేరులో కౌలుకు తీసుకున్న పొలానికి నీరు కడదామని వెళ్ళాడని, వ్యవసాయ బోరు రిపేర్ అవ్వగా మెకానిక్ ని పిలిపించి రిపేర్ చేయించి, మధ్యాహ్నం సుమారు 3.గం లకు పొలానికి నీరు కడుతుండగా గుండెపోటు వచ్చి వరిచేనులో పడిపోయాడనీ బంధువులు తెలిపారు. విగత జీవిగా పడి ఉన్న ఆయనను అక్కడ దగ్గరలో ఉన్నవారు లావేరు ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకొని వెళ్ళగా అప్పటికే మరణించినట్లు డాక్టర్లు నిర్ధారించారని తెలిపారు. ఇప్పటి వరకూ మా మధ్యనే ఎంతో ఆరోగ్యంగా ఉన్నాడనీ, అతని మరణం అబద్ధమైతే బాగుండునని అక్కడివారు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. ఈయనకు భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. వయస్సుతో సంబంధం లేకుండా కార్డియాక్ అరెస్టులతో ఈ మధ్య అనేక మంది అకాలమరణ పాలవుతుండడం తరచూ వింటూనే ఉన్నాం.

## జడ్పిటిసి ఎన్నికల్లో విజయం పట్ల టిడిపి నాయకులు సంబరాలు



**పాయకరావుపేట, ఆగస్టు 14, మేజర్‌న్యూస్:** పులివెందుల,ఒంటిమిట్ట జడ్పిటిసి ఎన్నికల్లో టిడిపి అభ్యర్థులు విజయం సాధించడంతో పాయకరావుపేటలో టిడిపి నాయకులు విజయోత్సవ సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా టపాసులు పేల్చి,ఒకరికొకరు స్వీట్లు తినిపించుకున్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నియోజకవర్గ కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్,టిడిపి మండల అధ్యక్షుడు చించలపు పద్దు,పట్టణ అధ్యక్షులు యాళ్ళ వరహాల బాబు,తుని నియోజకవర్గ ఎన్నికల పరిశీలకులు పెదిరెడ్డి చిట్టిబాబు,మజ్జూరి నారాయణరావు,పెదిరెడ్డి శ్రీను,శ్రీ రాంపురం పిఏసిఎస్ చైర్మన్ చిక్కాల శ్రీను,బొంది కాశీ విశ్వనాథ్,పల్లా విలియం కేరి,యూత్ అధ్యక్షుడు గొల్లపల్లి నాగు,జూరెడ్డి ప్రసాద్,కట్టా శ్రీను,చిక్కాల దొర,ఆది,చిరుకూరి పేర్రాజు తదితరులు పాల్గొన్నారు.

## కాపు సంక్షేమ సంఘం భవనం ప్రారంభోత్సవం

### సీనియర్ నాయకులు బొద్దపు శ్రీరామమూర్తి



**అచ్చుతాపురం, ఆగస్టు 14, మేజర్‌న్యూస్:** అనకాపల్లి జిల్లా ఎలమంచిలి నియోజకవర్గం మునగపాక మండలం మునగపాక లో బాల గణపతి తూర్పు కాపు సంక్షేమ సంఘం భవనం మునగపాక మండలం కాపు నాయకులు బలిరెడ్డి సూరిబాబు ఆధ్వర్యంలో ఘనంగా ప్రారంభోత్సవం జరిగిందిలి. ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాపు రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర చైర్మన్ చనమల్ల ప్రసాద్ రావు, శ్రీ కృష్ణదేవరాయ కాపు సంక్షేమ భరోసా కేంద్రాల వ్యవస్థాపకులు కర్రి వెంకటరమణ, మునగపాక మండలం సీనియర్ నాయకులు బొద్దపు శ్రీరామమూర్తి తదితరులు హాజరై ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా చనమల్ల ప్రసాద్ రావు మాట్లాడుతూ కాపు సంక్షేమం కొరకు అందరూ ఐక్యత కలిగి ఉండాలని ,కాపు రిజర్వేషన్ పోరాటానికి అందరూ సహకరించాలని ,ముఖ్యంగా మహిళలు సంఘటితం అవ్వాలని ,ఈ సంఘం అభివృద్ధి కొరకు నా సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. కాపు సంక్షేమ భరోసా కేంద్రాల వ్యవస్థాపకులు కర్రి వెంకటరమణ మాట్లాడుతూ ప్రతి గ్రామంలో ఇటువంటి భవనాలు ఏర్పాటు చేసుకొని మన ఐక్యత, అభివృద్ధి, సంక్షేమం, భద్రత, కొరకు మనకు మనమే ప్రణాళికలతో సిద్ధంగా ఉండాలని, మన కుటుంబ సభ్యుల అభివృద్ధి కొరకు శ్రీ కృష్ణదేవరాయ సంక్షేమ భరోసా కేంద్రాల వద్ద ప్రణాళికలు సిద్ధంగా ఉన్నాయని కావున అందరూ సంఘంలో జాయిన్ అవ్వాలని సంఘంలో సభ్యత్వం కలిగిన వారికి సంక్షేమ ఫలాలు అందరికీ అందుతాయని మునగపాక గ్రామంలో ఈ కాపు భవనం ఏర్పాటు చేయడం చాలా ఆనందంగా ఉందని రాబోయే రోజుల్లో కూడా ప్రతి గ్రామంలో ఇటువంటి భవనాలు ఏర్పాటు చేయాలని సంఘాలు ఎలా ఏర్పాటు చేసుకోవాలి? ఐక్యతతో ఎలా ఉండాలి? అభివృద్ధి ఎలా చెందాలి? భద్రత ఎలా పొందాలి? సంక్షేమం ఎలా పొందాలి? సంక్షేమ భరోసా కేంద్రాల ద్వారా అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో ఎలమంచిలి నియోజకవర్గం మునగపాక మండలం కాపు కుటుంబ సభ్యులు, నాయకులు డాక్టర్ ప్రతాప్ అప్పలనాయుడు నానాజీ బాబురావు నానాజీ మురళి శివాజీ అప్పారావు కొండబాబు సచ్చారావు కొండబాబు సురేష్..... తదితరులు హాజరయ్యారు.

## స్వయంగా ట్రాక్టర్ నడుపుతున్న ఎమ్మెల్యే విజయ్




**మునగపాక, ఆగస్టు 14, మేజర్‌న్యూస్:** అన్నదాత సుఖీభవ కార్యక్రమంలో భాగంగా ట్రాక్టర్లతో ర్యాలీలో పాల్గొన్న ఎలమంచిలి ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్, రాష్ట్రరహదారుల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ ప్రగడ నాగేశ్వరరావు, మాజీ ఎమ్మెల్సీ పప్పుల చలపతిరావు పాల్గొన్నారు ఈ సందర్భంగాఎమ్మెల్యే విజయ్ కుమార్ మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కి ధన్యవాదాలు తెలుపుతూ రైతు సంబరాల్లో భాగంగా ఎలమంచిలి రూరల్ బ్రిడ్జి దగ్గర నుంచి ఎలమంచిలి టౌన్ జంక్షన్ నుంచి వరకూ నాలుగు మండలాలకు చెందిన రైతన్నలు నిర్వహించిన భారీ ట్రాక్టర్ ర్యాలీలో పెద్ద ఎత్తున పాల్గొని.ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ స్వయంగా ట్రాక్టర్ నడుపుతూ పాల్గొని వారిని ఉత్సాహపరిచారు. ఈ సందర్భంగా రైతుకు అండగా కూటమి ప్రభుత్వం ఉంటుందనే భరోసా ఇచ్చారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ యోజన కింద రూ.20 వేల పెట్టుబడి సాయం ప్రకటించడంతో రైతులు స్వచ్ఛందంగా పెద్ద ఎత్తున ర్యాలీకి తరలి రావడం ఆనందంగా ఉందన్నారు.. ఈ కార్యక్రమంలో మునగపాక మండల అధ్యక్షుడుపెంటకోట విజయ్, కూటమి నాయకులు.వీర మహిళలు తదిరులు పాల్గొన్నారు.


## బ్రాండిక్స్ సబ్‌స్టేషన్‌లో మరమ్మతులు

### విద్యుత్ అంతరాయం అవకాశం



**అనకాపల్లి, ఆగస్టు 14, మేజర్ న్యూస్:** అనకాపల్లి ఆపరేషన్ డివిజన్ పరిధిలోని 220 కెవి బ్రాండిక్స్ సబ్‌స్టేషన్‌లో 100 పవర్ ట్రాన్స్ఫార్మర్-2కి సంబంధించిన ప్యానెల్స్ స్థానంలో కొత్త ప్యానెల్స్ అమర్చే పనులు జరగనున్నాయి. ఈ పనులు ఆగస్టు 18 ఉదయం 8 గంటల నుండి ఆగస్టు 20 సాయంత్రం 7 గంటల వరకు కొనసాగనున్నాయని ఎ.పి.ఈ.పి. డి.సి.యల్ అధికారులు తెలిపారు. ఈ మరమ్మతుల సమయంలో సబ్‌స్టేషన్ ఓవర్‌లోడ్ అయితే 132 కెవి మరియు 33 కెవి ఫీడర్లకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలగవచ్చని హెచ్చరించారు. అలాగే లోడును క్రమబద్ధీకరించడానికి 33 కెవి ఇండస్ట్రియల్ డెడికేటెడ్ ఫీడర్లకు విద్యుత్ సరఫరా తాత్కాలికంగా నిలిపివేయవచ్చని అధికారులు పేర్కొన్నారు.

## మూడు గ్రామాల్లో శనివారం పవర్ కట్



**రావికమతం, ఆగస్టు 14, మేజర్‌న్యూస్:** రావికమతం విద్యుత్ సబ్ స్టేషన్ మూడు గ్రామాల్లో శనివారం విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నామని నర్సీపట్నం ఈపీడీసీఎల్ ఆపరేషన్ ఈఈ అప్పారావు గురువారం తెలిపారు. కొమిర, కవ్వగుంట, మత్స్యపురం గ్రామాలలో ఉన్న విద్యుత్ లైన్ల పై వాలిపోయిన చెట్ల కొమ్మలను తొలగించేందుకు శనివారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నామని. తెలిపారు. ఈ అసౌకర్యానికి వినియోగదారులు సహకరించాలని కోరారు.

## నియోజవర్గ సమస్యలపై జగన్ మోహన్ రెడ్డికి వివరిస్తున్న నాయకులు



**అచ్చుతాపురం, ఆగస్టు 14, మేజర్‌న్యూస్:** తాడేపల్లిలో వైయస్సార్ పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి తన ఇంటి వద్ద ఎలమంచిలి నియోజకవర్గం నుండి నియోజకవర్గ ఇన్చార్జి ధర్మ శ్రీ ఆధ్వర్యంలో నాలుగు మండలాలు వైఎస్ఆర్ మండల పార్టీ అధ్యక్షులు మరియు ఎంపీపీలు కో జడ్పిటిసి మొత్తం నాయకులు అందరూ కలిసి నియోజకవర్గ సమస్యల మీద కలవడం జరిగింది బాబు షూరిటీ మోసం గ్యారంటీ అనే కార్యక్రమం నాలుగు మండలాల్లో ధర్మ శ్రీ ఆధ్వర్యంలో బ్రహ్మాండంగా జరుగుతుందని ప్రజల వైఎస్ఆర్ పార్టీకి బ్రహ్మ రథం పడుతున్నారని తెలిపారు అలాగే నియోజకవర్గంలో అచ్యుతాపురం నాయకులు జడ్పిటిసి లాలం రాంబాబు ఎంపీపీ కోన బుజ్జి జడ్పిటిసి నర్మల కుమారు మండలంలో గల సమస్యలు వివరిస్తూ రాజానపాలెం తంతడి రావిపాలెం దొప్పెర్ల దోసూరు గ్రామాల్లో బార్కుకు తీసుకున్న భూములకు సరైన ధర ఎకరానికి 60 లక్షలు ఇప్పించాలని ఇల్లు పోయిన ప్రతి ఇంటికి ఐదు సెంట్లు భూమి ఇచ్చి ఇల్లు కట్టించాలని అలాగే ఎస్సీజెడ్ ఎన్ఓబి మరియు ఇతర సమస్యల గురించి మరియు ఎలమంచిలి ఎమ్మెల్యే సుందర్ విజయ్ కుమార్ చేస్తున్న గ్రావెల్ దందాలను అరికట్టిల ప్రకృతిని కాపాడే చర్యలు చేపట్టాలని మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లడం జరిగింది దీనికి సానుకూలంగా స్పందిస్తూ త్వరలోనే ఎలమంచిలి నియోజకవర్గంలో కార్యాచరణ ప్రకటిస్తానని ఎక్స్ సీఎం జగన్మోహన్ రెడ్డి హామీ ఇవ్వడం జరిగింది.

## అనకాపల్లిలో ఘనంగా హర్ ఘర్ తిరంగ ర్యాలీ

**అనకాపల్లి ప్రతినిధి, ఆగస్టు 14, మేజర్‌న్యూస్:** ప్రభుత్వ ఆధ్వర్యంలో నగరంలో గురువారం హర్ ఘర్ తిరంగా ర్యాలీ కార్యక్రమం ఘనంగా



నిర్వహించారు. ఎన్.టి.ఆర్ గ్రౌండ్స్ నుంచి నాలుగు రోడ్ల కూడలి వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహం వరకు జాతీయ జెండాలు నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో అన కాపల్లి ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ, జాయింట్ కలెక్టర్ ఎం.జాహ్నవి, జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా , డిఆర్ఓ వై సత్యనారాయణ రావు , ఆర్డీవో షేక్ అయేషా, జెడ్పీ సీఈవో నారాయణమూర్తి, జిల్లా అధికారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, విద్యార్థులు, క్రీడాకారులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## నవజీవన చిల్డ్రన్ హోమ్‌లో ఆకస్మిక తనిఖీ



శ్రీకాకుళం, ఆగస్టు 14, మేజర్‌న్యూస్: శ్రీకూర్మంలోని నవజీవన చిల్డ్రన్ హోమ్‌లో మౌలిక సదుపాయాలు, పిల్లల పరిస్థితులపై ఆకస్మిక తనిఖీ జరిగింది. ఈ తనిఖీని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె. హరిబాబు నిర్వహించారు. పిల్లలతో ముచ్చటించిన హరిబాబు, వారికి అవసరమైన న్యాయ సలహాలను అందించారు. హోమ్‌లో ఉన్న వసతి, ఆహారం, వైద్య సేవలు, విద్యా సదుపాయాలు తదితర అంశాలపై వివరాలు సేకరించారు. సిబ్బందిని వివిధ అంశాలపై ప్రశ్నించి, లోపాలుంటే తక్షణమే సరిచేయాలని సూచించారు. అనాథ, నిరుపేద పిల్లల భద్రత, సంక్షేమం కోసం చట్టపరమైన నిబంధనలు పూర్తిగా అమలు చేయాలని ఆయన స్పష్టం చేశారు. పిల్లల మానసిక, శారీరక అభివృద్ధికి మరింత శ్రద్ధ తీసుకోవాలని, వారి భవిష్యత్తు కోసం సమాజం కూడా తోడ్పాటు అందించాలన్నారు.

## పి ఏ సి ఎఫ్ అధ్యక్షులు రైతులకు అండగా నిలవాలి



రణస్థలం, ఆగస్టు 14, మేజర్‌న్యూస్: ఇటీవల నూతనంగా జి. సిగడాం పి ఏ సి ఎస్ అధ్యక్షులుగా నియమితులైన బెవర జగన్ గురువారం రణస్థలం ఎంపీ క్యాంపు కార్యాలయంలో మండల ముఖ్యనాయకులతో ఎంపీ కలిసేట్టి అప్పలనాయుడు ను మర్యాదపూర్వకంగా కలిసారు. అనంతరం ఎంపీ నూతన పిఏసిఎస్ చైర్మన్ జగనని దుస్సాలువతో సత్కరించి,నిష్పక్షపాతంగా పనిచేస్తూ రైతులకు అండగా నిలిచి మీకు,పార్టీకి మంచి పేరు తెచ్చుకోవాలని సూచనలు ఇచ్చి శుభాకాంక్షలు తెలియజేసారు.ఈ కార్యక్రమంలో జీ. సిగడాం మండల పార్టీ అధ్యక్షులు కుమరాపు రవికుమార్ , మాజీ ఎంపీపీ బాలబొమ్మ వెంకటేశ్వరరావు,టీడీపీ సీనియర్ నాయకులు మౌళిశ్వరావు ,సర్పంచ్ సీతారామ్ , బాబ్జి,క్లస్టర్ ఇంచార్జ్ నారాయణరావు, దాసు ,జీ. సిగడం పి ఏ సి ఎస్ డైరెక్టర్ పడాల అప్పన్న తదితర టీడీపీ ముఖ్యనాయకులు పాల్గొన్నారు.

## లోక్ అదాలత్ ద్వారా వివాదాలు త్వరగా పరిష్కరించుకోండి



శ్రీకాకుళం, ఆగస్టు 14, మేజర్‌న్యూస్: ప్రజలు తమ వివాదాలను త్వరగా, తక్కువ ఖర్చుతో పరిష్కరించుకోవడానికి జాతీయ లోక్ అదాలత్ ఉత్తమ వేదిక అని జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ జునైద్ అహ్మద్ మౌలానా తెలిపారు. సెప్టెంబర్ 13న జరగబోయే లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని, ఎక్కువ కేసులు రాజీ చేయడానికి బీమా సంస్థలు, న్యాయవాదులు చురుకుగా ముందుకు రావాలని ఆయన సూచించారు. మంగళవారం జిల్లా కోర్టు భవనంలో జరిగిన సమావేశంలో బీమా సంస్థలు, న్యాయవాదులతో ఆయన సమావేశమయ్యారు. వివాదాలు త్వరగా పరిష్కరించడం ప్రజలకు మేలు చేస్తుందని, ఈ విధానం న్యాయవ్యవస్థపై భారం తగ్గించడంలో కూడా తోడ్పడుతుందని చెప్పారు. ఈ సమావేశంలో చైర్మన్ ప్లాపస్ జి. సువర్ణ రాజు, కార్యదర్శి కె. హరిబాబు, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సభ్యులు, బీమా న్యాయవాదులు, బీమా సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

# సిపిఇ కళాశాల ఆధ్వర్యంలో 80అడుగుల జాతీయ పతాక ప్రదర్శన



విశాఖపట్నం, ఆగస్టు 14, మేజర్‌న్యూస్: నగరంలోని సెంటర్ ఫర్ ప్రొఫెషనల్ ఎడ్యుకేషన్ (సిపిఇ) కామర్స్ జూనియర్ కళాశాల ఆధ్వర్యంలో 79వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా 80అడుగుల పొడవైనా జాతీయ పతాక ప్రదర్శనను ఘనంగా నిర్వహించారు.ఆర్. కె. బీచ్ రోడ్ లో గురువారం జరిగిన ఈ కార్యక్రమంలో కాలేజీ విద్యార్థినీ, విద్యార్థులు, అధ్యాపకులు ఈ జాతీయ పతాకాన్ని చేతబట్టి మన దేశభక్తిని ప్రదర్శించారు. ఈ ప్రదర్శన బీచ్ సందర్శకులను ఎంతో ఆకట్టుకుంది. భారతదేశం ఆర్థికంగా అభివృద్ధి చెందాలనే లక్ష్యంతో పలు ప్లేకార్డులను ప్రదర్శించి తమ జాతీయతను ప్రదర్శించారు.స్వదేశీ ఉత్పత్తులను కాపాడుకుందాం, దేశీ య వస్తువులను కొనండి,ఇండియన్ గా ఉండండి, స్థానికతకు మద్ద తునివ్వండి, సేవ్ ఇండియా అంటూ ప్లేకార్డులు ప్రదర్శించ డంతో పాటు విద్యార్థినీ, విద్యార్థులు, అధ్యా పకులు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. కళాశాల సీఈవో బి.ఆదినారా యణ, ప్రిన్సి పల్ బి.శ్యామల,వైస్ ప్రిన్సి పల్స్ నవ్య, పి.ఎన్.వి. ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వాకులు మాట్లాడుతూ ఎందరో మహనీయుల త్యాగఫలం మన స్వాతంత్రం అని, వారి అడుగుజాడల్లో పయనించటం మనందరి కర్తవ్యమని పేర్కొన్నారు.దేశం అన్ని విధాల అభివృద్ధి చెందిందంటే వారి చూపిన మార్గమేనని తెలిపారు.

## విద్యుత్ వినియోగదారులకు సూచన

### ఎస్ ఇ కృష్ణ మూర్తి



శ్రీకాకుళం, అగష్టు 14, మేజర్‌న్యూస్: పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ద్రోణి ప్రభావంతో 14.08.2025 నుండి 17.08.2025 వరకు జిల్లాలో విస్తారమైన వర్షాలు, ఈదురుగాలులు కురిసే అవకాశం ఉన్న నేపథ్యంలో జిల్లా లో విద్యుత్ సరఫరాలో అంతరాయాలు కలగవచ్చని ఇపిడిసిఎల్ శ్రీకాకుళం సర్కిల్ సూపరింటెండింగ్ ఇంజనీర్ నాగిరెడ్డి క్రిష్ణమూర్తి తెలిపారు. ఈ నేపథ్యంలో జిల్లా విద్యుత్ శాఖ డివిజన్ కార్యాలయాల్లో హెల్ప్ డెస్కులు ఏర్పాటు చేయబడ్డాయన్నారు. శ్రీకాకుళం డివిజన్: 9490610045, టెక్కలి డివిజన్: 8332843546, పాతపట్నం డివిజన్: 7382585630. విద్యుత్ సరఫరాలో లోపాలు, పడిపోయిన లేదా వేలాడుతున్న విద్యుత్ వైర్లు, స్తంభాలు కనిపించిన వెంటనే సంబంధిత హెల్ప్ డెస్క్‌కి సమాచారం అందించాలని ఆయన కోరారు. విద్యుత్ పునరుద్ధరణ కోసం 255 మంది సిబ్బందిని, 15 వాహనాలను, 13 క్రేన్స్ ను, అరు పోల్ డ్రిల్లింగ్ మెషీన్స్ 30పవర్ సాస్, 150 ట్రాన్స్‌ఫార్మర్స్, 500 విద్యుత్ స్తంభాలు సిద్ధం చేసినట్లు వివరించారు. అదేవిదంగా 1083 సెల్ టవర్లకు జనరేటర్లు ఏర్పాటు చేయాలని ఆదేశాలు జారీ చేశామన్నారు. తడిగా ఉన్న విద్యుత్ స్తంభాలను తాకవద్దని, వేలాడుతున్న వైర్లను పట్టుకోవద్దని, వాటి క్రింద నడవవద్దని, చెట్లపై పడిన విద్యుత్ వైర్లకు దగ్గరగా పోవద్దని ఈ సందర్భంగా ప్రజలను ఆయన అప్రమత్తం చేశారు. మరిన్ని వివరాలకు శ్రీకాకుళం సర్కిల్ హెల్ప్ డెస్క్: 9490612633, APEPDCL టోల్ ఫ్రీ: 1912 నంబర్లను సంప్రదించాలని సూచించారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి దుర్మరణం

అనందపురం, అగస్టు 14, మేజర్‌న్యూస్: ఆనందపురం మండలంలో వేముల వలస జాతీయ రహదారిపై బుధవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి దుర్మరణం చెందాడు. వేములవలస పంచాయతీ కామత్ హెరీటల్ సత్య కళ్యాణ్ అపార్ట్మెంట్లో నివాసముం టున్న మేకల సాయికుమార్ (48) ఇంటికి వెళ్లేందుకు జాతీయ రహదారి దాటుతున్న క్రమంలో ఓ బస్సు బలంగా ఢీకొంది. దీంతో మృతుడకు బలమైన గాయాలు అవ్వడంతో అంబులెన్స్ లో ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ కొన్ని గంటల వ్యవధిలోనే సాయికుమార్ మృతి చెందాడు. ఆనందపురం సిఐ.సిహెచ్ వాసు నాయుడు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## వైభవంగా అయ్యప్ప స్వామి ఆలయం 5వ వార్షికోత్సవం



సారవకోట, ఆగస్టు 14, మేజర్‌న్యూస్: సారవకోట మండలం కోత పనస గ్రామం ఉన్న కొండపై వెలసిన స్వయంభు శ్రీ అయ్యప్ప స్వామి ఆలయం 5వ వార్షిక మహోత్సవ వేడుకలు గురువారం వైభవంగా గురువులైన పురోహితులు బలియా పల్లి సుబ్బారావు ఆధ్వర్యంలో శాస్త్రవేత్తంగా వివిధ రకాల పూజా కార్యక్రమాలు నిర్వహించారు భక్తులు అనేకమంది పాల్గొన్నారు రాష్ట్ర తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ అధికార ప్రతినిధి ధర్మాన తేజ కుమార్ ఆలయం కు వచ్చి పూజల్లో పాల్గొని తనవంతుగా అభివృద్ధికి 25000 రూపాయలు విరాళాలు సమర్పించారు ఈయనతో పాటు సార్వకోట పిఏసిఎస్ చైర్మన్ సురవరపు తిరుపతిరావు పాల్గొన్నారుమధ్యాహ్నం భారీ అన్నసంతర్పణ తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు కార్యక్రమాలు ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో నిర్వహించారు.

## "యస్ పి"ని కలిసిన జిల్లా అధ్యక్షులు కలమట



కొత్తూరు, అగస్టు 14, మేజర్‌న్యూస్: జిల్లా పోలీస్ సూపరెండెంట్ మహేశ్వరరెడ్డి ని తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు కలమట వెంకట రమణ గురువారం యస్ పి కార్యాలయం లో కలసి వంశధార నిర్వాసితుల పై పెట్టిన కేసులు ఉపసంహరించు కొనేటట్లు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించాలని వినతి పత్రం అందజేశారు.హిరమండలం వంశధార రిజర్వాయర్ నిర్మాణంలో భాగంగా 2017లో నిర్వాసిత గ్రామాలు కాళీ చేసి పంపించిన సమయంలో సుమారు 1500 మంది నిర్వాసితులపై పెట్టిన కేసులను ఎత్తివేసేందుకు ప్రభుత్వానికి సిఫార్స్ చేయాలని కలమట యస్ పి ని కోరారు. ఈ విషయం పై సానుకూలంగా స్పందించారని అన్నారు.

# స్టీల్ కార్మికుల సమస్యలు తక్షణం పరిష్కరించాలి




గాజువాక ఆగస్టు 14, మేజర్‌న్యూస్: విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ లో పనిచేస్తున్న కార్మిక సమస్యలను తక్షణం పరిష్కరించాలని స్టీల్ సిఐటీయు గౌరవ అధ్యక్షులు జె అయోధ్య రామ్ డిమాండ్ చేశారు. గురువారం స్టీల్ సిఐటీయు ఆధ్వర్యంలో స్టీల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సంతకాల సేకరణ కార్యక్రమాన్ని స్టీల్ ప్రధాన పరిపాలన భవనం ఎదుట నిర్వహించారు. జె అయోధ్య రామ్ మాట్లాడుతూ స్టీల్ కార్మికులకు నేటికీ 330% బకాయి పడ్డ వేతనం తక్షణం చెల్లించాలని, పూర్తి జీతాలను చెల్లించాలని డిమాండ్ చేశారు. ప్లాంటుకు ప్యాకేజీ ఇచ్చామని దానిలో స్టీల్ కార్మికుల జీతాలు కూడా ఉన్నాయని స్టీల్ సహాయ మంత్రి ప్రకటించినప్పటికీ స్టీల్ యాజమాన్యం అత్యంత దుర్మార్గంగా కార్మికుల వేతనాలు చెల్లించాలనే ప్రధాన కర్తవ్యాన్ని నేడు విస్మరించిందని ఆయన తీవ్రంగా విమర్శించారు. బ్లాస్ట్ ఫర్నేస్ -3 ప్రారంభించి ఉత్పత్తి తీయగానే పూర్తి జీతాలు ఇస్తామని చెప్పిన యాజమాన్యం నెలలు గడుస్తున్న దానిపై దృష్టి సారించలేదన్నారు . పూర్తి జీతాలు చెల్లించక కార్మికులు ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నారని ఆయన వివరించారు. కనుక యాజమాన్యం తక్షణమే జీతాలు చెల్లించాలని అలాగే బకాయి పడ్డ వేతనాలను చెల్లించాలని డిమాండ్ చేశారు. స్టీల్ సిఐటీయు ప్రధాన కార్యదర్శి యు రామస్వామి మాట్లాడుతూ యాజమాన్యం కార్మికుల పట్ల ఏకపక్ష నిర్ణయాలను చేస్తోందని ఆయన తీవ్రంగా విమర్శించారు. లేబర్ కమిషనర్ ఎదుట ఒప్పుకున్న హెచ్‌ఆర్ఏ చెల్లించడంలో జాప్యం ఎందుకు జరుగుతోందని ఆయన ప్రశ్నించారు. ఉక్కు నగరంలో నివసిస్తున్న కార్మికుల పట్ల యాజమాన్యం నిరంకుశంగా వ్యవహరిస్తుందని కరెంటు చార్జీలు పెంచడమే దీనికి నిదర్శనమని ఆయన వివరించారు. కార్మికులకు నిలుపుదల చేసిన సౌకర్యాలను తక్షణం అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. స్టీల్ సిఐటీయు అధ్యక్షులు వైట్ దాస్ మాట్లాడుతూ స్టీల్ ప్లాంట్ లో యంత్రాల మరమ్మత్తులు సరియైన సమయంలో చేయడం లేదని ఆయన తీవ్రంగా విమర్శించారు. తద్వారా నేడు ఒప్పంద కార్మికులు ప్రమాదాల బారిన పడి తమ విలువైన ప్రాణాలను కోల్పోతున్నారని ఆయన వివరించారు. యాజమాన్యం ఇప్పటికైనా కార్మికుల ప్రాణాలకు విలువ ఇవ్వాలని దానికి అవసరమైన భద్రతా ప్రమాణాలు పాటించాలని ఆయన డిమాండ్ చేశారు.

## ప్రభుత్వ ఉద్యోగులకు ధ్రువీకరణ పత్రాలు



అరకులోయ, ఆగస్టు 14,మేజర్‌న్యూస్: ఆది కర్మ యోగి అభియాన్ పై శిక్షణ పొందిన ప్రభుత్వ ఉద్యోగులకు ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. మండలంలోని మాడగడ పంచాయతీకి చెందిన బోసుబెడలో గల గుడ్ మార్నింగ్ రిసార్ట్స్ లో వరుసగా మూడు రోజులు పాటు శిక్షణ పూర్తి చేసుకున్న ఉద్యోగులు అసిస్టెంట్ కలెక్టర్ సాహిత్ చేతుల మీదుగా ధ్రువీకరణ పత్రాలు బుధవారం అందుకున్నారు.ప్రభుత్వ అభివృద్ధి,సంక్షేమ పథకాలను సమర్ధవంతంగా అమలు చేయడం,గ్రామీణ ప్రాంతాల్లో నాయకత్వాన్ని ఏర్పాటు చేసి బలోపేతం చేయడం,ప్రభుత్వ పథకాలపై ప్రజలకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించడం తదితర వంటి వాటిపై ఉద్యోగులు శిక్షణ పొందారు.కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల అనుసంధానంతో ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన శిక్షణ తరగతులు ముగిశాయి.ఆది కర్మ యోగి అభియాన్ శిక్షణా తరగతులను కేంద్ర గిరిజన వ్యవహారాలశాఖ (పివిటిజి) ప్రాజెక్ట్ ఆఫీసర్ రిషట్ చతుర్వేది,అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ ఏ.ఎస్.దినేష్ కుమార్ ప్రారంభించారు.

## చాపరాయి జలపాతం మూత




దుంబ్రిగూడ, ఆగస్టు 14, మేజర్‌న్యూస్: బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం కారణంగా ఈనెల 14 ,15 న భారీ వర్షాలు కురవనున్న నేపథ్యంలో మండలంలో పర్యాటక కేంద్రమైన చాపరాయి జలపాతంను రెండు రోజులపాటు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మూసి వేశారు. పర్యాటకులు సందర్శించిన ఏటువంటి ప్రవేశ అనుమతులు ఉండవని జలపాతం మేనేజర్ అప్పారావు తెలిపారు.

## అమ్మవారి మూరు వారం పూజా కార్యక్రమంలో పాల్గొన్న 75వ వార్డు కార్పొరేటర్ దంపతులు



పెదగంట్యాడ, ఆగస్టు 14, మేజర్‌న్యూస్: 75వ వార్డు సీతానగరములో కొలువై ఉన్న శ్రీ ముత్యమాంబ అమ్మవారి వార్షికోత్సవం సందర్భములో 75వ వార్డు కార్పొరేటర్ శ్రీమతి పులి లక్ష్మిబాయి వెంకట రమణా రెడ్డి కుమారుడు పులి సురేష్ రెడ్డి(బాబీ) అమ్మవారికి వెండి పాదాలు బహూకరించడం జరిగింది. దానికి గాను ఆలయ కమిటీ సభ్యులు గురువారం పూజలలో పాల్గొన్న 75వ వార్డు కార్పొరేటర్ దంపతులు పులి లక్ష్మిబాయి వెంకట రమణా రెడ్డి దంపతులను దుస్సాలువాతో సత్కరించి అమ్మవారి ఆశీస్సులు వారి కుటుంబం పై ఉండాలని వేద పండితులతో ఆశీర్వచనం అందించారు. ఈ కార్యక్రమములో న్యూ పోర్ట్ ఇన్స్పెక్టర్ టి కామేశ్వర రావు, స్తానిక నాయకులు పెద్దాడ సోము నాయుడు,కడవల రమణ కమిటీ సభ్యులు సింహాద్రి, మొల్లి అప్పారావు, నాత్ర నానిబాబు, సన్యాసి రావు,శేషాద్రి, నమ్మి అప్పారావు,సి హెచ్ సన్యాసి రావు తదితరులు పాల్గొన్నారు

## సుంకరమెట్ట పి హెచ్ సి సిబ్బందిపై ఎమ్మెల్యే ఆగ్రహం



అరకులోయ, ఆగస్టు 14, మేజర్‌న్యూస్: అరకులోయ మండలం, సుంకరమెట్ట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం(పి హెచ్ సి)సిబ్బందిపై ఎమ్మెల్యే రేగం.మత్స్యలింగం ఆగ్రహం వ్యక్తం చేశారు. మండల కేంద్రానికి 15 కిలోమీటర్ల దూరంలో ఉన్న సుంకరమెట్ట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని అరకులోయ ఎమ్మెల్యే ఆకస్మికంగా గురువారం తనిఖీ చేశారు. తనిఖీ సమయంలో కొంతమంది ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది విధుల్లో లేకపోవడం పట్ల ఎమ్మెల్యే మండిపడ్డారు.సుంకరమెట్ట పి హెచ్ సి సిబ్బందిలో కొందరు విధి నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నట్లు తెలుసుకున్న ఎమ్మెల్యే అటువంటి ఉద్యోగులపై శాఖ పరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.రోగులకు అందుబాటులో ఉండాల్సిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది విధులకు డుమ్మా కొడుతుండడం సహించబోమన్నారు.సెలవు పెట్టకుండా విధులకు గైర్హాజరైన పీ హెచ్ సి ఫార్మసిస్ట్,ఇద్దరు స్టాఫ్ నర్సుల జీతభత్యాలలో ఒక రోజు కోత విధించాలని ఎమ్మెల్యే సంబంధిత అధికారులను ఆదేశించారు.భవిష్యత్తులో సిబ్బంది పద్ధతులను మార్చుకోకపోతే తీవ్ర పరిణామాలకు గురవుతారని ఆయన హెచ్చరించారు. అనంతరం సుంకరమెట్ట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం రికార్డులను ఎమ్మెల్యే పరిశీలించి రికార్డుల్లో లోపాలున్న దృష్ట్యా వాటిని సరి చేసుకోవాలని సూచించారు.

## సేవ పేరు చెప్పి ప్రజలు జీవితాలతో ఆడుకుంటున్న దివిస్ యాజమాన్యం

భీమిలి, ఆగష్టు 14, మేజర్‌న్యూస్: భీమిలి మండలంలో చిప్పడా పంచాయతీ లో ఉన్న దివిస్ పరిశ్రమ పెట్టకముందు నుంచి చుట్టూ ప్రక్కల సుమారుగా 30 గ్రామాలు ఉన్నాయి. అప్పుడు ప్రజలకు ఎటువంటి ప్రాణంతక వ్యధులు లేవు,వ్యవసాయం చేస్తూ జీవనం సాగించేవారు . అలాగే సముద్ర తీరా ప్రాంతం ఉన్న మత్యాకర్లు ఉన్న గ్రామాలలో ఉన్న మత్యకార్లు సముద్రంలో చేపలు వేటకు వెళ్లి జీవనం సాగించేవారు. అప్పుడు మత్యాకర్లు కు ఎటువంటి వలస వెళ్లే అవసరం ఉండేది కాదు. అప్పుడు ప్రజలు సంతోషంగా జీవితం సాగించేవారు.కానీ దివిస్ పరిశ్రమ ఏర్పాటు చేసిన తరువాత నుండి చుట్టూ ప్రక్కల అన్ని పంచాయతీ లలో నివసిస్తున్న ప్రజల ముఖంచిత్రం ఒక్కసారి గా మారిపోయింది. దివిస్ పరిశ్రమ వలన విడుదల అయ్యిన వ్యర్థ రాసాయణాలును నేరుగా బూగర్భం లో విడుదల చెయ్యిడం వలన నీటి కాలుష్యం ఏర్పాటు అయ్యింది. దాని వలన చుట్టూ పక్కల గ్రామాలకు త్రాగు నీరు సమస్య ఏర్పడింది.దానితో మనుషులు త్రాగు నీరు కరువైంది. మనుషులు లతో పాటు పశువుల పై కూడా దాని ప్రభావం చూపించింది. బూగర్భం లో ఉన్న జల వనరులు కూడా ఈ యొక్క కేమికల్ కంపెనీ విడుదల చేసిన ప్రాణానతక విష వాయువు వలన కంపెనీ చుట్టుపక్కల ఉన్న సుమారు ఇరవై కిలోమీటర్లు దూరంలో భూమి కాలుష్యం అయ్యింది. దీనివలన ప్రజలకు అనేక ఆరోగ్య సమస్యలు తలెత్తాయి. ఎక్కువగా దివిస్ కంపెనీ చుట్టూ ప్రక్కల ఉన్న గ్రామాలలో కిడ్నీ సమస్యలతో అనేకమంది బాధపడుతున్నారు. ఇందుకు గాను ప్రతి నెల డయాలసిస్ రోగులకు ప్రభుత్వం పింఛన్ అందిస్తున్నది.ప్రజలు ఆరోగ్యం సమస్య వలన భయందోళన చెందుతున్నారు . అలాగే చుట్టూ ప్రక్కల ఉన్న వ్యవసాయ భూమిలలో జలవానర్లు పూర్తిగా కలుస్తాం అయ్యాయి. దాని వలన వ్యవసాయం నమ్ముకున్న అనేకమంది రైతులకు ఊపాధి కోల్పోయారు.అలాగే కంపెనీ నుంచి విడుదల అయ్యిన రాశాయనిక వ్యర్థలాను పైపుల ద్వారా నేరుగా సముద్రంలో కలపడం జరుగుతుంది. అందువలన సముద్రం లో నీటి కాలుష్యం ఏర్పడి చేపలు చనిపోవడం జరుగుతుంది.అందువలన జీవనోపాధి లేకుండా పోయింది. మత్యాకర్లు గ్రామాలనుంచి వలసలు వెళ్లాలసి వచ్చింది.

## విజ్ఞాన్ విద్యానికేతన్‌లో జన్మాష్టమి వేడుకలు



నరసన్నపేట, ఆగస్టు 14, మేజర్‌న్యూస్: నరసన్నపేట పట్టణంలోని విజ్ఞాన విద్యానికేతన్ పాఠశాలలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు శ్రీకృష్ణుడు గోపికల వేషధారణలతో పలువురుని ఆకట్టుకున్నారు. పాఠశాలలో ఉట్టి ఏర్పాటు చేసి విద్యార్థులచే ఉట్టి కొట్టించే సాంప్రదాయాన్ని పరిచయం చేశారు. హిందూ సాంప్రదాయాలను ప్రతి విద్యార్థి అలవర్చుకోవాలని, సామాజిక స్పృహ, ఉమ్మడి జీవనం, ఐకమత్యభావాలు అలవాడతాయని పాఠశాల యాజమాన్య ప్రతినిధులు బాడన నారాయణరావు, కలివరపు రామకృష్ణ, ఇప్పిలి రవికుమార్, పంగ సత్యం అన్నారు. విద్యార్థులతో పాటు శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలలో పాల్గొన్నారు. విద్యార్థులు ప్రదర్శించిన నాట్యాన్ని పలువురు మెచ్చుకున్నారు.

## ఆగస్టు 15 నుంచి 'స్త్రీ శక్తి' అమలు

: మండల టీడీపీ అధ్యక్షులు కత్తి'రి వెంకటరమణ



సారవకోట, ఆగస్టు 14, మేజర్‌న్యూస్: సారవకోట మండలం క్లస్టర్ -7 పరిధిలో కిడిమి పంచాయతీ గొల్లపేట. జమాచక్రం పంచాయతీ జమచక్రం, రామచంద్రపురం గ్రామాల్లో రామకృష్ణాపురం పంచాయతీ రామకృష్ణాపురం,చరణ్దాసుపురం, కుర్మానాధపురం పంచాయతీ కుర్మానాధపురం పంచాయతీ కుర్మాదాపురం, మద్రిపాడు, బంజీరిపేట, సవరబంజారపేట, కారడశింగి జగన్నాధపురం పంచాయతీ లలో ఉదయం 6-30 నుండి స్థానిక శాసనసభ్యులు బగ్గ రమణమూర్తి సూచనలు మేరకు "సుపరిపాలలో తొలి అడుగు" కార్యక్రమాన్ని "స్వయంగా నిర్వహించిన సారవకోట మండల టిడిపి అధ్యక్షులు కత్తి'రి వెంకటరమణ. ఈ సందర్భంగా కత్తిరి మాట్లాడుతు ఆగస్టు 15 నుంచి 'స్త్రీ శక్తి' మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం.. 74 శాతం బస్సుల్లో అమలు చేయటం జరుగుతుంది ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌరులుగా ఉన్న బాలికలు, మహిళలు, ట్రాన్స్ జండర్స్ ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించబడునని(పల్లె వెలుగు, అల్ట్రా పల్లెవెలుగు, ఎక్స్ప్రెస్, మెట్రో ఎక్స్ప్రెస్, ఆర్డినరీ సిటీ బస్సులు) రాష్ట్రం మొత్తం ఆర్టీసీలో ఉన్న 11,449 బస్సుల్లోని, 8,458 బస్సుల్లో అంటే 74 శాతం బస్సుల్లో ఉచితం సౌకర్యం కల్పించబడును. ఆధార్, ఓటర్ ఐడీ, రేషన్కార్డు మొదలైన ఏదైనా ఒక గుర్తింపు కార్డు చూపించాలన్నారు. ఒక్కో మహిళకు నెలకు రూ.800 నుంచి రూ.1000 వరకు ఆదాఅవుతుందని కత్తి'రి అన్నారు. ఇప్పటికే తల్లికి వందనం, ఉచిత గ్యాస్, అన్నదాత సుఖీభవ, నగదు పెన్షన్ పంపిణీ పెంపుదల,ఉద్యోగ కల్పన ఇలా అనేక హామీలు కూటమి ప్రభుత్వదినేత నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన మాట ప్రకారం 90% హామీలు అమలు చేసిన కూటమి ఘనత దక్కిందని సారవకోట మండల టీడీపీ అధ్యక్షులు కత్తి'రి వెంకటరమణ అన్నారు.ఈ కార్యక్రమం లో టీడీపీ నాయకులు బోర తాతయ్య,రోనంకి సుధాకర్రావు, రోనంకి గణపతి, రోనంకి సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 16న సాధారణ సర్వసభ్య సమావేశం

సారవకోట, ఆగస్టు 14, మేజర్‌న్యూస్: సారవకోట మండలం సమావేశ భవనంలో ఈనెల 16 శనివారం మండల సాధారణ సర్వసభ్య సమావేశం ఎంపీపీ చిన్నాల కూర్మినాయుడు అధ్యక్షతన జరగబోవు ఈసమావేశానికి జెడ్పిటిసి ఎంపీటీసీలు సర్పంచులు మండల స్థాయి అధికారులు వీలు చూసుకుని హాజరు కాగలరని ఎంపీడీవో మోహన్ కుమార్ కోరారు అధికారులు తగిన సమావేశం తో హాజరు కాగలరని తెలియజేశారు.

## నేడు మాంసాహార దుకాణాలు బంద్.




పలాస, ఆగష్టు 14, మేజర్‌న్యూస్: భారత స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని నేడు శుక్రవారం పలాస కాశీబుగ్గ పురపాలక సంఘంలో గల అన్ని మాంసాహార దుకాణాలను మూసివేస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ నడిపేన రామారావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సచివాలయం పరిధిలో అందరు కార్యదర్శులు వారి వారి సచివాలయం పరిధిలోగల మాంసాహార దుకాణ యజమానులకు నోటీసులు జారీ చేసి శుక్రవారం మాంసాహార దుకాణాలు,చేపలు మార్కెట్ పూర్తిగా బంద్ చేయాలని తెలియజేయ వలసినదిగా ఆదేశించారు.ఇంకా ఎవరైనా శుక్రవారం మాంసాహారం అమ్మినట్లైనా వారిపై కఠిన చర్యలు తీసుకొని,సదరు షాపుల యొక్క లైసెన్సులను రద్దు పరుస్తామని కమిషనర్ రామారావు హెచ్చరించారు.

## ముందస్తు కృష్ణాష్టమి వేడుకలు



టెక్కలి, ఆగస్టు 14, మేజర్‌న్యూస్: మండలంలోని స్థానిక బ్రిలియంట్ పాఠశాలలో గురువారం ప్రిన్సిపల్ శోభారాణి ఆధ్వర్యంలో కృష్ణాష్టమి ముందస్తు వేడుకలను ఘనంగా నిర్వహించారు.చిన్నారులు కృష్ణుడు, గోపికల వేషధారణలో బుజ్జి బుజ్జి మాటలతో ఆటపాటలతో నృత్యాలు ఆకట్టుకున్నారు. చిన్ని కృష్ణులు ఉట్టి కొట్టేందుకు పోటీపడ్డారు. ఈ సందర్భంగా శోభారాణి మాట్లాడుతూ కృష్ణాష్టమి విశిష్టతను, కృష్ణుని జన్మ, బాల్యం నుంచి కంసవధ తదితర అంశాలపై వివరించారు. అలాగే మోక్షం, యోగం, జ్ఞానం, భక్తి వంటి పవిత్రమైన అంశాలతో మనకు కృష్ణ గీత ద్వారా అందించిన భగవద్గీత ఆదర్శంగా నిలిచిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆమెతోపాటు పాఠశాలలో ఉన్న ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ఆస్పత్రిలో పోలీస్ ఔట్ పోస్ట్ ప్రారంభం



టెక్కలి, ఆగస్టు 14, మేజర్‌న్యూస్: శాంతిభద్రతలు నియంత్రణలో భాగంగా శ్రీకాకుళం జిల్లా ఎస్పీ మహేశ్వరరెడ్డి ఆదేశాలతో డిఎస్పి డి. లక్ష్మణరావు పర్యవేక్షణలో గురువారం టెక్కలి ప్రభుత్వ జిల్లా ఆసుపత్రిలో పోలీస్ ఔట్ పోస్ట్ ఏర్పాటు చేశారు. ఇటీవల రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు పర్యటనలో ఆసుపత్రి సిబ్బంది భద్రత కల్పించమని కోరగా వెంటనే మంత్రి జిల్లా ఎస్పీని ఆస్పత్రిలో పోలీస్ ఔట్ పోస్ట్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా గురువారం ఆస్పత్రిలో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కొంతమంది రోగుల సహాయకులు, మద్యం సేవించి వచ్చి డ్యూటీలో ఉన్న ఆసుపత్రి సిబ్బందితో గొడవ చేస్తున్నారని తెలుసుకున్న పోలీస్ శాఖ వారు స్పందించి అవుట్ పోస్ట్ ప్రారంభించారు. ఆస్పత్రిలో ఏమైనా గొడవలు లేదా అవాంఛనీయ సంఘటనలు జరిగితే వాటిని నియంత్రించడానికి మరియు శాంతిని నెలకొల్పడానికి పోలీస్ ఔట్ పోస్ట్ ఉపయోగపడుతుందని సూపర్డెంట్ సూర్యారావు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ, ఆసుపత్రి సిబ్బంది, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## వైఎస్సార్ కమిటీ సభ్యులు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపినా మాజీ ఎమ్మెల్యే శ్రీమతి రెడ్డి శాంతి




పాతపట్నం, ఆగష్టు 14, మేజర్‌న్యూస్: స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ, వారి ఆశయాలను ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత మనందరిపై ఉందని అన్నారు. దేశ స్వాతంత్ర్యం కోసం అలుపెరగని పోరాటం చేసి, తమ జీవితాలను అంకితం చేసిన మహనీయుల సేవలను ఎప్పటికీ మరువలేమని, వారి స్ఫూర్తితో మనమంతా దేశాభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. యువతరం దేశ నిర్మాణం, సమైక్యత, పురోగతిలో క్రియాశీలకంగా పాల్గొనాలని ఆకాంక్షించారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా, మన దేశం మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, ప్రజలందరూ సుఖసంతోషాలతో జీవించాలని ఆశాభావం వ్యక్తం చేశారు. "వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి గారి పాలనలో ప్రజలకు సంక్షేమ ఫలాలు నేరుగా అందాయి. గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం నిజం కావాలంటే గ్రామాలలో ప్రజలకి ఆత్మగౌరవం, హక్కులు ఉండాలి. గాంధీజీ కలలు కన్న స్వరాజ్యం దిశగా మాజీ ముఖ్యమంత్రి శ్రీ వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి గారు పరిపాలన సాగించారని గుర్తుచేశారు. ప్రస్తుతం రాష్ట్రంలో కొనసాగుతున్న టీడీపీ కూటమి ప్రభుత్వం అరాచక పాలనకు నిన్న జరిగిన పులివెందుల జడ్పీటీసీ ఎన్నికలే ప్రత్యక్ష నిదర్శనమని తీవ్రంగా ఖండించారు. ప్రస్తుత టీడీపీ కూటమి పాలనలో ప్రజాస్వామ్య విలువలకి ఏ మాత్రం గౌరవం లభించడం లేదు. ప్రజలకి స్వేచ్ఛగా ఓటు వేసే హక్కు కూడా హరించబడుతోంది" అని ఆవేదన వ్యక్తం చేశారు. "నిన్న పులివెందులలో జరిగిన జడ్పీటీసీ ఎన్నికలలో అధికార పార్టీ కూటమి దౌర్జన్యాలకు పాల్పడింది. ఎన్నికలలో గెలవడానికి వారు అనుసరించిన అరాచక పద్ధతులు ప్రజాస్వామ్య స్ఫూర్తికే మాయని మచ్చ. అధికార దుర్వినియోగానికి ఇది పరాకాష్ఠ. ఇలాంటి చర్యలు ప్రజాస్వామ్యానికి ప్రమాదకరం" అని అన్నారు.

## సామాజిక భవనం- వాటర్ ట్యాంక్ ప్రారంభం

ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు



ఆరిలోవ, ఆగస్టు 14, మేజర్‌న్యూస్: జీవీఎంసీ, 11వ వార్డు ఆరిలోవ అప్సరా కాలనీ -2 లో ప్రజలు నీరు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఈ సమస్యపై ఎమ్మెల్యే ని సంప్రదించగా వెంటనే స్పందించి సింటెక్ ట్యాంకసుక్ ను ఏర్పాటు చేసి ప్రారంభించారు. అనంతరం అదే కాలనీలో సామాజిక భవనం ప్రారంభించారు. ఈ సామాజిక భవనాన్ని స్థానిక ప్రజల అవసరాలకు ఉపయోగించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు ఇంచార్జ్ రాగతి అచ్యుత్ రావు, వార్డు అధ్యక్షులు ముగడ రాజారావు, వార్డు కార్యదర్శి పేపర్ నాయుడు, అప్సర కాలనీ యువజన సేవా సంఘం అధ్యక్షులు బోధ లక్ష్మణరావు,పార్లమెంటరీ కార్యదర్శి లు ఎం. కృష్ణంరాజు, ఎం. అప్పారావు, జనసేన నాయకులు రామడుగు విక్రమ్, బోయి శ్రీను, కొల్లి ఎర్రాజీ రావు, పచ్చిపాల శ్రీను, ప్రకాష్ నాయుడు, మహిళ నాయకురాలు రేఖాజ్యోతి, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# ఘనంగా హర్ ఘర్ తిరంగా ర్యాలీ

## ర్యాలీలో పాల్గొన్న విశాఖ నగర డిప్యూటీ మేయర్ దల్లి గోవిందరెడ్డి.



**పెదగంట్యాడ, ఆగస్టు 14, మేజర్‌న్యూస్:** భారత జాతి ఘనతను, సమాజ స్ఫూర్తిని అద్భుతంగా ప్రతిబింబిస్తూ గాజువాక నియోజకవర్గం నడుపూరు హైస్కూల్లో నిర్వహించిన హర్ ఘర్ తిరంగా ర్యాలీలో విశాఖ నగర డిప్యూటీ మేయర్ దల్లి గోవింద రెడ్డి పాల్గొన్నారు. జాతీయ జెండాలు పట్టుకొని భారత్ మాతా కీ జై, హర్ ఘర్ తిరంగ, వందేమాతరం అంటూ నినాదాలు చేస్తూ ర్యాలీ చేపట్టారు. ర్యాలీలో భారీ ఎత్తున స్థానిక నాయకులు, యువత పాల్గొన్నారు. భారత జాతీయ పతాకాన్ని ప్రతి భారతీయుడి ఇంటిపై ఎగరవేసి దేశభక్తిని, జాతీయ సమైక్యతను చాటాలని డిప్యూటీ మేయర్ పిలుపునిచ్చారు. ప్రతి పౌరుడిలో దేశం పట్ల ప్రేమ, గౌరవం, దేశభక్తి భావనలను పెంపొందించాలన్నదే తమ లక్ష్యమన్నారు.జాతీయ జెండాతో మనకున్న సంబంధాన్ని కేవలం అధికారిక కార్యక్రమాలకు మాత్రమే పరిమితం చేయకుండా, దానిని వ్యక్తిగతమైన, హృదయ పూర్వకమైన అనుబంధంగా మార్చుకోవాలన్నారు.త్రివర్ణ పతాకాన్ని మనం ఎందుకు ఎగురవేసుకుంటున్నామో దాన్ని సాధించడానికి అంటే ఈ దేశానికి స్వాతంత్రాన్ని సాధించడానికి ఎంత మంది త్యాగధనులైన అమరవీరులు తమ ప్రాణాల్ని పణంగా పెట్టి బ్రిటిష్ వారిని ఈ దేశం నుంచి తరిమారో ఆ వీరులను ఈ గడ్డపై పుట్టిన ప్రతి బిడ్డ తెలుసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో 75 వార్డు కార్పొరేటర్ పులి లక్ష్మీబాయి, గాజువాక బిజెపి నాయకులు కేఎస్ఆర్, ముసలయ్య , శ్రీనివాస్ , కృష్ణంరాజు , నడుపూరు హైస్కూల్ హెడ్మాస్టర్, 64 వార్డ్ అధ్యక్షుడు చోడిపిల్లి ముసలయ్య , ఎన్డీఏ కూటమి సభ్యులు, స్కూల్ పిల్లలు, పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# బాబు ష్యూరిటీ మోసం గ్యారంటీ



**ఆనందపురం, ఆగస్టు 14, మేజర్‌న్యూస్:** బాబు ష్యూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమం భాగంగా గురువారం ఆనందపురం మండలం గండిగుండం గ్రామం లో నిర్వహించిన సభలో పార్టీ నేతలు కూటమి ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు గుప్పించారు. భీమిలి నియోజకవర్గం సమన్వయకర్త మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను) సభలో మాట్లాడుతూ గతేడాది "తల్లికి వందనం" పథకాన్ని ప్రభుత్వం పూర్తిగా ఎగ్గొట్టడమే కాకుండా, ఈ ఏడాది 25%-%30 లక్షల మందికి అందించలేదని ఆరోపించారు. ఎన్నికల ముందు అబద్ధాలు చెప్పి ఓట్లు గెలుచుకున్న కూటమి ప్రభుత్వం, ఇచ్చిన హామీలు నెరవేర్చే వరకు తమ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. ప్రతిపక్షంలో ఉన్నా ప్రజల తరఫున, అధికారంలో ఉన్నా ప్రజల కోసం వైఎస్సార్సీపీ ఎప్పటికీ కట్టుబడి ఉంటుందని తెలిపారు. ఎన్నికల ముందు ఎక్కడి నుంచైనా ఎక్కడికైనా ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తామని చెప్పిన చంద్రబాబు, ఇప్పుడు మాత్రం సవాలక్ష షరతులతో కేవలం 5 రకాల బస్సులకే పరిమితం చేయడం మోసమేనని విమర్శించారు. దీని వల్ల విశాఖ నుంచి తిరుపతి వెళ్లడానికి వారం రోజులు, అన్నవరం వెళ్లడానికి మూడు రోజులు పడుతుంది.

# అరిలోవలో ఉచిత వైద్య శిబిరాన్ని విజయవంతం చేయండి

## డాక్టర్. ఆర్ ఎస్ నాయుడు



**అరిలోవ, ఆగస్టు14, మేజర్‌న్యూస్:** జీవీఎంసీ, 13వ వార్డులో గల అరిలోవ దుర్గ బజార్ వద్ద ఉన్న నాయుడు పోలిక్ క్లినిక్ డాక్టర్. ఆర్ఎస్ నాయుడు ఆధ్వర్యంలో ఈనెల 16 న తన తండ్రి కీర్తిశేషులు రాపేటి సన్యాసి నాయుడు జ్ఞాపకార్థం ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ ఆర్ఎస్ నాయుడు మాట్లాడుతూ ప్రతి ఏడాది ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నామని, అదేవిధంగా శనివారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు ప్రఖ్యాతిగాంచిన ప్రముఖ వైద్యులచే రోగులకు వైద్య పరీక్షలు నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అరిలోవ సీఐ హెచ్ మల్లేశ్వరరావు, ప్రభుత్వ వైద్య నిపుణురాలు డాక్టర్ . అనిత పాల్గొంటున్నట్లు తెలిపారు. ముందుగా సంప్రదించాలనుకునేవారు సెల్ నెంబర్ 9032632207 సంప్రదించవలసినదిగా కోరారు.

# పాండ్రంగి గ్రామానికి రాకపోకలు నిషేధం

**పద్మనాభం, ఆగస్టు 14, మేజర్‌న్యూస్:** మండలంలోని పాండ్రంగి గ్రామంలో గోస్తని నది కాజ్ వే పై తుఫాను కారణంగా వర్షపనీరు ప్రమాదకరంగా ప్రవహిస్తున్నందున ప్రయాణికులు ఎవరు ఏ విధమైన రాకపోకలు చేయవద్దని పద్మనాభం మండల తహశీల్దార్ కాకర ఆనందరావు గురువారం హెచ్చరికలు జారీ చేశారు.జిల్లా అధికారుల ఆదేశాల మేరకు ఈ హెచ్చరికలు జారీ చేసినట్టు ఆయన తెలిపారు.జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పాండ్రంగి గోస్తనీ నది తీర ప్రాంతాన్ని క్షేత్రస్థాయిలో స్థానిక ట్రైనీ ఎస్సై గణేష్ ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది తో తహసిల్దార్ పర్యవేక్షించారు. పద్మనాభం గోస్తనీ నది తీర ప్రాంతం అరకు ఏజెన్సీలో మొదలై ఉన్నందున,ఆయా ఎగువ ప్రాంతంలో తుఫాను ప్రభావంతో భారీ వర్షాలు కారణంగా కుండపోత వర్షం కురుస్తున్నందున వరద పోటుఎత్తడంతో పాండ్రంగి గ్రామ గోస్తనీ కాజ్ వే పై నీరు ప్రమాదకంగా ప్రవహిస్తున్నందున ఎటువంటి రాకపోకలు చేయవద్దని తహసిల్దార్ ఆనందరావు హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేశారు. తుఫాను హెచ్చరికలు కారణంగా ఈ చర్యలు తీసుకున్నట్టు ఆయన తెలిపారు.




# అనంతపద్మనాభ స్వామివారికి ఇన్వేటర్ బహుకరణ



**పద్మనాభం, ఆగస్టు 14, మేజర్‌న్యూస్:** శ్రీ అనంత పద్మనాభ స్వామి కొండపై కొలువైయున్న శ్రీ అనంత పద్మనాభ స్వామి వారికి అమరాన్ బ్యాటరీ డిస్ట్రిబ్యూటర్ శ్రీ సిరి చందన ఎంటర్ప్రైజెస్ అధినేత హైదరాబాద్ కుమార్ స్వామివారికి ఇన్వర్టర్ బహుకరించారు. స్థానిక ఎంపీపీ కంటుబోతు రాంబాబు చేతుల మీదగా ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఆలయ పండితులు స్థానిక నేతలు తదితరులు పాల్గొనడం జరిగినది.

# ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగరాలి

## అచ్యుతాపురంలో హర్ ఘర్ తిరంగా ర్యాలీ




**అచ్యుతాపురం, ఆగస్టు 14, మేజర్‌న్యూస్:** స్వాతంత్ర్య దినోత్సవ నేపథ్యంలో ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగరవేయాలని బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు రాజాన సన్యాసినాయుడు పిలుపునిచ్చారు. బుధవారం అచ్యుతాపురం లో యువకులు, విద్యార్థులతో భాజపా నాయకులు హర్ ఘర్ తిరంగా ర్యాలీ నిర్వహించారు. మండల పార్టీ కార్యాలయం నుంచి పోలీస్ స్టేషన్ మీదగా నాలుగు రోడ్ల కూడలి వరకు త్రివర్ణ పతాకాలతో ర్యాలీ చేపట్టారు. ఈ కార్యక్రమంలో కొండకర్ల రైతు సహకార సంఘం చైర్మన్ గొంతిన భక్త సాయిరామ్, మండల పార్టీ అధ్యక్షుడు కూండ్రపు నాయుడు బాబు, జిల్లా కార్యదర్శి కోరుపోలు చిన్నారావు, పప్పు ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# యాక్స్ కాలేజ్‌లో

# సిల్వర్ జూబ్లీ పోస్టర్ ఆవిష్కరణ



**విశాఖపట్నం, ఆగస్టు 14, మేజర్‌న్యూస్:** డాక్టర్ బి. ఆర్.అంబేద్కర్ పీపుల్స్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ నిర్వహణలో ఉన్న బి. ఆర్.అంబేద్కర్ కాలేజ్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (యాక్స్ కాలేజ్)లోగురువారం కాలేజీ సిల్వర్ జూబ్లీ పోస్టర్ ను కళాశాల సెక్రటరీ జె.వి.ప్రభాకర్రావు, ట్రస్ట్ వైస్ ప్రెసిడెంట్ ఎం.జంగాలయ్య( రిటైర్డ్ ఐ. ఆర్.ఎస్ ),ఎం. సి. మెంబర్ గార సత్యనారాయణ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కళాశాల సెక్రెటరీ జె.వి.ప్రభాకర రావు మాట్లాడుతూ డాక్టర్ అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా ఈ కళాశాల స్థాపించి 25 సంవత్సరాలు అవుతున్న సందర్భంగా ఈ సంవత్సరం నుండి కళాశాలలో తల్లిదండ్రులు లేని విద్యార్థులకు, తల్లి లేని వారికి,తండ్రి లేని వారికి ఉచితంగా ప్రవేశాలు , అలాగే ప్రతీ విద్యార్థినీ, విద్యార్థులకు ఉచితంగా రెండు జతలు యూనిఫామ్ లు లతా రాజా ఫౌండేషన్ (హైదరాబాద్) సహకారంతో ఇస్తామని ప్రకటించారు. కొత్తగా ఈ విద్యా సంవత్సరం(2025-26) నుండి బి. ఏ కోర్సును కూడా ప్రవేశ పెట్టామని అడ్మిషన్లు కూడా జరుగుతున్నాయి అని తెలిపారు.వచ్చే విద్యా సంవత్సరంలో లా,బీఎస్సీ నర్సింగ్ కోర్సులు కూడా ప్రవేశ పెడతామని అన్నారు .ప్రతీ పేద,మధ్యతరగతి విద్యార్థులకు చదువును అందించాలనే లక్ష్యంతోఎటువంటి లాభాపేక్ష లేకుండా అతి తక్కువ ఫీజులతో నాణ్యమైన విద్యను అందిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఎం. పద్మారావు , డాక్టర్ .ఉప్పాడవెంకట రమణ ,లీలాధర్ ,నరేష్ పాల్గొన్నారు.